ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఆగస్టు 26, 2025 | సంపుటి - 21 | సంచిక 342 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తావి నదికి వరదలు

### పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్



న్యూఢిల్లీ, నినాదం:

భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్తాన్‌లో వరదలు సంభవించే ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, దిన్యూస్ ఇంటర్నేషనల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. భారత్‌-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూదిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ ..

తరువాయి 2



## స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# ఉస్మానియా అభివృద్ధి

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా

### తెలంగాణ, ఓయూ రెండూ అవిభక్త కవలలు



### మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే

### ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు

- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నిరసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సీఎం రేవంత్

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.

హైదరాబాద్, ఆగస్ట్25 (నినాదం):

ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడిరగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు.

2

## 15 రోజుల్లో ఎమ్మెల్సీని చేస్తాం

- సుప్రీంకు వెళ్లి ప్రొ.కోదండరామ్ పదవిని రద్దు చేయించారు
- ఓయూ పర్యటనలో బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

## ఢిల్లీ చేరిన సీఎం, మంత్రులు

- బీసీ బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ
- రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు

న్యూఢిల్లీ, నినాదం:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిలతో చర్చిస్తారు. అలాగే మంగళవారం బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది.

2



## ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్


- మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దరే
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సీఎం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు

2

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
- సీఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు విమర్శలు





## గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

హైదరాబాద్, నినాదం:

దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల పక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు- ఐఐటీ- గువాహటి ఓ ప్రకటనలో వెల్లడిరచింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

2

## దర్యాప్తుకు సహకరించండి

### ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, నినాదం:

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.

2



## జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

### ఎవ్వరైనా జైలుకెళితే పదవి ఊడాల్సిందే

- కేంద్రహోంమంత్రి అమిత్ షా
- జగదీప్ ధన్‌ఖడ్ హౌస్ అరెస్ట్ ఆరోపణలు
- విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా
- అనారోగ్య కారణాలతో రాజీనామా చేశారు
- రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

న్యూఢిల్లీ, నినాదం:


ముఖ్యమంత్రి అయినా.. ప్రధాన మంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం ఎలా కుదురుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు.

▸▸తరువాయి2లో..

## దివ్యాంగుల మనోభావాలు దెబ్బతీయొద్దు

### యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం

అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు



న్యూఢిల్లీ, నినాదం:

మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటిట్‌ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ- మనోభావాలను దెబ్బతీయడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## 12 మందికి రెండేళ్ల జైలు

- బహ్రెయిన్‌లో ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు
- శిక్షపడ్డవారిలో ముగ్గురు నిజామబాద్ వాసులు



బహ్రెయిన్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్ని ఖచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి.



## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

### చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం

అమరావతి, నినాదం:

వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు.

5

## ఏపీలో ఎరువుల కొరత లేదు

- పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- అధికారులతో సమీక్షించిన మంత్రులు
- ఎప్పటికప్పుడు సరఫరా చేస్తున్నామన్న అచ్చన్న

ఏపీలో ఎరువుల కొరత ఉండదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వివరించారు.



## బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

- రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు

2

కరీంనగర్, నినాదం:

రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో ఆయన..మాట్లాడారు.

# స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా ఉస్మానియాను అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా



సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ– లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ– అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

## ప్రొ. కొదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఢిల్లీ చేరుకున్న సీఎం, మంత్రులు

ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం.తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బా విస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్టు– తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఢిల్లీ వెళ్లారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టు లో పెండిరగ్ లో ఉన్న కేరళ, తమిళనాడు కేసులో ఇంప్లీడ్ కానున్నారు. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు– పూర్తి చేసింది. 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ సూచన మేరకు కులగణన నిర్వహించి బీసీల లెక్క తేల్చింది. ఈ మేరకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిని ఎలాగైనా అమల చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాయడంతోపాటు– ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా సైతం నిర్వహించింది. పార్లమెంటు–లో నిరసన వ్యక్తం చేసింది.

## తావి నదికి వరదలు

ఇరు దేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషనర్ పంచుకునే వారు.ఇప్పుడు దౌత్య కార్యాలయం పాకిస్థాన్ అప్రమత్తం చేసినట్లు– ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు– తెలిపాయి. అయితే, దీనిపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దాయాదిపై తీవ్రంగా మండిపడిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960 నుంచి ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్‌లో గత కొన్ని రోజులుగా భారీ వరదలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. జూన్ 26 నుంచి ఇప్పటివరకు 780 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. మరో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.

## దివ్యాంగుల మనోభావాలు దెబ్బతీయొద్దు

జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమయ్ రైనాతో పాటు– విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సోనాలీ ఠక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో సూచన చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్కులర్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీషన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

## దర్యాప్తుకు సహకరించండి

ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు– ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

## 12 మందికి రెండేళ్ల జైలు

**నిజామాబాద్, నినాదం:**
బహ్రెయిన్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడిరది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్ని ఖచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి. అయినా కొందరు వ్యాపారస్థులు అక్రమాలకు పాల్పడుతుంటారు. ఆ అక్రమాలు వెలుగులోకి వచ్చినపుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. అరబ్బు దేశానికి పని చేయడానికి వచ్చిన ఓ పంజాబ్ యువకుడు తను పని చేస్తున్న సంస్థలోని లొసుగులపై ఫిర్యాదు చేశాడు. దాంతో తెలుగువారితో సహా మరో 19 మంది జైలు పాలయ్యారు. బహ్రెయిన్ లోని ఒక ప్రముఖ ఆహార సామాగ్రి సరఫరా సంస్థలో పని చేస్తున్న తెలుగు వారితో సహా మొత్తం 19 మంది భారతీయులు ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై రెండేళ్ల జైలు శిక్షను అనుభవించనున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన ఒక్కొకరు చొప్పున మొత్తం అయిదుగురు తెలంగాణ ప్రవాసీయులకు బహ్రెయిన్ హైకోర్టు రెండేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఒక యువకుడు కొద్ది కాలం క్రితం బహ్రెయిన్ లోని సదరు ఆహార సంస్థలో కార్మికుడిగా పని చేయడానికి వచ్చాడు. అయితే తాను ఆశించిన పని లభించకపోవడంతో ఆగ్రహం పెంచుకున్నాడు. ఆహార గిడ్డంగిలో ఆహార ప్యాకెట్లపై గడువు ముగింపు తేదీలను మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వీడియో రికార్డింగ్ చేసి నేరుగా బహ్రెయిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు, వాణిజ్య, ఆరోగ్య శాఖ అధికారులు గిడ్డంగులపై దాడులు చేసి గడువు ముగిసిన 14 వేల వివిధ ఆహార ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 29 మందిని అరెస్ట్ చేసారు. విచారణ అనంతరం, ఏడుగురు భారతీయులను విడుదల చేశారు. స్థానికులయిన యాజమానులతో పాటు– మొత్తం 19 మంది భారతీయులకు జైలు శిక్షలు విధించారు. హై కోర్టుకు అప్పీలుకు వెళ్లినా ఫలితం లేకపోయింది.

# బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఎన్నాళ్లు దోపులాగా తేలేస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారని కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, బీఆర్ఎస్ కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్లీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగినంతగా కాంగ్రెస్ హయాంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారని టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు– తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ– ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూం ఇంట్లో 69 ఓట్లు– ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# ఉద్యోగాల పేరుతో టోపీ

**హైదరాబాద్, నినాదం:**

దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు–కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ– పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు.ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ–కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు.

## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమంత్రి అమిత్ షా ఖండిరచారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండిరచారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు– చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 .1. ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

వేలం అమ్మకం ప్రకటన మరియు ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకముకు) (SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడే రూల్ 8(6) క్రింద)
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద దిగువ తెలిపిన రుణ ఖాతాలో బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) గడ్డం వినోద్ రెడ్డి, ఎఫ్ నెం. సి/6, ట్రెండ్‌సెట్ గ్రా॥, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, 2) గడ్డం మేఘన, రెడ్ ఎఫ్.నెం. సి/6, ట్రెండ్‌సెట్ గ్రా॥, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, 3. గడ్డం వినోద్ రెడ్డి, రెండవ అంతస్తు, ఇం.నెం. 4-1-327 నుండి 337/బి, సాగర్ ప్లాజా, ట్రూప్ బజార్, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500055.
ఖాతా నెం. 4124164, మొత్తం రావలసిన బకాయి: 21 ఏప్రిల్, 2023 నాటికి రూ. 10,55,71,697.67 (రూపాయలు పది కోట్ల యాభై ఐదు లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల తొంభై ఏడు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/పూర్తి చెల్లింపు తేదీ వరకు వ్యయాలతో కలిపి.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: --- లేవు.
స్థిరాస్తుల వివరాలు: సెక్యూరిటీల షెడ్యూలు 1: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్-500055, అబిడ్స్ రోడ్, ట్రూప్ బజార్ వద్ద "సాగర్ ప్లాజా" గా ప్రసిద్ధి చెందిన రెండవ అంతస్తులోని జిహెచ్ఎంసి ఇంటి నెం. 4-1-331/ఎ. 7007 చ॥అ॥లు లేదా దానికి సమానమైన 631.26 చ॥మీ॥ల ప్లింత్ ఏరియా కలిగిన అన్ని నిర్మాణాలతో కలిపి మరియు మొత్తం ప్లింత్ ఏరియా 13877 చ॥అ॥లలో 32% కామన్ ఏరియా మరియు ఆస్తి ఇంటి నెం. 4-1-327, 4-1-335/1, 4-1-335/2, 3-1-336, 4-1-337 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: పొరుగువారు/అమ్మకందారుల భాగము, పడమర: ఖాళీ ప్రదేశం.

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేది & సమయం | బయానా ఆఖరి తేది & సమయం |
|---|---|---|---|---|
| రూ. 4,11,85,066/- | రూ. 41,18,506/- | రూ. 1,00,000/- | 16/09/2025న ఉ. 11.00 గం॥ల నుండి మ. 12.00 గం॥ల వరకు | 15/09/2025న సా. 06.00 గం॥ల వరకు |

టెండరు-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు
1. వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడ్డింగ్ ఉంటుంది.
2. ఆసక్తి గల పాటదారులు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ https//www.bankeauctions.com నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం.
3. ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions. com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions. com, 7291981129ను సంప్రదించవచ్చును.
4. కాగోరు పాటదారులు వేలం కోసం స్వయంగా హాజరై, స్వయంగా పాల్గొని అతను/ఆమె తానకు తానే/ఆమెకు ఆమె బిడ్డింగ్ చేస్తామని వ్రాత పూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు.
5. కాగోరు పాటదారులు టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, వేలం ప్రదేశం: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 నుంచి టెండరు ఫారాలను పొందవచ్చును.
6. కాగోరు పాటదారులు తమ బిడ్లను సీల్డ్ ఎన్వలప్‌లలో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అథరైజ్డ్ ఆఫీసర్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన 15.09.2025న లేదా ఆలోగా సా. 06.00 గం॥ల వరకు దాఖలు చేయాలి.
7. ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, అధీకృత అధికారి, ఎ. నర్సింగ్ రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)ను సంప్రదించవచ్చును. ఆస్తి/లు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది.
8. సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన 16.09.2025న ఉ. 11.00 గం॥లకు తెరవబడతాయి. సాధారణంగా అది క్లోజ్డ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం హెచ్చుపాట పాడే వ్యక్తికి ఇవ్వబడుతుంది. అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ధృవీకరణకు లోబడి ఉంటుంది.
9. విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించి కాకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. కృతార్థుడైన పాటదారు పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి కృతార్థుడైన పాటదారు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు.
10. అమ్మకం సర్టిఫికెట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది.
11. విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి.
12. విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టీడీఎస్, జీఎస్‌టీ ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి.
13. అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందసు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.
ప్రదేశం: హైదరాబాద్, తేది: 25.08.2025 సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
స్ట్రెస్స్‌డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
డి. నెం. 1-7-1, టిఎస్ఆర్ కాంప్లెక్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ - 500003. ఇ-మెయిల్ : cb7619@canarabank.com
Ref: 7619-NAOLIN-REDEMPTION NOTICE-2025 తేది: 25.08.2025

విమోచన ప్రకటన
దిగువ వారికి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారు : మెస్సర్స్ నావోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) ఇ.నెం. 6-3-1090/1/1, 3వ అంతస్తు, ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్- 500082, తెలంగాణ. శ్రీ ప్రభాకర్ రెడ్డి నల్లపు (హామీదారు), ఇ.నెం. 2-2-18/19, ఫ్లాట్ నెం.102, సాయి అన్నపూర్ణ అపార్ట్‌మెంట్స్, డిడి కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్- 500013, తెలంగాణ. మిస్ శైలజ నల్లపు (హామీదారు), ఇ.నెం. 2-2-18/19, ఫ్లాట్ నెం.102, సాయి అన్నపూర్ణ అపార్ట్‌మెంట్స్, డిడి కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్- 500013, తెలంగాణ. మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హామీదారు), ఇ.నెం. 6-3-1090/1/1, 3వ అంతస్తు, ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్- 500082, తెలంగాణ.
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇక ముందు "చట్టము"గా వ్యవహరించబడును) లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుకొనుటకు నోటీసు.
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవబడే చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద ఈ నోటీసు జారీచేసి చట్టము క్రింద కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్ (ఇకమీదట "సెక్యూర్డ్ క్రెడిటార్"గా రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారుని నియమించినారు : సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత/ సంస్థ మెస్సర్స్ నావోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారులు (పేర్లు పైన తెలుపబడినవి) ను డిమాండ్ చేస్తూ రూ. 199,28,35,056.67/- (రూపాయలు నూట తొంభై తొమ్మిది కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల యాభై ఆరు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో సహా ఈ నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించమని డిమాండ్ చేస్తూ, దిగువ తేదీలలో కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడ, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి మరియు ఇతర కన్సార్టియం లెండర్స్ యొక్క అధీకృత అధికారులు డిమాండ్ నోటీసును జారీచేసిన విషయము మీకు విదితమే.

| క్ర. సం. | బ్యాంక్ పేరు | డిమాండ్ నోటీసు 13(2) ప్రకారం రుణ మొత్తము | డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|---|
| 01 | కెనరా బ్యాంక్ (లీడర్) | 84,58,13,044.31 | 24.05.2023 |
| 02 | యూకో బ్యాంక్ | 37,11,91,360.14 | 28.07.2023 |
| 03 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 35,38,26,880.53 | 07.08.2023 |
| 04 | ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ | 33,81,34,555.00 | 14.12.2023 |
| 05 | కర్ణాటక బ్యాంక్ | 8,38,69,216.69 | 15.12.2023 |
| | మొత్తం | 199,28,35,056.67 | |

కానీ డిమాండ్ నోటీసులలో తెలిపిన పైన తెలిపిన మొత్తము తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున అధీకృత అధికారి స్వాధీనతా నోటీసు తేది: 27.02.2024 & 28.02.2024 నాటి స్వాధీనతా నోటీసులో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకుని మరియు తదుపరి అట్టి లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనతా నోటీసును మన తెలంగాణ (తెలుగు) మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో తేది: 03.03.2024న చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రచురించినారు.
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదువబడుతూ SARFAESI యాక్టు, 2002లోని నిబంధనలు అనుసరించి తేది: 21.05.2023 నాటికి రూ. 199,28,35,056.67/- (రూపాయలు నూట తొంభై తొమ్మిది కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల యాభై ఆరు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ, ధరలు మరియు వ్యయములతో పూర్తిగా ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజులలోగా చెల్లించి, సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను (షెడ్యూలు-ఎలో తెలిపిన విధంగా) విడిపించుకొనుటకు మరియు రీ క్లయిమ్ చేసుకొనుటకు ఆఖరి మరియు తుది అవకాశముగా మీ అందరికి తెలియజేయడమైనది, విఫలమైనచో సదరు చట్టం క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు దిగువ తెలిపిన విధానములలో ఒకదానిని ఎంచుకొని, అనంతరం దిన పత్రికలో ప్రచురించబడును :
i. సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లను పొందుట ద్వారా లేదా ఆస్తుల కొనుగోలులో ఇతర విధములైన ఆసక్తులతో; లేదా ii. ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా; లేదా iii. ఇ-వేలం విధానముతో కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా; లేదా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
సదరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనవచ్చును. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ తనఖా ఆస్తులను విడిపించుకొను హక్కులను కోల్పోవుదురు.
సదరు చట్టము క్రింద/ లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించు ఇతర హక్కులకు భంగం కలగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనదని గ్రహించగలరు.

(సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు)
1. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి యాదాద్రి-భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట (మం॥), పెద్దకందుకూరు గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 270/ఎ, 270బి/1, 270/డిలో ఉన్న 6352.5 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యొక్క ఖాళీ ప్లాట్ యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. శైలజకు చెందిన భూమి, దక్షిణం: ముద్దసాని జ్యోతి యొక్క భూమి, తూర్పు: సర్వే నెం. 270లోని భూమి, పడమర: జాతీయ రహదారి నెం. 202 రోడ్డు. (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి.)
2. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట (మం॥), పెద్దకందుకూరు గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 270/ఎఫ్‌లో ఉన్న 1936 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యొక్క ఖాళీ ప్లాట్ యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. ప్రభాకర్ రెడ్డి యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: సాహోదర్ రెడ్డి యొక్క భూమి & 9'-2" వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: ఎన్. ప్రభాకర్ రెడ్డి యొక్క వ్యవసాయ భూమి. (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి.)
3. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి శ్రీ ఎన్. వెంకట్ రెడ్డి పేరున ఉండి నల్గొండ జిల్లా, బిబి నగర్ మండలం, గూడూరు గ్రామం, స్పేస్ వ్యాలీ కౌంటి వద్ద ఉన్న 529.26 చ.మీ.లకు సమానమైన లేదా 633 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 357/భాగములోని నెం. 122 (నివాస జోన్) గల ఖాళీ ప్లాట్ యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 121, దక్షిణం: ప్లాట్ నెం. 123, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.లు 119, 118 & 117. (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి.)
4. మెస్సర్స్ నావోలిన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రస్తుతం మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్) పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్ద కందుకూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 271/బిలో 9680 చ.గ.లు లేదా ఎ. 2-00 గుం.లు విస్తీర్ణము గల ఖాళీ భూమి (వ్యవసాయేతర భూమిగా మార్చబడిన) యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: రాజరాజేశ్వరి దెవలపర్స్ ఎఎంపికు చెందిన భూమి & నావోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: సర్వే నెం. 271లోని భూమి, తూర్పు: సర్వే నెం. 245లోని భూమి, పడమర: నావోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి. (మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్)
5. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి 55 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో 2050 చ.అ.ల విస్తీర్ణం, జిహెచ్ఎంసి సర్కిల్‌లోని రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కొండాపూర్ గ్రామం, సర్వే నెం. 196లోని "కదిరిస్ అపురూప అర్బన్", 5వ అంతస్తు, ఫ్లాట్ నెం. 508 యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: కారిడార్ & స్టైయిర్‌కేస్, పడమర: ఖాళీ ప్రదేశము. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: యజమానుల భూమి, దక్షిణం: 120' వెడల్పు రోడ్డు, తూర్పు: 60' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి.)
6. మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉండి 11198.70 చ.గ.లలో 3798.70 చ.గ.ల విస్తీర్ణముతో నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్దకందుకూరు గ్రామం, ఎస్.నెం. 272లోని భాగము ఎ యాదాద్రి టెంపుల్ సమీపాన హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారి వద్ద నివాస ఎఎంపి & వాణిజ్య భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం. 272/ఎలోని భాగము "బి" భూమి, దక్షిణం: 15' ఇంటర్నల్ రోడ్డు & ఎఎంపి, ఎన్‌సివిపిఎల్ మరియు ఎన్‌ఐపిఎల్ యొక్క భూమి, తూర్పు: రోడ్డు & ఎఎంపి, ఎస్ నెం. 243లోని పొరుగువారి భూమి, పడమర: రాజరాజేశ్వరి దెవలపర్స్‌కు చెందిన భూమి. (మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్)
7. మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉండి 11198.70 చ.గ.లలో 3700 చ.గ.ల విస్తీర్ణము నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్దకందుకూరు గ్రామం, ఎస్.నెం. 272లోని భాగము బి యాదాద్రి టెంపుల్ సమీపాన హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారి వద్ద నివాస & వాణిజ్య భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం. 272/ఎలోని భాగము "సి" భూమి, దక్షిణం: సర్వే నెం. 272/ఎలోని భాగము "ఎ" భూమి, తూర్పు: రోడ్డు & ఎఎంపి: ఎస్ నెం. 243లోని పొరుగువారి భూమి, పడమర: రాజరాజేశ్వరి దెవలపర్స్‌కు చెందిన భూమి. (మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్)
8. మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉండి 11198.70 చ.గ.లలో 3700 చ.గ.ల విస్తీర్ణము నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్దకందుకూరు గ్రామం, ఎస్.నెం. 272లోని భాగము సి యాదాద్రి టెంపుల్ సమీపాన హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారి వద్ద నివాస & వాణిజ్య భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వాగు & రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 272/ఎలోని భాగము "బి" భూమి, తూర్పు: రోడ్డు & ఎస్ నెం. 243లోని పొరుగువారి భూమి, పడమర: రాజరాజేశ్వరి దెవలపర్స్‌కు చెందిన భూమి. (మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్)
9. శ్రీమతి నల్లపు శైలజ పేరున ఉండి తెలంగాణ, హైదరాబాద్, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్ వద్ద గల మున్సిపల్ డోర్ నెం. 6-3-1090/1/1 గల సదరు భవనములో 2 కవర్ చేసిన కార్ పార్కింగ్‌లతో 1294.29 చ.గ.ల మొత్తం విస్తీర్ణములో 129.43 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో డి.నెం. 6-3-1090/1/1/3 గల ఉమా హైదరాబాద్ హౌస్‌గా పిలువబడే వాణిజ్య కాంప్లెక్స్ తూర్పు వైపు, సుమారు 3459 చ.అ.ల విస్తీర్ణము గల 3వ అంతస్తుపై ఒక వాణిజ్య యూనిట్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము మరియు పొరుగువారి ఆస్తి, దక్షిణం: రాజ్‌భవన్ మెయిన్ రోడ్, తూర్పు: ఖాళీ ప్రదేశము మరియు టిఎస్ఆర్ బిల్డింగ్, పడమర: కారిడార్, లిఫ్ట్ మరియు పొరుగువారి ఆస్తి. (శ్రీమతి నల్లపు శైలజ భర్త నల్లపు ప్రభాకర్ రెడ్డి)
10. మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉండి తెలంగాణ, నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్దకందుకూరు గ్రామం, సర్వే నెం. 271/ఎఎ (అనగా 271/అ (సెల్ డీడ్ ప్రకారం)) వద్ద ఉన్న 5394.20 చ.గ.ల. (7706 చ.గ.ల మొత్తం భూమి ఏరియాలో ఇంటర్నల్ రోడ్స్ కొరకు గుర్తించబడిన ఏరియా మినహాయించి) విస్తీర్ణము గల నివాస ఖాళీ భూమి (వ్యవసాయేతర) యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: నల్లపు టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ఖాళీ ఏరియా (ఎన్ఐపిఎల్‌కు చెందినది), పడమర: ఎన్ఐపిఎల్ ఏరియా. (మెస్సర్స్ నావోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్)
11. శ్రీమతి నల్లపు శైలజ పేరున ఉండి తెలంగాణ, నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్దకందుకూరు గ్రామం, సర్వే నెం. 270/ఎ, 270/ఎఎ/1, 270/ఇఇ లలో మొత్తం ఎ. 5-00 గుంటల విస్తీర్ణములో ఎ. 1-12.5 గుంటల విస్తీర్ణము గల వ్యవసాయేతర ఖాళీ భూమి యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: రాజరాజేశ్వర దెవలపర్స్‌కు చెందిన భూమి, దక్షిణం: నల్లపు ప్రభాకర్ రెడ్డికి చెందిన భూమి, తూర్పు: నావోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి & సర్వే నెం. 270లోని భూమి, పడమర: జాతీయ రహదారి 202 రోడ్డు. (శ్రీమతి నల్లపు శైలజ భర్త నల్లపు ప్రభాకర్ రెడ్డి)
12. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి తెలంగాణ, నల్గొండ జిల్లా, బిబి నగర్ మండలం, గూడూరు గ్రామం, స్పేస్ వ్యాలీ, సర్వే నం. 358 & 359, ప్లాట్ నెం. 2 వద్ద ఉన్న 630.50 చ.గ.ల విస్తీర్ణము గల నివాస ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.1, తూర్పు: 60' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి.)
13. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ గ్రామం & మండలం వద్ద ఉన్న 140 చ.గ.ల విస్తీర్ణము, బాలాజీ ఎన్‌క్లేవ్ యొక్క సర్వే నెం.లు 808 & 809లలోని తూర్పు భాగము, ఖాళీ ప్లాట్ నెం. 8 యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 7, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 8 పడమర భాగము. (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి.)
తేది: 25.08.2025, ప్రదేశం: సికింద్రాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ప్రదేశం: ఖమ్మం
తేది: 25.08.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.


# సిసి రోడ్లు మంజూరు చేయాలని
# కార్పొరేటర్ వినతి

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో సుభాష్ చంద్రబోస్ నగర్, మహదేవపురం ఫేస్ 3 ప్రాంతాలలో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కాలనీలలో ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే సీసీ రోడ్లు మంజూరు చేయాలని డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రజావాణిలో ఎస్ ఈ చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు.





**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

(అనుబంధం-4) స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1)ని చూడుము (స్థిరాస్తి కొరకు)

తేది: 22.08.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC100093, www.hindujahousingfinance.com

ప్రదేశం: హైదరాబాద్, తేది: 26.08.2025
సం/- అధీకృత అధికారి -హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**Union Bank of India**
మిర్యాలగూడ -2 బ్రాంచ్ (SOL ID: 03571) - మహబూబ్‌నగర్ రీజియన్
ఇ-మెయిల్: UBIN0803570@unionbankofindia.bank
Ref No. 03571/SARFAEASIA/Possession Notice/203839226/2025-26 Date:20.08.2025
స్వాధీనతా ప్రకటన
తేది: 20.08.2025
ప్రదేశం: మిర్యాలగూడ
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**HFS Hiranandani Financial Services**
హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం: 022-25763623. CIN No.: U65999MH2017PTC291060
డిమాండ్ నోటీసు

ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ
తేది: 26.08.2025
సం/- అధీకృత అధికారి, హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

**పంజాబ్ నేషనల్ బ్యాంక్ / punjab national bank**
బ్రాంచ్ ఆఫీస్: అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ హైదరాబాద్, 6-3-865, 1వ అంతస్తు, మై హోమ్ జబ్బర్ అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 038. ఇమెయిల్: cs4732@pnb.co.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

నిబంధనలు మరియు షరతులు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు దిగువ తదుపరి నిబంధనలలో నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి అమ్మకం ఉండును.
1. ఆస్తులను "ఎక్కడ ఉన్నదో అలాగే" మరియు "ఏది ఉన్నదో అలాగే" మరియు "ఏది ఉన్నదో అలాగే" అనే ప్రాతిపదికన విక్రయించబడును. 2. పైన పేర్కొన్న షెడ్యూల్‌లో పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల వివరాలను అధీకృత అధికారికి సాధ్యమైనంత వరకు తెలియజేయబడింది, కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి జవాబుదారీగా ఉండరు. 3. దిగువసంతకందారు వెబ్‌సైట్ https://baanknet.comలో అందించిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా 30.09.2025న ఉ. 11.00 గం.లకు అమ్మకం నిర్వహించబడును. 4. అమ్మకం యొక్క వివరణాత్మక వ్యవధి మరియు షరతుల కొరకు https://baanknet.com & www.pnbindia.inను రెఫర్ చయగలరు లేదా శ్రీ పి.ఎస్.శివదాసన్, చీఫ్ మేనేజర్, మొబైల్: 9538536789 పై సంప్రదించవచ్చును.
తేదీ: 25.08.2025, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటర్

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్ -05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూనిటర్ ఆమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500 095, టి.ఎస్. ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

**ముందస్తు అమ్మకపు ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద)

**రుణగ్రహీతల పేరు : మెస్సర్స్ మణికంఠ ఫ్లయాష్ బ్రిక్స్,** డి.నెం.200/ఎ/1/1/2/1/2/, బీబీగూడెం, సూర్యాపేట్- 508213. **యజమాని : శ్రీ ధరావత్ రాజు** తండ్రి శ్రీ అతిరాం, డోర్ నెం.200/ఎ/1/1/2/1/2/, వట్టిఖమ్మం పహాడ్, సూర్యాపేట్- 508213.
**ఖాతా నెం.42359870666 (TL), 42362880478(CC)**

**డియర్ సర్/ మేడమ్**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎఆర్‌బి కోఠి, బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి **తేది: 08.04.2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారం నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తం సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ డిమాండ్ నోటీసులో తెలిపిన పూర్తి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **తేది : 26.06.2025**న మీచే తనఖా పెట్టబడిన ఆస్తిని **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎఆర్‌బి కోఠి, బ్రాంచ్** స్వాధీనము చేసుకోవడమైనది.
ఒకవేళ బ్యాంకుకు చెందిన బకాయి మొత్తం ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా నోటీసులో డిమాండ్ చేసిన **మొత్తం : రూ.25,83,081/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఎనభై మూడు వేల ఎనభై ఒకటి మాత్రమే)** తదుపరి వడ్డీ, అనుషంగీక ఖర్చులు, వ్యయాలు మొదలగు వాటితో చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద 30 రోజులు ముగిసిన తరువాత ఏదైన తేదీన దిగువ తెలిపిన పూర్తి వివరమైన బ్యాంక్‌కు తనఖా పెట్టిన సెక్యూర్డ్ ఆస్తుల బహిరంగ ఇ-వేలము నిర్వహించుటకు తదుపరి చర్యలు తీసుకోబడును.
SARFAESI చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీకు విడి బహిరంగ ఇ-వేలము ప్రకటన అందజేయబడుతుంది.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) సదుపాయముల క్రింద ఈ క్రింద తెలిపినట్లుగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/హామీదారుల దృష్టికి తేవడమైనది.

**స్థిరాస్తి వివరణ :**
ఎస్ఆర్‌వో చివ్వెముల సూర్యాపేట్ జిల్లా క్రింద సేల్ డీడ్ నెం.1298/2022, తేది : 26.10.2022 ప్రకారం శ్రీ ధరావత్ రాజు తండ్రి శ్రీ అతిరాంకు చెందియుండి TD-cum-Pass Book Number T29050031226, NALA order No: T29050031090 (వ్యవసాయ భూమి వ్యవసాయేతర ఉపయోగం కొరకు మార్పు చేయబడింది) సూర్యాపేట జిల్లా, చివ్వెముల మండలం, బీబీగూడ గ్రామంలోని సర్వే నెం.200/అం/1/1/2లో గల ఎ.0.0978 గుం.లు లేదా 1183.38 చ.గ.ల విస్తీర్ణం ఖాళీ భూమి యావత్తు.
**సరిహద్దులు : తూర్పు :** కాసం స్వప్న ఖాళీ స్థలం, **పడమర :** ధరావత్ నాగేందర్ బాబు ఖాళీ స్థలం, **ఉత్తరం :** ధరావత్ నాగమణి మరియు ఇతరుల స్థలం, **దక్షిణం :** 100' సూర్యాపేట నుండి ఖమ్మం రోడ్.
**గమనిక :** ఈ భూమి తహశీల్దారు మరియయు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చివ్వెముల వారిచే ప్రొసీడింగ్ నెం.2200998083, తేది : 04.11.2022 ప్రకారం నాలాకు మార్పిడి చేయేబడింది.

**తేది: 25.08.2025,**
ప్రదేశము: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# మీసేవ కేంద్రాల్లో అధిక వసూళ్లు చేస్తే..
# కఠినచర్యలు తప్పవు

## నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ అమరేందర్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 25 (నినాదం):** జిల్లాలో జిల్లా ఏర్పడ్డప్పటినుండి ఇప్పటివరకు అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయిన 56 మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ పి అమరేందర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని 128 మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పారదర్శకంగా పని చేయాల్సిన మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి రైతులు, ప్రజలు, విద్యార్థుల నుంచి అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆవిర్భవించినప్పటి నుండి నిబంధనలకు విరుద్ధంగా 56 మీసేవ కేంద్రాల నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడుతున్న ట్లు నిర్ధారణ అయ్యిందని





పేర్కొన్నారు. కొన్ని కేంద్రాలు తప్పుడు ధ్రువ పత్రాలను సమర్పించి అధికవ సూళ్లకు పాల్పడుతున్నట్లు తమ వద్ద సమాచారం ఉందన్నారు. మీసేవ కేంద్రాలు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్య లు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో 26 ఆధార్ కేంద్రాలు ఉన్నాయని, మరిన్ని ఆధార్ కేంద్రాలు నెలకొల్పేందుకు మీసేవల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు తెలిపారు. ఎక్కడైనా తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఈ డిస్టిక్ మేనేజరు నరేష్, మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంకం జ్యోతి ఫౌండేషన్‌కి..
# వరల్డ్ రికార్డ్ డాక్టరేట్ అవార్డ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం) :** పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంకం జ్యోతి ఫౌండేషన్ డైరెక్టర్ అంకం జ్యోతికి హైదరాబాద్ లో బిర్లా ఆడిటోరియం లో పారిపల్లి రవి శ్రీ ఆధ్వర్యంలో సోమవారం వరల్డ్ రికార్డ్ ఖన్‌ఓకేషన్ శర్మనీ డాక్టరేట్ పట్టాని చీఫ్ గెస్ట్ యాక్టర్ జ్యోష్ణ ,గౌరి రవి చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డ్ ని అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలానికి చెందిన అంకం జ్యోతి ఫౌండేషన్ డైరెక్టర్ అంకం జ్యోతి గత 15 సంవత్సరాలుగా తను సొంత డబ్బులతో రోడ్డు పైన ఉండే పేద ప్రజలకు భోజనం, బట్టలు,దుప్పట్లు పంపిణీ చేస్తూ రోడ్డు పై ఉన్న నిరాశ్రయులను వృద్ధాశ్రమం లో చేర్పించారు. చిన్న వయసులోనే తల్లితండ్రులను కోల్పోయిన జ్యోతి తాను తినడానికి కష్టంగా బ్రతికినా తలుచుకోని ఇలాంటి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగాసేవ కార్యక్రమాలను గుర్తించి మూడు సార్లు జాతీయ స్థాయి,రాష్ట్ర స్థాయి అవార్డులు కి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అంకం జ్యోతి భర్త సంతోష్ కుమార్,మారుతి, అన్నపూర్ణ, విశ్వనాథ్, లక్ష్మీ ,శ్రీ ఆధ్య,అద్విక్,సందీప్ అందరూ కలిసి ఈ అవార్డును అందుకున్నారు.



# మట్టి గణపతులతో ప్రకృతికి రక్షణ

## కాలుష్యరహిత ఉత్సవాలకై కలెక్టర్ పిలుపు
## కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం):** వినాయక చవితి మన సంస్కృతిలో అత్యంత ఆనందదాయకమైన పండుగ. ప్రతి సంవత్సరం ఇది కోట్లాది మంది భక్తులను ఒకచోట చేర్చుతుందని, కానీ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటినుంచే మార్పు అవసరం అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పర్యావరణ కాలుష్యము నియంత్రణ మండలి, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతులను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మట్టి గణపతులను మాత్రమే పూజిద్దాం. పర్యావరణ హితమైన పద్ధతుల్లో ఉత్సవాలను జరుపుకుందామని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గణేశ్ చతుర్థి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ ప్రాధాన్యం ఇవ్వాలని అందరికీ సూచించారు. పండుగ సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. ఈ మట్టి విగ్రహాలు సహజసిద్ధంగా కరిగిపోతాయి కాబట్టి జల వనరులకు ఎటువంటి హానీ కలిగించవని వివరించారు. అదే సమయంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు, వాటిపై ఉపయోగించే రసాయనిక రంగులు నీటిలో కరుగుతూ నదులు, చెరువులు, కాలువలు, బావులు వంటి నీటి వనరులను కలుషితం చేసే ప్రమాదం ఉందని సూచించారు. దీనివల్ల నీటి జీవవైవిధ్యం నాశనమయ్యే అవకాశం ఉందని, అలాగే మనుషుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడతాయని వివరించారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన జీవన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఈ పండుగను ఆధ్యాత్మికత,భక్తి,ఆనందంతోపాటు పర్యావ రణహితంగానూ మార్చుకుందాం అని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు.. ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, "ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని మాత్రమే పూజించాలి" కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ దివ్య, బీసీ సంక్షేమశాఖ సహాయఅధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రాజీవ్ స్వగృహలో ఫ్లాట్స్ కేటాయింపు

**2 లక్షలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలి**
**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ఉద్యోగస్తుల సొంతింటి కల నెరవేరబోతోంది..**
**టిఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి**
**రాజీవ్ స్వగృహ జలజ టౌన్‌షిప్‌పై సమావేశం నిర్వహించిన కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు25 (నినాదం):** రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొరకు ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 30 లోపు 2 లక్షల రూపాయలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్లో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు 9 ఎకరాల 22 గుంటలలో నిర్మించిన 8 టవర్లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నోటిఫికేషన్ జారీ చేసి సమావేశం నిర్వహించామని, గజం భూమి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఉన్న 8 టవర్లు ఉద్యోగులకు లాటరీ పద్ధతిన అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సొంత ఇళ్ళు కావాలనీ ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ లాటరీలో పాల్గొని తమ కలను నెరవేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రివర్ వ్యూ తో టవర్స్ బాగా ఉన్నాయని, ఖమ్మం నగరంలో అభివృద్ధి త్వరగా జరిగే ప్రాంతంలో ఈ టవర్లు ఉన్నాయని తెలిపారు. ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి వల్ల రోడ్డు కనెక్టివిటీ పెరుగుతుందని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో వరద ముంపు ఇకపై ఉండదని అన్నారు. టౌన్ షిప్ వద్ద 60 అడుగుల రోడ్డు, జలజ టౌన్ షిప్ కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ అసోసియేషన్, హౌజింగ్ బిల్డింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూములు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల దృష్ట్యా, ఉద్యోగస్తుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఉన్న 576 ఫ్లాట్ లను 1150 రూపాయలకు అందించాలని నిర్ణయించామని అన్నారు. మరో 1350 రూపాయలు చదరపు గజానికి చెల్లిస్తే పెండింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయడంతోపాటు ఫ్లాట్ అందించడం జరుగు తుందని అన్నారు. 28 లక్షలతో ఒక ఫ్లాట్ మనకు వస్తుందని ఆసక్తి గల ఉద్యోగులు త్వరగా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దీక్షలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం):** బీసీ దళిత ఆర్ కృష్ణయ్య చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ బీసీ నాయకులు హాజరై పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి సంఘీభావం తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు మొత్తం బీసీలకే కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాన్చుడు ధోరణి విడనాడి బీసీలకు శాశ్వతమైన రిజర్వేషన్లు కల్పించాలని నాగర్ కర్నూల్ బీసీ నాయకులు ఉమ్మడి పాలమూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘ నిరంజన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లాధ్యక్షులు అరవిందర్.బీసీ.జిల్లా రైతువిభాగం అధ్యక్షులు బుక్క శ్రీనివాసులు సుధాకర్‌రెడ్డి జిల్లా రైతువిభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్.జిల్లానాయకులు గుంటి తిరుపతయ్య బాలపీరు అనిల్ మౌలానా తదితరులు పాల్గొని రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## 39 మందికి హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి
### అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం):** ఖమ్మం జిల్లా వివిధ పోలీస్ స్టేషన్లలో పాదోన్నతులను పొందిన 37మంది కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అభినధించారుసోమవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వారికి పదోన్నతి చిహ్నాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసారు.పోలీస్ కమిషనర్ మాట్లా డుతూ పదోన్నతులు మరింత భాద్యతను పెంచుతాయని పాదోన్నతి పొందిన ప్రతీ ఒక్కరు తమ భాద్యతగా ప్రజలకు సేవలందించాలని వారు సూచించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న 39 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ 22 మందిని మహబూబాబాద్ జిల్లా,13మందిని కొత్తగూడెం జిల్లాకుఒకరిని ఖమ్మం జిల్లాకు ముగ్గురుని ఇతర విభాగాలకు కేటాయిస్తూ ఉత్తర్యులు జారిచేశారు ఈ సందర్భంగా పలువురు పోలీసులు అభినందనలు తెలియజేసారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి



**హైదరాబాద్ (నినాదం):** రాష్ట్ర పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు ప్రభుత్వ పెద్దలను కలిశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్, ఏఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లను వారు కలిసి సమస్యలను వివరించారు. చాలాకాలంగా తమ సమస్యలపై ఎవరూ స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా తమ సమస్యలపై ప్రభుత్వ పెద్దలు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్యలు పరిష్కరించే అవకాశం ఉందని నాయకులు ప్రకటించారు.

## డీజేలు పెడితే చర్యలు తీసుకుంటాం
### సీఐ నాగార్జున



**కల్వకుర్తి, ఆగస్టు 25 (నినాదం) :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక మండపాల వద్ద డీజేలు పెట్టడం, డీజే లు పెట్టి ఊరేగింపులు నిర్వహించడానికి అనుమతి లేదని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ నాగార్జున హెచ్చరించారు. సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని డీజే యజమానులు, ఆపరేటర్లతో కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఐ మాధవరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించండి
### పర్యావరణాన్ని కాపాడండి
### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి, ఆగస్టు 25(నినాదం):** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ అన్నారు. ఈనెల 27న జరుపుకునే వినాయక చవితి పర్వదినం సందర్భంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని సూచించారు. మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్లు నిర్మించివ్వాలి
### రాష్ట్ర బాధ్యులు బుర్రి ప్రసాద్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం):** గత 20 సంవత్సరాలుగా దొడ్డికొ మురయ్యనగర్‌లో నివసిస్తున్న నిరుపేద ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర బాధ్యులు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. సిపిఎంనగర కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య నగర్‌లో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి రాష్ట్ర బాధ్యులు బుర్రి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం దొంగ పట్టాలు చేయించి ఇవ్వడం జరిగిందని, ఇప్పుడున్న ప్రభుత్వం పట్టాలు ఒరిజినల్ కావని, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వలేమని చేతులెత్తేసిందన్నారు. ప్రజలకు ఇది ఫారెస్ట్ ఏరియా అని ప్రజల్ని భయభ్రాంతుల గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పట్టాలి ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, గతంలో జనాలను మోసం చేసి దొంగ పట్టాలు చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయంపై ప్రభుత్వం స్పందించి నిజంగా ఫారెస్ట్ ఏరియా నే అయినా ప్రభుత్వం భూమిని సేకరించి నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేని యెడల నిరుపేదలందర్నీ ఏకం చేసి కలెక్టర్ ఆఫీస్, ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్లును ముట్టడిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బి సుజాత, నగర కమిటీ సభ్యురాలు ఏ అనిత, శాఖ సభ్యులు యశోద, లక్ష్మీబాయి, రజియా, దీక్షిత, రమాబాయి , గోదావరి, జయశ్రీ, సంగీత, పంచ పూల, తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్‌ఫూ పథకాలు సాధించిన గుండాల విద్యార్థులు



**గుండాల, ఆగస్టు 25(నినాదం):** బ్రూస్లీ జీట్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో ఆగస్టు 24- 2025 ఆదివారం హైదరాబాద్ కోట్ల విజయభాస్కర ఇండోర్ స్టేడియంలో జరిగిన టోర్నమెంట్ లో భాగంగా రెడ్ స్టార్ కుంగ్ ఫూ ఇండియా అకాడమీ ద్వారా శిక్షణ పొందిన గుండాల ప్రైమరీ స్కూల్ మరియు హైస్కూల్ విద్యార్థులు. మంకిడి చరణ్ తేజ్, గుగులోత్ గౌతమ్, సట్టు ఉదయ్ కిరణ్. మూడు విభాగల్లో మొదటి ప్లేసులను సాధించడం జరిగింది. వీరికి పథకాలు అందించడానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారిని పార్వతమ్మ మరియు ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రమేష్ సోమవారం విద్యార్థులకు పథకాలు అందించడం జరిగింది. విద్యాశాఖ అధికారిని మాట్లాడుతూ విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ నిమిత్యం కరాటే నేర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం, డిసిప్లెన్, శరీరక ధ్రుడత్వం పెంపొందించు కోవచ్చు అనిచెప్పడం జరిగింది. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన మాస్టర్ మంకిడి సుధాకర్ ఇంచార్జీ పెనక సమ్మయ్య, గ్రాండ్ మాస్టర్ వెంకట్ బాబు అలాగే గ్రామ పెద్దలు తవిడిశెట్టి రాంబాబు, తల్లితద్రులు ధనరాజు, లోనాథ్. హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంధకారంలో మణుగూరు
### విద్యుత్ దీపాలపై
### మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం



**మణుగూరు,ఆగస్టు 25 (నినాదం):** మణుగూరు పట్టణంలోప్రధానరహదారిలో అమర్చిన వీధి దీపాలు మూలనపడ్డాయని, దీంతో ప్రధాన వీధులు రాత్రుల్లో చీకట్లోఅంధకారంలో మగ్గుతున్నాయని రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి తీవ్రంగా ఆరోపించారు. పట్టణంలో ప్రధాన రహదారిపై నిర్మించిన వీధి దీపాలు రాత్రి వేళలో వెలగకపోవడంతో వాహనదారులు, పాదచార్యులు, తీవ్రఅసౌకర్యానికి గురవుతున్నట్లు వారుఆరోపించారు.రాత్రివేళల్లో అంధకారంలో ఉన్న మణుగూరు పట్టణంలో దొంగతనాలు, దోపిడిలు విస్తృతంగా జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఈ వీధి దీపాలు అమర్చటంలో తీవ్ర వైఫల్యం చెందినట్లు వారు ఆరోపించారు. మున్సిపల్ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపిం చారు. ప్రభుత్వం నుండి వీధి దీపాల కోసం భారీగా నిధులు మంజూరైన వాటిని దుర్వినియోగం చేస్తూ పట్టణాన్ని అంధకారంలోకి నెట్ వేయడం జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజల అవసరాలను ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీధిదీపాలని అమర్చాలని వాటిపై సక్రమచర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో రేణుక అభ్యర్థ మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ మహిళా సీనియర్ నాయకురాలు ఎండిపూజానా, కోరి శ్యామల, సౌజన్య, రేణుక, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ పద్దతిలో మెడికల్ ఆఫీసర్లు నియామకం
### జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్



**ఖమ్మం, ఆగస్టు25(నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం,ఖమ్మం, జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో కాంట్రాక్ట్ పద్దతిలో మెడికల్ ఆఫీసర్ (4) పోస్టుల భర్తీకి మల్టీజోన్-1లో యం.బి.బి.ఎస్. పూర్తిచేసిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు. దరఖాస్తులు ఆన్లైన్ లో సబ్మిట్ చేసి ఆఫ్లైన్ దరఖాస్తు పూర్తివివరాలతో నింపి, అటెస్టెడ్ ఫొటోకాపీ పాటుగా మీ జిరాక్స్ సర్టిఫికెట్స్ అన్నీ జతపరచి ఐడి ఓసి. జిల్లాకలెక్టర్ కార్యాలయంలో అందించాలన్నారు.ఆన్లైన్, ఆఫ్లైన్ దరఖాస్తులు తేది 26, ఉదయం 10.30 నుండి 30 సాయంత్రం 5గం. వరకు తీసుకొనబడును.పూర్తి వివరములు,నోటిఫికేషన్ జిల్లా వెబ్సైటుhttps:// khammam. telangana. gov.in/ లో వున్నాయి. అభ్యర్థులు వెబ్సైట్ చూడాలన్నారు.

## ఎంపీ అర్వింద్ జన్మదినం
### దుర్గాదేవి ఆలయంలో పూజలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం) :** పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ దుర్గాదేవి ఆలయంలో అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ మాట్లాడుతూ నిజామాబాదు ఎంపీ అర్వింద్ ధర్మపురి నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటూ తెలంగాణ లో ఫైర్ బ్రాండ్ నిలిచారన్నారు. ఎంతోమంది పసిపిల్లల ప్రాణాలు కాపాడుతూ వాళ్ళకి అండగా నిలబడ్డారు అన్నారు. భారతదేశం లోనే ఏనాయకుడు చేయని పని అర్వింద్ ధర్మపురి నిర్వహిస్తున్నారని, అందులో ముఖ్యంగా బూత్ కార్యకర్తల కోసం సంక్షేమనిధి ఏర్పాటు చేసి ఎంతో మంది కార్యకర్తల కు నేనున్నను అని భరోసా కల్పిస్తున్నారని తెలియజేశారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సుల తో ఎంపీ ఉన్నత స్థానం లో ఉండాలని అమ్మవారి ని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదశివా, ధాత్రిక రాజేందర్, గంగోనె శ్రీనివాస్, దయవార్ గంగాధర్, గంగోనె రాజు,భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో
# యూరియా



**వైరా, ఆగస్టు 25 (నినాదం):** సోమవారం రోజున వైరా మండలం విప్పలమడకలో కొత్తగా నిర్మించిన సొసైటీ గోదామునకు యూరియా సరఫరా చేయడం జరిగింది. 10 టన్నుల యూరియా దిగుమతి చేయడం జరిగింది. ఈ సొసైటీ నందు విప్పలమడక మరియు లింగన్నపాలెం రైతులకు యూరియా తీసుకునే అవకాశం ఉంటుంది అనిఎంఏఓ మాయన్ మంజుఖాన్ తెలిపారు యూరియా నిలవలను పరిశీలించారు. రైతులు మంగళవారం ఉదయం నుండి రైతులు యూరియా తీసుకోవాలి అని సూచించారు. యూరియా కొనుగోలుకి వచ్చే రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్,ఆధార్ కార్డు జీరాక్స్ తీసుకుని రాగలరు. కార్యక్రమంలో వైరా డివిజన్ ఏడివో(రూరల్) తుమ్మలపల్లి కరుణశ్రీ ఎంఏఓ మాయన్ మంజుఖాన్, ఏఈవోలు వెంపటి కీర్తి, సపావత్ సైదులు, సొసైటీ సిబ్బంది ,రైతులు కాట్రేవుల వెంకటేశ్వర్లు, వీరభద్రం, తోటకూర నాగేశ్వర రావు, తోటకూర శివయ్య, అంచురి తిరుపతయ్యా తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత ప్రభుత్వ నిర్లక్ష్యమే...
### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్



**గుండాల,ఆగస్టు25(నినాదం):** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగాకాంతారావు ఆదేశాలతో గుండాల మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి వ్యవసాయశాఖ అధికారికి వినతిపత్రం అందజేసి అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని రాష్ట్రంలో యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు పడుతుంటే రాష్ట్రంలోని మంత్రులు యూరియా కొరత లేదని ప్రకటనలు చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. సకాలంలో పంటలకు యూరియా అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరిని అవలంబిస్తుందన్నారు. మండలంలోని రైతులందరికీ ఒకటి రెండు కాకుండా రైతులకు సరిపడా యూరియా బస్తాలను ప్రతి రైతుకు అందించాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతాంగాన్ని ఆదుకొని ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూరియా కొరత లేకుండా రైతాంగానికి సరిపడా యూరియా అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్సీ సెల్‌మండల అధ్యక్షులు నిట్ట రాములు, అధికార ప్రతినిధి తిరుక్కోలూరి రాము, పార్టీ నాయకులు గడ్డం వీరన్న, జాడి ప్రభాకర్, పొంబొన సుధాకర్, నాగన్న, గంగాధరి ప్రమోద్, సనప రవి, దుగ్గి జగన్, నరసయ్య, నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ పరామర్శ



**ఖమ్మం,ఆగస్టు 25(నినాదం):** మృతి చెందిన బాధిత కుటుంబాలను యాదవ సంఘం సంక్షేమ రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు పరామర్శించారు. సోమవారం కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల మధు గారి సోదరుని కుమారుడు పగడాల మనోజ్ కుమార్, కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ జిల్లా నాయకులు జిల్లా యాదవ సంఘం నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్ల సతీమణి పుచ్చకాయల రమణమ్మ, ఖమ్మం నగరానికి చెందిన యాదవ సంఘం నాయకులు దాసరి నాగయ్య,ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. సోమవారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాలకు అఖిల భారత యాదవ మహాసభ నేతలు మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ హాజరైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతితెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముచ్చర్ల గ్రామానికి చెందిన సిరిపురం లలితమ్మ, కూతురు వివాహం జరిగి అప్పగింతలు అయ్యే సమయంలో గుండెపోటుతో మరణించిన అబ్బాస్‌పురం గ్రామానికి చెందిన బానోతు కళ్యాణి, మరియు బారుగూడెం శ్రీ సిటీ వద్ద ఈరోజు జరిగిన బొడ్డు లక్ష్మయ్యగారి దశదినకర్మ కార్యక్రమాలలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో గూదే భద్రయ్య, దేగల ఉపేందర్, రామారావు, ఏపూరి లలితాదేవి వీరబాబు, మాదాల లింగయ్య సుశీల, బుచ్చయ్య నల్లపునేని వినోద రావు, ధరావత్ లాలు ధరావత్ రవి, కుమార్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ విద్యార్థులు అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నారు

## లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ





**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం) :** స్నేహ సొసైటీ విద్యార్థులు అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారని లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ అన్నారు. నగరంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్‌రూరల్ రీ కన్స్ట్రక్షన్, దివ్యాంగుల పాఠశాలలో అందుల ప్రత్యేక పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ మాట్లాడుతూ నేనొక దివ్యాంగురాలి తల్లిగా చెబుతున్న స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలల్లో,దివ్యాంగులకు మంచి సేవలు అందుతున్నాయని వారు మానసికంగా, సాంస్కృతికంగా, విద్యా పరంగా అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారన్నారు. కళ్ళు ఉండి తెలివి లేని వారు, తెలివి ఉండి కళ్ళు లేని వారికి,విద్యను అందిస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు జ్యోతి సిద్దయ్య లకు ఆమె అభినందనలు తెలిపారు. అందుల ప్రత్యేక పాఠశాలలో అంధ విద్యార్థులు తమ అద్భుతమైన గాత్రంతో ఆలపిస్తున్న పాటలు ఎంతో మధురంగా ఉన్నాయని, అందరినీ ఆకట్టుకుంటున్నాయని ఆమె కొనియాడారు. దివ్యాంగుల స్వయం సమృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను పోషిస్తున్న సిద్దయ్య జ్యోతిలు నిజంగా అభినందనీయులు అన్నారు. అందులు అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ అంధుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని ముఖ్యంగా సైన్స్‌లో జాతీయ స్థాయిలో అంధ విద్యార్థి పాల్గొన్నదని, చెస్ లో రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల అంధ విద్యార్థులు బంగారు పతకాన్ని, వెండి పతకాన్ని సాధించారని అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో,యోగాలో అంధ విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తున్నారని ఆయన తెలిపారు. గత సంవత్సరం అందులో పాఠశాల విద్యాశాఖ ద్వారా గుర్తింపు పొంది అందులకు సేవల ను అందిస్తుందని, ఇప్పటివరకు తమ పాఠశాలలో చదువుకున్న 30 మంది అంధ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని ఆయన తెలిపారు. అందుల కోసం ఇంకా తమ సేవలను విస్తృత పరుస్తామని ఆయన తెలిపారు. అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,లోకల్ ప్రాజెక్టు కమిటీ సభ్యులు సుధా, ఉపాధ్యాయురాలు,అబ్రహం,ఇస్రాత్ బేగం తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ ప్రాజెక్టు కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో తహసిల్దార్ కార్యాలయం ఎదుట రేషన్ డీలర్ల నిరసన



**ఖమ్మం,ఆగస్టు25(నినాదం):** 'కమీషన్' కోసం రేషన్ డీలర్లు తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. 5 నెలలుగా కమీషన్ విడుదల చేయకపోవడంతో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనకు దిగారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలోనూ అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద రేషన్ డీలర్లునల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పని చేసే రేషన్ డీలర్లకు రావాల్సిన కమీషన్ను నెలల తరబడి పెండింగ్లో పెట్టడంతో రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న పేర్కొన్నారు. ఓ పక్క రేవంత్ సర్కారుకమీషన్ ఇవ్వకపోవడంతో రేషన్ షాపుల ద్వారా ప్రతినెలా పేదలకు బియ్యం పంపిణీలో అయ్యే ఖర్చులను భరించే పరిస్థితి లేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితితులు ఉన్నాయన్నారు. గోదాము నుంచి షాపులకు బియ్యం దిగుమతి చేసుకునే సమయంలో హమాలీ ఖర్చులు, షాపు అద్దె, కరెంటు బిల్లులు, హెల్పర్లకు అయ్యే ఖర్చులు చెల్లించలేక డీలర్లు అప్పులపాలవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమీషన్ను వేర్వేరుగా కాకుండా పాత పద్ధతిలోనే ఏ నెలకు ఆ నెల ఖాతాల్లో జమయ్యే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో డీలర్లంతా కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ నైదులు, ఆర్టిజో నర్సింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలో పాల్గొన్న వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీమియా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొండా దుర్గయ్య,, నగల అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, వట్నాల బాబు, జానీమియా, యలగందుల సత్యనారాయణ, షరాబు మహేశ్, విబూది నాగేశ్వరరావు, వై సత్యనారాయణ, షేక్ రహీమా, సీహెచ్ శ్రీనివాస రావు, బలియుద్దీన్, సుశీల, రమణమ్మ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

**పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం**

**అధికారులతో సమీక్షించిన మంత్రులు**

**ఎప్పటికప్పుడు సరఫరాచేస్తున్నామన్న అచ్చెన్న**



**అమరావతి,ఆగస్ట్25(నినాదం):** రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేశామని వివరించారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని వెల్లడించారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం (ఈ?షనక ఏ+పప) ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల టన్నులు రాబోతున్నాయని తెలిపారు. ఆగస్టులో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని వెల్లడిరచారు మంత్రి అచ్చెన్నాయుడు. మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని తెలిపారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ద్వారా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సెల్లబియ్యం, అరటి, చెరకు వంటి ప్రత్యేక పంటలకు ఎరువుల సరఫరా కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మరోవైపు.. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా అభివృద్ధి సవిరీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి భరత్, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, గుమ్మనూరు జయరామ్, అమిలినేని సురేంద్ర బాబు, పరిటాల సునీత, దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సవిరీక్షా సమావేశంలో యూరియా కొరతపై అధిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ప్రభుత్వం అనంతపురం జిల్లాకు 5000 టన్నులు ఎక్కువగా మంజూరు చేసిందని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా పంపించారని ఫైర్ అయ్యారు. సాగు విస్తీర్ణం తగినా ఎందుకు యూరియా కొరత వస్తోందని నిలదీశారు. తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యూరియా పక్కదారి పట్టిందనే ఆరోపణల్లో వాస్తవం ఎంత అని ప్రశ్నించారు. సొసైటీ-ల్లో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.


**HINDUJA HOUSING FINANCE**

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1) శ్రీమతి సౌజన్య ఐట్టు (రుణగ్రహీత), 2) శ్రీ ఐట్టు అంజిబాబు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నం. 15/16, వెంగల్యపాలెం, వెంగల్యపాలెం, చర్చి రోడ్, రూరల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522005. రుణ ఖాతా నెం.లు LAN NO. AP/GNT/GNTR/A000000440. | 14/05/2025 Rs. 7,95,820/- | 23-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా- నల్లపాడు ఎస్.ఆర్. - పెరెచర్ల గ్రామ పంచాయతీ ఏరియా - పెరెచర్ల గ్రామం డి.నెం. 198 - 92 చదరపు గజాల విస్తీర్ణము గల స్థలము- డోర్ నెం. 5-112 - అసెస్‌మెంట్ నం. 888 - ఆర్‌సిసి దాబా ఇల్లు మరియు స్థలం. సరిహద్దులు:- తూర్పు: పంచాయతీ బజార్ - ఈ వైపు 27.9 అడుగులు, దక్షిణం వైపు: పడిదర గణేష్ స్థలం - ఈ వైపు 27 అడుగులు, పశ్చిమం వైపు: సొపతి ఫ్రాన్సిస్ ఆస్తి - ఈ వైపు 27 అడుగులు, ఉత్తరం వైపు: పంచాయతీ బజార్ - ఈ వైపు 30.7 అడుగులు 92 చ.గ.లు లేదా 76.92 చ.మీ.లస్థలం సరిహద్దుల పరిధితో 440 చ.అ.ల ఆర్‌సిసి భవనం అన్ని స్థాపనలు మరియు అనుభోగ హక్కులతో. | | |
| 2 | 1) శ్రీ విమల కడిమి (రుణగ్రహీత), 2) శ్రీ వెంకటేష్ కడిమి (...1వ సహ-రుణగ్రహీత), 3) శ్రీ అశోక్ కడిమి (...2వ సహ-రుణగ్రహీత) అందరి నివాసం: ఇం.నెం. 1-20, గోపవరం, గోపాలపురం మండలం, సగ్గొండ, గోపవరం, పశ్చిమ గోదావరి, రాజమండ్రి, ఆంధ్ర ప్రదేశ్- 534318. రుణ ఖాతా నెం.లు AP/RAJ/THRD/A000000730. | 21-03-2025 Rs. 8,65,233/- | 20-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా, పోలవరం సబ్ రిజిస్ట్రార్, గోపాలపురం మండలం, సగ్గొండ పంచాయతీ, గంగోలు శివారు, గోపవరం, ఆర్.ఎస్.నం. 929-196 చ.గ.ల స్థలం మరియు దానిలో 523 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి టెర్రస్డ్ ఇల్లు, పాత అసెస్మెంట్ నెం. 100, పాత డోర్ నెం. 1-113, ప్రస్తుత డోర్ నెం. 1-82/1, ప్రస్తుత అసెస్మెంట్ నెం. 729తో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సోంగ మునలయ్య ఇల్లు 14 గజాలు, దక్షిణం: జాలిపర్తి డేవిడ్ ఇల్లు 14 గజాలు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు 14 గజాలు, ఉత్తరం: అరుగుగోలు సాయిబాబు ఇల్లు 14 గజాలు. విస్తీర్ణం: 196 చ.గ.ల ఖాళీ స్థలం మరియు దానిలో 523 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి టెర్రస్డ్ ఇల్లు. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 26-08-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

**-చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం**

**అమరావతి,ఆగస్ట్25(నినాదం):** వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు- చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు- చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు- ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. ఏపీలోని కోట్లాది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు- చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

## సంక్షేమ విద్యార్థులకు స్మార్ట్ అండ

**-ప్రతిభ చాటిన విద్యార్థులకు లక్ష చెక్కు**

**అమరావతి, ఆగస్ట్ 25(నినాదం):** వజ్రం అయినా సానబెడితేనే దాని విలువ తెలుస్తుందని.. మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులు జేఈఈ సాధించిన ఫలితాలు వారి సమర్థతను రుజువు చేస్తున్నాయని చెప్పారు. ఐఐటీ-, నీట్, నీట్‌లో ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీఎం చంద్రబాబును సోమవారం కలిశారు. ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా సీఎం రూ.లక్ష చెక్కుతో పాటు జ్ఞాపికను అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ నీట్ సెంటర్లలో కోచింగ్ పొంది ఈ ఏడాది ఐఐటీ-, నీట్, నీట్‌లో 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీట్లు- సాధించారు. సచివాలయంలో నన్ను కలిసిన సందర్భంగా వారి తమ సంతోషాన్ని నాతో పంచుకుంటే ఎంతో సంతృప్తి కలిగింది. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందిన వారికి ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహకం, జ్ఞాపిక అందించి అభినందించాను. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా కొత్తగా మరో 7 ఐఐటీ--నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు- చేస్తాం. సరైన సదుపాయాలు, శిక్షణ, సాయం అందిస్తే ప్రపంచంలోని అందరితో పోటీ పడే సత్తా మన విద్యార్థులకు ఉంది. వీరి విజయం ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలని ఆశిస్తున్నానని సీఎం పేర్కొన్నారు.

## రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన నాదెండ్ల

**-చౌకబియ్యం దుర్వినియోగం అరికడతామన్న మంత్రి**

**విజయవాడ,ఆగస్ట్25(నినాదం):** ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి నాదెండంల మనోహర్ సోమవారం ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్‌కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం అని అన్నారు. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా పంపిణీ చేస్తాం. భవిష్యత్తులో రేషన్ దుకాణాల ద్వారా గోధుమలూ అందజేస్తాం. డీలర్ల వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రాలను ఆధునికీకరిస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 29,797 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రజల అవసరాల దృష్ట్యా వీటి సంఖ్య పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సబ్ డిపోల ఏర్పాటు-కు కార్యాచరణ తయారు చేస్తున్నాం అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## గాజువాకలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన పల్లా

**విశాఖపట్నం,ఆగస్ట్25(నినాదం):** స్మార్ట్ నాయకుడు నారా లోకేష్ అని.. స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రశంసించారు. సోమవారం విశాఖపట్నంలోని కొత్త గాజువాక 66వ వార్డ్ కనితి రోడ్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ఏపీ వ్యాప్తంగా చేపట్టామని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వంలో రేషన్ కార్డుపై ఆ నాయకుడు బొమ్మలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. రేషన్ కార్డులపై, భూముల పట్టాలపై రాజముద్ర ఉండాలి తప్పా నాయకుల బొమ్మలు ఉండకూడదని ఆకాంక్షించారు. లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదవాడికి ఇచ్చిన రేషన్ సరుకులు వృథా చేయకూడదని కోరారు. రేషన్ సరుకులు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు. మరోవైపు.. క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ. 8 కోట్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు జారీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోటి 46 లక్షల 21 వేల 223 క్యూఆర్ ఆధారిత స్మార్ట్ కార్డుల తయారీ, పంపిణీకి నిధులు జారీ చేసింది. ఒక్కోస్మార్ట్ రేషన్ కార్డు తయారీకి రూ. 4. 66 ఖర్చు అవుతోందని ఆదేశాల్లో ప్రభుత్వం తెలిపింది. తదుపరి చర్యలు తీసుకోవాలని సివిల్ సఎ÷-లాయీస్ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వులను ఎక్స్ అఫిషియో కార్యదర్శి సౌరబ్ గౌర్ జారీ చేశారు.

## ర్యాపిడో డ్రైవర్లుగా మహిళలు

**-అభినందనలు తెలిపిన మంత్రి తోకేశ్**

**అమరావతి,ఆగస్ట్25(నినాదం):** స్త్రీ శక్తి' ద్వారా ఉచిత బస్సు ప్రయాణ పథకం గొప్ప విజయమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మరోవైపు ర్యాపిడో భాగస్వామ్యంలో వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉపాధి కలగడం సంతోషమని చెప్పారు. మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు. రవాణా ప్రణాళిక (మొబిలిటీ-) అంటే కేవలం ప్రయాణం కాదు.. ఇది అవకాశం, గౌరవం అని పేర్కొన్నారు. ముమ్మాటికీ ఇది మంచి ప్రభుత్వమే అని వివరించారు. మహిళల ర్యాపిడో వాహనాల డ్రైవింగ్‌పై ఓ వీడియోను లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## పర్యాటకంగా కోనసీమ అభివృద్ధికి కృషి

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**

**అమలాపురం,ఆగస్ట్25(నినాదం):** పర్యాటకంగా కోనసీమ మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరముందని బిజెప రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఇక్కడ వనరులు ఉన్నాయని, గత ఐదేళ్లలో అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు అభివృద్ధి విషయంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. అమలాపురంలో చాయ్ పే చర్చ, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. కేరళ తరహాలో కోనసీమ ప్రాంతంలో అభివృద్ధి జరిగేలా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుంది. కోనసీమకు రైల్వే లైన్ లేకపోవడం దురదృష్టకరం. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ఉన్న సమయంలో రైల్వే లైన్‌కు సర్వే జరిగింది. కొంకణ్ రైల్వే తరహాలో ఇక్కడ అభివృద్ధి చేస్తే బాగుంటు-ంది. -టె-ంపుల్ టూరిజం అభివృద్ధి చేసే అంశంపై దేవాదాయశాఖ దృష్టిపెట్టాల్సిన అవసరముంది. మనం ఆత్మనిర్భర్ భారత్ దిశగా అడుగులు వేయాలి. స్వదేశీ వస్తువుల కొనుగోలు పెరగాలి. ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటు-ంది. సీఎం చంద్రబాబు ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నారని పీవీఎన్ మాధవ్ అన్నారు.

# తిరుపతిని మెగాసిటీగా మార్చే యత్నం

**సమావేశంలో మంత్రి నారాయణ**



**తిరుపతి,ఆగస్ట్25(నినాదం):** తుడా టవర్స్‌ను జూన్ ఆఖరు నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎపి పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. తిరుపతిని మెగాసిటీగా మార్చేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో నిర్మాణాల అనుమతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా టౌన్‌ఎ÷-లానింగ్ నిబంధనలను సరళతరం చేశాం. నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేసుకుంటే అందరికీ మంచిది. తిరుపతిలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో క్రమపద్ధతి లేకుండా టౌన్ ప్లానింగ్ చేశారని విమర్శించారు. ఓ పట్టణంలో ఇంటింటి సర్వే చేపట్టగా.. లేఔట్స్, భవనాలు ఇష్టమొచ్చినట్లు నిర్మించినట్లు- అందులో తేలిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. టీ-డీఆర్ బాండ్లు రాష్ట్రంలో ప్రధాన సమస్య. తణుకులో రూ.50 కోట్ల విలువైన బాండ్లను రూ.750 కోట్లకే జారీ చేశారు.. తిరుపతిలో 1077 బాండ్లు వచ్చాయి. వీటిలో 709 మంజూరు చేశారు.. ఇంకా 368 పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో న్యాయపరమైన సమస్యలతో 59 ఉన్నాయి. రాష్ట్రంలో విశాఖ, గుంటూరు, తిరుపతిలో ఎక్కువ టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని వీలైనంత తొందరగా క్లియర్ చేస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు.

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

**చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం**



**అమరావతి, ఆగస్ట్ 25(నినాదం):** వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు- చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు- చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు- ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. ఏపీలోని కోట్లాది మంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు- చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

# లేడీడాన్ అరుణ ఫోన్‌లో గుట్టు రట్టుకు యత్నం

**నెల్లూరు,ఆగస్ట్25(నినాదం):** జిల్లాకు చెందిన లేడీ డాన్ అరుణ నుంచి స్వాధీనం చేసుకన్న ఫోన్లు ద్వారా మరింత గట్టు రట్టు అయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఎవరి గుట్టు ఎప్పుడు బయట పడుతుందనేది టెన్షన్‌లో వారంతా ఉన్నట్లు చర్చ అయితే సాగుతోంది. మరోవైపు అరుణ అరెస్ట్ కావడంతో.. ఆమె చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే అమె వల్ల బాధితులుగా మారిన వారు.. పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఆ క్రమంలో అరుణపై నెల్లూరు జిల్లాలోని కోవూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అరుణ అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. కారు డిక్కీలో దాక్కుని పారిపోతున్న ఆమెను అద్దంకి వద్ద పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి 14 రోజుల పాటు-రిమాండ్ విధించారు. ఆమె ఫోన్లలో కొంత మంది ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధుల ఆడియో



వీడియో రికార్డులతోపాటు- వందల కొద్ది ఫొటోలు ఉండి ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహించిన ఐపీఎస్ అధికారితో ఉన్న ఫొటోలు, వీడియోలు ఆ ఫోన్‌లోనే ఉన్నట్లు- వారు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కస్టడీకి తీసుకున్నప్పుడు ఆమెతోనే ఈ ఫోన్లను తెరిపించి.. వాటిలోని సమాచారాన్ని వెలికి తీయాలని పోలీసులు భావిస్తున్నారు. అందుకు కోర్టు అనుమతి తీసుకుని.. వాటిని ఆమె సమక్షంలోనే తెరిపించాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన వారిలో అలజడి ప్రారంభమైనట్లు- తెలుస్తోంది. అదీకాక.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఫోన్లలో మాట్లాడినప్పుడు.. వారి వాయిస్ రికార్డు చేయడంతోపాటు- వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీసుకోవడం ఆమెకు అలవాటని అరుణ సన్నిహితులు చెబుతున్నారు. అయితే గతంలో ఇలా తీసిన వీడియో, ఆడియోల ద్వారా పలువురిపై ఉన్నతాధికారులకు ఆమె ఫిర్యాదు చేసినట్లు- ఒక చర్చ సైతం ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కొనసాగుతోంది. అంతేకాకుండా.. అరుణకు వెన్నుదన్నుగా నిలిచిందెవరు? ఆమె ఎవరెవర్ని బెదిరించింది? తదితర అంశాల గుట్టు- తేల్చేందుకు పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఆ క్రమంలో గత రెండేళ్లకు సంబంధించిన ఆమె కాల్ డీ-టె-యిల్‌ను తెప్పించి విశ్లేషించారు. అందులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు- తెలిసోంది. ఆ క్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ప్రముఖుడితో ఆమె తరచూగా సంభాషణలు జరిపినట్లు- పోలీసులు గుర్తించారు. అతడు కారణంగానే శ్రీకాంత్ జైలు నుంచి పేరోల్‌పై విడుదలైనట్లు- పోలీసులు కనుగొన్నారు.

# ఫొటో లేని వార్త వెలుగులేని దివిటీ

**ఫొటోలు వేయి భావాల లాజిక్స్**

**ఫొటో ప్రదర్శనలో కలెక్టర్ లక్ష్మీశ**



**విజయవాడ,ఆగస్ట్25(నినాదం):** ఫొటో లేని వార్తా పత్రిక వెలుగు లేని దివిటీ లాంటిదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి అన్నారు. ఫొటోగ్రాఫర్ ఒక్క క్లిక్‌తో కెమెరాలో బంధించే ఛాయాచిత్రం వేయి భావాల లాజిక్ అని అన్నారు. ఫొటోలు ఎన్నో మధురానుభూతులకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని, ఛాయాచిత్రం చూడటంతోనే సగం వార్తా సారాంశం పాఠకులకు అర్థమయిపోతుందని అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి.. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో కలిసి తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు-చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఔత్సాహిక ఫొటోగ్రాఫర్ పి.ప్రసాద్ సేకరించిన పురాతన అరుదైన కెమెరాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సమావేశంలో కలెక్టర్ జి.లక్ష్మిశ మాట్లాడుతూ మధురానుభూతులను ఫొటోల రూపంలో భావితరాలకు అందించేందుకు వీలుంటు-ందని.. ఫొటోలు అనేవి తరతరాలకు విజ్ఞాన వారధులని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఏది చేసినా వినూత్నంగా చేయాలని ప్రోత్సహిస్తుంటారని, విలువైన వనరుల సృష్టి జరగాలని ఆకాంక్షిస్తారని.. ఫొటోగ్రఫీ పోటీ-ల నిర్వహణ ద్వారా ఫొటోగ్రాఫర్లను ప్రోత్సహించి.. కొత్త ఉత్తేజంతో వారు ముందడుగు వేసేలా దోహదపడతాయన్నారు. ఎన్‌టీ-ఆర్ జిల్లా ఆర్థిక రంగానికి దాదాపు 67 శాతం సేవా రంగం ద్వారా లభిస్తోందని.. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా సేవా రంగం మరింత పురోగతి సాధించేందుకు వీలుంటుందన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని.. ఛాయాచిత్రాల విజ్ఞాన సారథులు అయిన ఫొటోగ్రాఫర్లు కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. ఈ పోటీ-లు ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు- కలెక్టర్ డా. జి.లక్ష్మిశ పేర్కొన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు, ఫొటోగ్రాఫర్లను ప్రోత్సహించేందుకు వివిధ రకాల ఇతివృత్తాలతో ఫొటోగ్రఫీ పోటీ-లు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని.. విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు- పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లు ఉన్నా వాటిని ఎదుర్కొంటూ ఫొటోగ్రాఫర్లు విజయవంతంగా ముందుకెళ్తున్నారని.. వృత్తి జీవితానికి వన్నె తెస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత చక్రపాణిలు ఫొటోగ్రఫీ పోటీ-ల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి సత్కరించారు.

# పోలవరంపై సవాళ్లు మానండి

**అంబటికి నిమ్మల చురకలు**

**స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి**

**భీమవరం,ఆగస్ట్25(నినాదం):** పోలవరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అని వైకాపా నేత అంబటి రాంబాబు సవాల్ విసరడం సిగ్గుచేటని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అంబటి ఇరిగేషన్ మంత్రిగా ఐదేళ్ల పాటు పోలవరంను గోదావరిలో కలిపారని అన్నారు. దానిని పూర్తి చేయకుండా దాగుడుమూతలు ఆడారని అన్నారు. అంతేగాక నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అబద్ధాలు అతికినట్లు- చెప్పడంలో అంబటికి ఆస్కార్ ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పోలవరం పూర్తి చేయకుండా ఆయన చేతులెత్తేశారన్నారు. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన అంబటికి పోలవరం గురించి అర్థం కాలేదని తెలిపోయిందని అన్నారు. మా పార్టీ దిగువ శ్రేణి నేతలకు ఉన్న అవగాహన ఆయనకు లేదు. గత ప్రభుత్వ పాపం వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది. ఉనికి కాపాడుకునేందుకే వైకాపా



అడ్డదారులు తొక్కుతోందని నిమ్మల రామానాయుడు విమర్శించారు. రేషన్ బియ్యం పక్కాగా అందించడంతో పాటు,పక్కదారి పట్టకుండా స్మార్ట్ కార్డులు పనిచేస్తాయని అన్నారు.

# బిడ్డ కోసమే కడియం పార్టీ మారారు

**తన రాజకీయసమాధిని తానే కట్టుకున్నారు**

**మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య విమర్శలు**

**జనగామ,ఆగస్ట్25(నినాదం):** ఫిరాయింపుల్లో ముందు వరుసలో ఉన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నానో చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడని మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో చేరానని స్వయంగా కడియం శ్రీహరి చెప్పారు. అభివృద్ధి కోసమే పార్టీ మారారని కడియం అంటున్నారు. కడియం శ్రీహరి అప్రూవర్‌గా మారారు. కడియం శ్రీహరికి అభివృద్ధి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. 15 ఏళ్ల మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అభివృద్ధి గుర్తుకు రాలేదా అని నిలదీశారు. తన బిడ్డను ఎంపీ చేయడం కోసం కడియం శ్రీహరి పార్టీ మారారు. తన రాజకీయ సమాధిని తానే కట్టుకున్నారన్నారు. ఆయన విదేశాల్లో ఆస్తులు సంపాదించుకున్నారు, హైడల్ ప్రాజెక్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రిగా పోస్టులు



అమ్ముకున్నారు. కడియం శ్రీహరి అభివృద్ధి కావడం తప్పా స్టేషన్ ఘన్‌పూర్‌ను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జస్టిస్ బి.ఆర్.గవాయ్ మూడు నెలల గడువు ఇచ్చి స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని డైరెక్షన్ ఇచ్చారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలి. అంబేద్కర్ పైన గౌరవం ఉంటే స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు వింటే స్పీకర్ కోర్టు ధిక్కరణ కిందకు వస్తారు. కడియం శ్రీహరి అంటే అవినీతి తిమింగలం అని మండిపడ్డారు. కాంట్రాక్టర్ల నుంచి పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడ్డారు. బినామీ పేర్లతో కడియం శ్రీహరికి ఆస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. టిక్కెట్ ఇవ్వకపోతే పార్టీ మారతనని కడియం శ్రీహరి కేసీఆర్ ను బ్లాక్ మెయిల్ చేశారని విమర్శించారు. కడియం శ్రీహరికి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు.




## ఆర్థిక దివాళాపై ఎన్నాళ్లీ మౌనం !

సంపాదకీయం

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు.దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడిరది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

## డిజిటల్ యుగంలోనూ ఆడది అంటే అలుసే !




**(26 ఆగస్టు "మహిళా సమానత్వ దినోత్సవం" సందర్భంగా)**

ప్రపంచ మహిళ నేటికీ పురుషాధిక్య సమాజంలో ద్వితీయ శ్రేణి పౌరురాలుగానే భావించబడుతున్నది. లింగ అసమానతలు వెర్రితలలు వేస్తున్నాయి. ఆడది అబలగానే వంటింటి కుందేలు అవుతున్నది. ఆర్థిక స్వేచ్ఛ ఆమడదూరంలో ఉన్నది. ఆమె గళం గడప దాటడం లేదు. పడతి మాటకు విలువ లేదు. ఒంటరి మహిళను అసహ్యంగా చూస్తున్నా సమాజం మనది. ఆమె తెర వెనుక శ్రమ జీవి, ఆయన తెరపైన కాలర్ ఎగిరేసే పురుష పుంగవుడు. భర్త చనిపోతే సతీ సహగమనం పాటించిన సమాజం మనది. ఆమె శ్రమకు విలువ పాతాళంలో, ఆయన శ్రమ విలువ ఆకాశమంత. ఆమె ఎన్నటికీ అత్తింటికి వెళ్లే ఆడదే. కొన్ని దేశాల్లో మహిళలను ఓటు హక్కు కూడా లేకపోవడం విచారకరం.

మహిళా సమానత్వ దినోత్సవ చరిత్ర:

1970లో అమెరికాలో మహిళా హక్కుల కోసం లక్ష మంది మహిళలు రోడ్డుపై చేరి ఆందోళన చేయడంతో నాటి అధ్యక్షుడు రిచర్డ్స్ నిక్సన్ చొరవతో అమెరికాలో 1920 ఆగష్టు 26వ తేదీన 19వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు ఓటు హక్కు కల్పించడం జరిగింది. ఈ విప్లవాత్మక ప్రగతిశీల నిర్ణయానికి గుర్తుగా ప్రతి ఏట 26 ఆగస్టు రోజున (1971 నుంచి) "మహిళా సమానత్వ దినం" లేదా "వూమెన్ ఈక్వాలిటీ డే" పాటించడం కొన సాగుతున్నది. నాడు అమెరికాలో ప్రారంభమైన మహిళా సమానత్వ దినోత్సవం నేడు ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం అభినందనీయం.

భారత్‌లో మహిళా సమానత్వానికి సవాళ్లు:

భారతదేశంలో మహిళా సమానత్వ సాధనకు కృషి జరిగినా నేడు కూడా లింగ ఆధార్ అసమానతలు వెక్కిరిస్తూనే ఉన్నాయి. మహిళా సమానత్వ సాధన సవాళుగా మారింది. నేడు యుద్ధ పైలెట్లు, సైనికులు, అంతరిక్ష శాస్త్రవేత్తలుగా మహిళలు తమ శక్తి సామర్థ్యాలను రుజువు చేసుకుంటున్నారు. అయినా చేయవలసింది ఇంకా ఎంతో ఉన్నది. విద్య, రాజకీయ రంగాలు పురుషాధిక్యతను ప్రదర్శిస్తున్నాయి. సామాజిక కట్టుబాట్లు మహిళా సేచ్ఛను హరించివేస్తున్నాయి. లింగ ఆధార ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. మహిళలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది. ప్రభుత్వ విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, నైపుణ్య విద్యను



అందించడం, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా ముందుకు రావడం, నిర్ణయాలు తీసుకునే అధికారం రావడం లాంటివి జరుగుతున్నాయి. అయినా సామాజిక కట్టుబాట్లు, ఆచారాలు, ముసుగులు మహిళాభివృద్ధికి అడ్డుగా నిలుస్తున్నాయి. అమ్మాయిలకు ఉన్నత విద్య అందని ద్రాక్ష అవుతున్నది. రాజకీయ రంగంలో మహిళలకు అవకాశాలు కల్పించడంలో ఒవిఫలం అవుతున్నాం. వేతనాల కల్పనలో వ్యత్యాసాలు వెక్కిరిస్తున్నాయి. శ్రమ చేయడంలో మహిళా శక్తికి విలువ ఇవ్వడం లేదు. మహిళ భద్రత గాల్లో దీపం అవుతున్నది. ఆర్థిక అవకాశాలు ఆమెను చులకనగా చూస్తున్నాయి. స్వేచ్ఛ ఆమెకు ఆమెడ దూరంలో నిలుచుంది. ఆమెకు అవకాశాలు లభించడం లేదు.

ప్రస్తుత కర్తవ్యం ఏమిటి ?

మహిళా సమానత్వ సాధనకు చట్టాలను చేసి, ఉన్న చట్టాలను అమలు పరిచి, ఆమెను ముందుకు నడిపించడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. చట్ట సభల్లో ఆమె సగ భాగం కావాలి. శ్రమ చేయడానికి ఆమెకు ఉన్నత విద్య, నైపుణ్యాలను పెంపొందించాలి. సామాజిక కట్టుబాట్లు, మూఢనమ్మకాల గోడలను బద్దలు కొట్టాలి. మహిళా భద్రతకు పెద్ద పీట వేయాలి. మహిళా సాధికారత దిశగా అడుగులు పడాలి. మహిళల్ని వివిధ రంగాల్లో నాయకత్వ స్థానాల్లోకి తీసుకురావాలి. బాలురకు సమానంగా బాలికలకు విద్యను అందించాలి. నేటి బాలికలో రేపటి నాయకురాలిని చూడగలగాలి. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, క్ర్యౌమార దశలోనే గర్భం దాల్చడం, లైంగిక వేధింపులు, శ్రమ దోపిడీ, మహిళలపై హింస లాంటి దురాచారాలకు స్వస్తి పలకాలి.

మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ, శ్రమ దోపిడీని అరికడుతూ, విద్య అనే ఆయుధాన్ని అందిస్తూ, సామాజిక కట్టుబాట్లను ఛేదిస్తూ, లింగ సమానత్వ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ ఆమెను అందలం ఎక్కిద్దాం, మహిళను కేంద్ర బిందువుగా చేసుకొని సుస్థిరాభివృద్ధికి పునాదులు వేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## పోలియో టీకా ఆవిష్కర్త సాబిన్

### ఆగస్టు 26... ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్ జయంతి

**పోలియో అని సాధారణంగా పిలవబడే 'పోలియోమైలెటిస్' అనే వ్యాధి వైరస్ ద్వారా కలిగి, నాడీ మండలాన్ని దెబ్బ తీసే ఒక వ్యాధి. పోలియో పేరు అందరికీ సుపరిచితమైందే. మనం ఇది మెదడు లోతుల లోనూ, వెన్నుపాము లోనూ ఉండే నాడీకణాలకు వచ్చే వ్యాధి. ఈ వ్యాధిని కలిగించేది "పోలియో మైలేలిటీస్" వైరస్. ఇవి చాలా సూక్ష్మ మైన వైరస్లు. ఈ వైరస్లు నోటిద్వారా శరీరంలోకి చేరతాయి. నాడీ కణా లలో స్థావరం ఏర్పరచుకుంటాయి. మెదడులో, వెన్నుపాములో ఉండి శరీరానికి ఆదేశాలు పంపే చాలా కణాలను నాశనం చేయటానికి ప్రయత్ని స్తాయి. వైరస్ల వల్ల కొద్దిగా జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి, వికారం, వాంతులు, బేదులు మొదలైన లక్షణాలు ముందుగా కనిపిస్తాయి. దీనిని "పసిపిల్లల పక్షవాతం" అని కూడా అంటారు. దీనిని రాకుండా నిరోధించ వచ్చు. అందుకే చిన్న పిల్లలకు టీకాలు వేస్తారు. అంగవైకల్యం కలిగించే ఈ వ్యాధి రాకుండా ఉండటానికి టీకామందు కనిపెట్టిన వైద్యశాస్త్రవేత్త ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్.**

ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్ (జననం అబ్రామ్ శాపర్‌స్టీన్ ; 1906 ఆగస్టు 26 – 1993 మార్చి 3) ఒక పోలిష్ అమెరికన్, వైద్య పరిశోధకుడు, నోటి పోలియో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఇది పోలియో వ్యాధిని నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించింది. 1969–72లో, అతను ఇజ్రాయెల్‌లోని వైజ్మాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యక్షుడిగా పనిచేశాడు.1930 లో, అతను యునైటెడ్ స్టేట్స్ పౌరుడు అయ్యాడు. 'సాబిన్ న్యూయార్క్ యూనివర్సిటీలో చదివి 1931లో మెడికల్ డిగ్రీ తీసుకున్నాడు. 1931–1933 వరకు న్యూయార్క్ నగరం లోని బెల్లెవ్ హాస్పిటల్‌లో అంతర్గత మెడిసిన్, పాథాలజీ, శస్త్రచికిత్సలో శిక్షణ పొందాడు. 1934 లో ఇంగ్లాండ్‌లోని ది లిస్టర్ ఇన్స్టిట్యూట్ ఫర్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో పరిశోధనలు జరిపాడు. తరువాత రాక్‌ఫెల్లర్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ రీసెర్చ్ లో చేరాడు. ఆ సమయంలో, అతను ముఖ్యంగా అంటు వ్యాధుల పరిశోధనపై, తీవ్రమైన ఆసక్తిని పెంచుకున్నాడు. 1971లో సిన్సినాటి యూనివర్సిటీలో ఎమెరైటిస్ ప్రొఫెసర్ అయ్యాడు. 1974 నుండి 1982 వరకు సౌత్ కరొలినాలో ఉన్న చార్లెస్టన్ యూనివర్సిటీలో పరిశోధక ప్రొఫెసర్ గా పని చేశాడు. ఆకాలంలో పోలియో ఎంతో మందిని వికలాంగులను చేయడం చూసి, ఆ వ్యాధి కలిగించే వైరస్ల మీద పోరాడాలని నిశ్చయించు కున్నాడు. పోలియో వ్యాధిని కలిగించే వైరస్ మూడు రకాలుగా ఉంటుంది. సాబిన్ మిలియన్ల కొద్దీ పోలియో వైరస్ లను పెంచి, మొదట దానిని కోతుల మెదళ్లలో ఎక్కించి పరిశీలించాడు. చంపిన వైరసన్ ను ఇంజెక్షన్ ద్వారా ఎక్కించటం కంటే సజీవమైన, బలహీన పరచబడిన వైరసన్ను నోటి ద్వారా ఇచ్చేందుకు వీలుగా పరిశోధనలు చేశాడు. పోలియో వైరస్ యొక్క ఉత్పరివర్తన జాతుల ఆధారంగా సాబిన్ నోటి ద్వారా వేసే టీకాను అభివృద్ధి చేశాడు. ఇది యాంటీబాడీ ఉత్పత్తిని ప్రేరేపించింది, కాని పక్షవాతం కలిగించలేదు. అతని నోటి టీకా తీఉకున్న వాళ్లలో స్వయంగా తాను, తన కుటుంబం, అతడి సహచరులూ ఉన్నారు. సాబిన్ యొక్క మొట్ట మొదటి క్లినికల్ ట్రయల్స్ 1954 చివరలో చిల్లికోథే ఓహియో రిఫార్మేటరీలో జరిగాయి. 1956 నుండి, అతను రష్యన్ సహచరులతో కలిసి నోటి టీకాను పరిపూర్ణం చేయడానికీ, దాని అసాధారణ ప్రభావాన్ని, భద్రతనూ నిరూపించడానికీ పనిచేశాడు.



ఈ టీకా పేగులలో పనిచేసి, పోలియో వైరస్ రక్తప్రవాహంలోకి రాకుండా నిరోధించింది. 1957 నాటికి మూడు దురకాల పోలియో వైరస్ను వేరుచేయ గలిగాడు. దానితో పోలియో మందును తయారు చేశాడు. దానిని స్వచ్ఛంద సేవకుల పైన, అలాగే తనపైన ప్రయోగించి చూశాడు. ఆ పరీక్షలు విజయవంత మైనాయి. సాబిన్ తయారుచేసిన టీకా మందును 1960లో అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం ఆమోదించింది. సాబిన్ టీకాలో సజీవమైన వైరస్లుంటాయి. దీనిని చుక్కల మందుగా నోటిద్వారా ఇస్తారు. సంవత్సరంలోపు చిన్నపిల్లలకు ఆరు వారాలకొకసారి మూడుసార్లు టీకాలను ఇస్తారు. 1 1/2 నుండి 2 సంవ త్సరాల లోపువారికి రెండవసారి ఇస్తారు. ఈ టీకాలు వేయటానికి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. టీక ధర ఎక్కువ అవుతుందని సాబిన్ తన టీకాకు పేటెంట్ తీసుకోడానికి నిరాకరించాడు. మానవాళికి మహోపకారం చేశాడు. సాబిన్ మెదడు వాపు, డెంగ్యూతో సహా ఇతర వైరల్ వ్యాధులకు కూడా టీకాలను అభివృద్ధి చేశాడు. వైరస్లు, కొన్ని రకాల క్యాన్సర్ల మధ్య సంబంధాలను కూడా పరిశోధించాడు. బలహీన పడిన లేదా మృత వ్యాధికారక బ్యాక్టీరియాను వ్యక్తి శరీరంలోకి ప్రవేశ పెడితే, శరీరంలోని తెల్లరక్తకణాలు ప్రేరేపితమై, వ్యాధిపై పోరాడేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయి. 1957లో ప్రారంభం కాగా, 1962లో దీనికి లైసెన్స్ దొరికింది. పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది. యునైటెడ్ స్టేట్స్ లో చిట్టచివరి పారలైటిక్ పోలియోమైఎలిటిస్ కేసు 1979లో నమోదైంది. 1994 నాటికి ఈ వ్యాధి అమెరికా ఖండంలో పూర్తిగా నిర్మూలించ బడింది. 2000 నాటికి చైనా, ఆస్ట్రేలియాతోపాటుగా 36 పాశ్చాత్య పసిఫిక్ దేశాలలో పోలియో నిర్మూలించబడినట్లు అధికారికంగా ప్రకటించబడింది. భారతదేశంలో పోలియోను నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 1995లో దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1.5 లక్షల మంది సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో 24 లక్షల మంది వైద్య వాలంటీర్లు పాల్గొని మొదటిసారిగా ఓరల్ పోలియో వ్యాక్సిన్ అందించారు.2011 నుంచి 2014 వరకు దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాకపోవడంతో 2014, మార్చిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పోలియో రహిత దేశంగా ప్రకటించింది.

## "రైతు బాంధవుడు బలభద్రుడు"

(ఆధ్యాత్మిక చింతన )



**భాద్రపద శుక్ల తృతీయ బలరామ జయంతి**

మహా విష్ణువు అంశావతారుడు బలరాముడు. శ్రీహరి అంశతో జన్మించిన బలరాముడు హలధారియై, రైతుజన బాంధవునిగా భావించి, పూజించ బడుతున్నాడు. హలం చేతబూనిన హాలికుడే రైతు కనుక, నాగలితో నేలను తవ్వగా పుట్టిన నాగావళి నది బలరాముని వరదాయిని అని ప్రజల విశ్వాసం. బలరాముని మరో ఆయుధం రోకలి. రోకలిని కూడా మహా శుభ కార్యాలయాలలో గృహ జీవనంలో, వివాహాలలో, శుభా శుభాలకు వినియోగిస్తారు. ఆది శేషుడు, శ్రీహరి... బంధం, అనుబంధం అద్వితీయ, అసమాన, సనాతనమైనది. 'సంభవామి యుగే యుగే అని దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకై శ్రీమహా విష్ణువు అవతారాలు దాల్చగా, ఆయనకు తోడు, నీడై, ధర్మ సంస్థాపనలో ఆదిశేషుడు వెన్నంటే ఉన్నాడు. శేషు తల్పుడైన వైకుంఠ దామునితో శాశ్వత బంధాన్ని ఏర్పరుచుకుని, వేరు చేయని స్థితిని పొందాడు శేషుడు, త్రేతాయుగంలో విష్ణువు రామావతారియైతే, ఆది శేషుడు ఆదర్శ తమ్మునిగా లక్ష్మణుడు వెనువెంటే ఉన్నాడు. కృష్ణావ తారంలో శేషుడు, తన స్వామికి అగ్రజునిగా బలరాముడు గౌరవప్రదుడైనాడు. ఏడుకొండల స్వామికి, ఆది శేషుడు గోవిందరాజ స్వామి అన్నగా తిరుపతిలో నిలిచాడు. బల పరాక్రమంతో ప్రపంచాన్ని భద్రంగా చూసేవాడు, శుభాన్ని కలిగించే వాడు అయినందున బలభద్రుడు, ప్రజా హితం కోరే వాడై బలరాముడు, దేవకి గర్భాన పిండ మార్పిడి వల్ల జన్మించినందున సంకర్షణుడని, రోహిణీ సుతుడైనందున రౌహిణీయుడని, హలాయుధుడని, రేవతీ రమణుడు, పిలువబడుతున్నాడు. అలాగే బల రాముడు...బల భద్రుడు, ప్రలంభఘ్నుడు, బల దేవుడు, అచ్యుతా గ్రజుడు రేవతీ రమణుడు, కామ పాలుడు, హలాయుధుడు, నీలాంబరుడు, రోహిణేయుడు, తాలాంకుడు (తాటి చెట్టు గుర్తు కలవాడు), సంకర్షణుడు (ఒక గర్భము నుండి మరియొక గర్భమునకు లాగబడిన వాడు), సీరపాణి, కాళినేఛేదనుడు (కాళిందిని భంగ పరిచిన వాడు) అనే పేర్లు ఉన్నాయి.బల రామ కృష్ణుల బాల్య క్రీడలు లీలలుగా చిరస్మరణీయాలు. లోక కళ్యాణార్థం తమ వంతుకర్తవ్యంగా ప్రలంబాసురుని, చాణూర ముష్టికులనే మల్లురను సోదరులు హత మార్చారు. మహా బల పరాక్రముడు, వీరాధివీరుడు బలదేవుని వద్ద కురు సార్వ భౌముడు దుర్యోధనుడు గదా కౌశలాన్ని నేర్చుకుని, ప్రియ శిష్యుడైనాడు. ఒకసారి కోపోద్రిక్తుడైన బలరాముడు యమునా నది దిశనే మార్చాడు. మరోమారు హస్తినాపురాన్ని తన హలాయుధంతో యమునా నదిలో కలపడానికి ఉద్యుక్తుడు అయినాడు. కురుక్షేత్ర యుద్ధ సమయాన శాంతికాముకుడై తీర్థయాత్రలకు వెళ్ళాడు. బ్రహ్మ, పరమేశ్వరుడు, తాను పరమాత్మ అంశాల నుండి పుట్టామని ప్రకటించిన బలరాముడు, యదు వంశంలో పుట్టిన ముసలం కారణంగా, పరస్పర పోరులో, యోగంతో తనువు చాలించాడు. తన ఆత్మ పరమాత్మలో, మూలరూపాన్ని శేషునిలో లీనం గావించాడు.




# బహుముఖ ప్రజ్ఞాశాలి ఏల్చూరి

ఏల్చూరి సుబ్రహ్మణ్యం (ఆగష్టు 26, 1920 – ఫిబ్రవరి 25, 1995) ప్రసిద్ధ కవి, రచయిత, పాత్రికేయులు. సహజ కవిగా, గొప్ప వక్తగా, ఉద్యమ ప్రవక్తగా, ప్రగతి శీల భావుకునిగా, తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులు. ఆయన తెలుగు సాహిత్యంలో ప్రాముఖ్యత వహించిన అభ్యుదయ కవితోద్యమ ఆద్యుల్లో ఒకరు. అభ్యుద య కవితా యుగంలో ప్రగతి శీల భావ దురంధరులైన బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయు లుతో కూడి, ఏల్చూరి సుబ్రహ్మ ణ్యం వెలువరించిన తొలి కావ్యం నయా గరా కవితల సంపుటి. అలా ముగ్గురు అభ్యు దయ నయాగరా కవులలో ఏల్చూరి ఒకరుగా నిలిచారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఆగష్టు 25, 1920న రామయ్య. సుబ్బాయమ్మ దంపతులకు జన్మించారు. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ, భాగవతుల వెంకట సుబ్బారావు, అక్కిరాజు రామాపతి రావు, నాయని సుబ్బారావు తదితరుల వద్ద చిన్ననాడు విద్యా బుద్ధులు నేర్చారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లోనే ఉండి, విజయవాడ యస్.ఆర్.ఆర్ కళాశాలలో బి.ఎ. డిగ్రీ చేశారు. కవి సామ్రాట్ శిష్యుడు అయిన నందమూరి తారక రామారావు తో చిన్ననాటి నుండి స్నేహం ఉంది. అలాగే కొంగర జగ్గయ్య, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ప్రాణ స్నేహితుల్లా మెదిలారు. కుందుర్తి ఆంజనే యులు, బెల్లంకొండ రామ దాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు విద్యార్థి దశలో చదువుతున్న రోజులలో పరిచయస్తులై, తరువాతి కాలంలో "నయాగరా" కవితా సంకలనం సమ కూర్పుకు కారకులు అయినారు. .'త్రివేణి' ఆంగ్లపత్రిక సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, దేశిరాజు కృష్ణశర్మ, బెల్లంకొండ రాఘవరావు, గుడిపాటి వెంకట చలం, గుఱ్ఱం జాషువాల స్ఫూర్తిని పొంది, పులుపుల శివయ్య, కొల్లా వెంకయ్యల వల్ల కమ్యూనిస్టు ఉద్య మంలో కాలూనారు. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అన్న పత్రికను స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, దండమూడి కేశవరావు, బెల్లంకొండ రామదాసు, దేవరకొండ బాలగంగాధర తిలక్ మొదలైన కవుల తొలి రచనలను ఆ పత్రికలో ప్రచురించారు. అదే సంవత్సరంలో 'చిత్ర' అనే పత్రికను ప్రారంభిం చారు. 1941 లో నవ్యకళా పరి షత్తును స్థాపించి అనిసెట్టి సుబ్బారావు, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు, సముద్రాల రామానుజాచార్య, దేవరకొండ బాల గంగాధర తిలక్, రెంటాల గోపాలకృష్ణ మొదలైన అభ్యుదయ కవులు సభ్యులుగా కొనసాగారు. అలా ఆయా కవుల రచనలతో 1943 లో 'మాఘ్యమాల' కవితా సంపుటాన్ని వెలువరించారు. శ్రీశ్రీ కవిత్వ ప్రభావ స్ఫూర్తితో 1944 ఆగస్టులో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురి కృషితో కవితా సంకలనం 'నయాగరా' వెలువడి అభ్యుదయ సాహిత్యోద్య మంలో అచ్చయిన తొలి కవితా సంపుటంగా నిలిచి పోయింది. అనిసెట్టి సుబ్బారావు, లక్ష్మీదేవిల పెళ్ళి కానుకగా గుంటూరులో విశ్వనాథ సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కృతం అయింది. నయాగర కవితా సంకలనంలో బెల్లంకొండ, ఏల్చూరి, కుందుర్తి ఒక్కొక్కరూ మూడేసి ఖండ కావ్యాలను రచించి 9 ఖండ కావ్యాల సంకలనంగా ప్రచురిం చారు. ఈ సంకలనంలో ...కుందుర్తి ఆంజనేయులు మూడు రచనలు... జయిస్తుంది, తరువాత, మన్యంలో; బెల్లంకొండ రామదాసువి...చెరసాల, నా గీతం, ఈ రోజున; అలాగే ఏల్చూరి సుబ్రహ్మణ్యం సంబంధిత....ప్రజాశక్తి, ఠాగూర్ చంద్ర సింగ్, విజయ ముద్ర ఖండ కావ్యాలు చేర్చ బడ్డాయి. 1956 లో తెలుగు సాహిత్యంలో ఏల్చూరి తొలి దీర్ఘ కవిత 'నవంబరు 7' విశాలాంధ్ర పత్రికలో వెలువడింది. తల్లావఝుల శివశంకర శాస్త్రి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఏల్చూరి నవ్య సాహిత్య పరిషత్తు సభ్యునిగా చేరి, సమావే శాలకు హాజరయ్యారు. ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొన్నారు. వందలాది రష్యన్ కవితలను ఆంగ్ల మాధ్యమం ద్వారా అనువదించారు. నృసింహ స్వామి పై శతకం కూడా రాశారు. శ్రీరంగం శ్రీనివాసరావు, ఆరుద్ర, అబ్బూరి వరద రాజేశ్వర రావు సంయుక్తంగా రాసిన "మేమే" కావ్యాన్ని సుబ్రహ్మణ్యంకు అంకితం ఇవ్వడం విశేషం. ఆంగ్లంలో వచ్చిన వందలాది రష్యన్ కవితలను తెలుగులోకి అనువదించారు. సోవియట్ భూమి పత్రికలో సుమారు 40వేల పేజీల అనువాద రచన చేశారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతుంది. అభ్యు దయ కవిగా, అంతకు మించి కృషి పాత్రికేయుడిగా ఆయన చేసిన కృషి సాటిలేనిది. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అనే పత్రికను స్థాపించి, ప్రముఖ కవుల రచనలు ప్రచురించారు. పొగాకు లోకం' (గుంటూరు) పత్రిక సంపాదకులుగా, 1941 – 42లో ఆంధ్ర సర్వస్వము సహాయ సంపాదకునిగా, 1954–56లో ఆకాశ వాణిలో స్క్రిప్టు రైటరుగా... రాయప్రోలు రాజశేఖర్, జలసూత్రం రుక్మిణనాథశాస్త్రి లతో కలిసి ఆకాశవాణికి ఎన్నో స్క్రిప్ట్ లందించారు. మద్రాస్‌లో సినిమా లకు పాటలు కూడా రాశారు. 1952లో సోషలిస్టు పత్రికలో, 1956లోనేత' పత్రిక సంపాద కులుగా, 1961–1988లో సోవియ ట్ భూమి పత్రిక సంపాదక వర్గంలో, తర్వాత మద్రాసులో అభ్యుదయ పత్రిక నిర్వాహకసభ్యునిగా పని చేశారు.ప్రముఖ వేణుగాన విద్వాంసులు ఏల్చూరి విజయ రాఘవరావు ఆయన సోదరులు కాగా, సాహితీవేత్త ఏల్చూరి మురళీధరరావు ఆయన కుమారుడు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# ప్లేట్లెట్స్... డేంజర్ బెల్స్

- రక్తకణాల తగ్గుదల.. రోగుల విలవిల- గ్రామాలను వణికిస్తున్న జ్వరాలు
- బ్లడ్ బ్యాంకుల్లో దొరకని పలకాలు- అవగాహన, అప్రమత్తత ఎంతో అవసరం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** సీజనల్ జ్వరాలు జనాన్ని వణికిస్తున్నాయి. ఆస్పత్రులు విషజ్వర బాధితులతో నిండిపోతున్నా యి. వందలాది మంది డెంగీ, మలేరియా జ్వరాలతో రక్తకణాలు పడిపోయి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. సీజనల్ జ్వరా లు, ఒత్తిడితో కూడిన జీవన శైలి కారణంగా శరీరంలో ప్లేట్లెట్స్ తగ్గిపోతున్నాయి. బ్లడ్ బ్యాం కు సెంటర్లలో అవసరమైన రక్తపలకలు (ప్లేట్లె ట్స్) దొరకని పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్లేట్లెట్స్, వాటి ప్రాధాన్యం, సమస్యలు అధికమించడానికి జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని ఆయా మండలాల్లో జ్వరాలతో ప్లేట్లెట్స్ తగ్గిన వారున్నారు. వీరికి దగ్గరలోని ప్రభుత్వ హస్పిటల్లలో రక్తకణాలు దొరకని పరిస్థితి ఉండడంతో బాధితులు పట్టణ ప్రాంతాలకు వెళ్ళి చికిత్స పొందుతున్నారు. ప్రయివేటు హస్పిటల్లలో ట్రీట్మెంట్ తీసుకోవడంతో వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు. ప్రైవేటు హస్పిటల్ యాజమాన్యం రక్తకణాల పేరుతో అందినంత దండుకుంటున్నారు. దీంతో చాలా మంది నిరుపేదలు ఆర్థికంగా లేక అప్పులపాలవుతున్నారు.

### డెంగ్యూ అంటే ?

'ఏడేస్ ఏజిప్టి' అనే దోమ కాటు డెంగ్యూ కలిగించే వైరస్‌లను ఒక మనిషి నుండి ఇంకో మనిషికి వ్యాపింప చేస్తుంది. డెంగ్యూ అనేది దోమల వలన కలిగే ఒక వైరల్ ఇన్ఫెక్షన్. ఇది తీవ్రమైన చలి జ్వరం లేదా కొన్ని సార్లు తీవ్రమైన డెంగ్యూ అని చెప్పబడే ప్రాణాంతకమైన అవలక్షణాలను కలిగిస్తుంది. తీవ్రమైన డెంగ్యూను 'డెంగ్యూ హెమోరేజిక్ జ్వరం' అంటారు. దీనికి కారణం బలహీనమైన రోగ నిరోధక వ్యవస్థలతో పాటు, రెండవ సారి లేదా తదుపరి డెంగ్యూ సంక్రమణ . డెంగ్యూ రావటానికి కారణమైన వైరస్లు నాలుగు రకాలు. ఇవి 'ఫ్లవి విరిడే' అనే కుటుంబానికి చెందినవి. వీటిలో ఏదైనా ఒక వైరస్ వల్ల డెంగ్యూ ఫీవర్ వచ్చినట్లయితే, జీవితాంతం ఆ వైరస్ని ఎదుర్కునే రోగనిరోధక శక్తి శరీరంలో అభివృద్ధి చెందుతుంది.



**డెంగ్యూ ఫీవర్ లక్షణాలు..**

ఈ వైరస్ సోకిన మొదటి 2 నుండి 4 రోజుల వరకు ఇది మన రక్తం ద్వారా శరీరమంతా వ్యాప్తి కొన్ని లక్షణాలను చూపుతుంది. ఆకస్మాత్తుగా అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, తీవ్రమైన కీళ్ల మరియు కండరాల నొప్పి, అలసట, వికారం, వాంతు లు, శోషరస వ్యవస్థ చెడిపోవటం, రక్త ప్రసరణ వ్యవస్థ యొక్క వైఫల్యం, చర్మపు దద్దుర్లు ఇవి జ్వరం వచ్చిన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తా యి. స్వల్ప రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగు ళ్లలో రక్తస్రావం లాంటివి) రక్తంలోని ప్లేట్లెట్ల సంఖ్య తగ్గిపోతుంది. చాలా మందిలో ఈ వ్యాధి యొక్క లక్షణాలు చాలా తేలిక పాటుగా ఉంటా యి. అది కేవలం మామూలు జ్వరం అని లేదా వేరే ఏదైనా ఇన్ఫెక్షన్ అని పొరపాటు పడే అవకాశాలు ఉంటాయి. 'డెంగ్యూ హెమోరేజిక్ జ్వ రం' పెద్ద ప్రమాదానికి దారితీయ వచ్చు. 'డెం గ్యూ షాక్ సిండ్రోమ్ (డీఎస్ఎస్) ' అని అంటారు.

**ప్లేట్లెట్స్ ఇలా తగ్గుతాయి...**

మనిషి రక్తంలో ఎర్ర, తెల్ల రక్తకణాలు ఎముకల్లో మూలగ నుంచి ఉత్పన్నమవుతాయి. మూలు గపై ప్రభావం చూపే వ్యాధులు సోకిన సమయం లో కణాల ఉత్పత్తి తగ్గుతాయి. మూలుగలో ఉత్పత్తి అయిన తెల్లరక్త కణాలు 7–30 రోజుల పాటు జీవించి ఉంటాయి. రక్తంలో వీటి సంఖ్య తగ్గితే వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. ఈ సమయంలో ఎలాంటి వ్యాధి వచ్చిన అదుపులోకి రావడానికి సమయం పడుతుంది.

- ★ ఎముకల్లో మూలుగపై తీవ్ర ప్రభావం చూపే మందులు వాడిన సమయంలో .
- ★ వైరల్ ఇన్ఫెక్షన్ సోకిన సమయంలో
- ★ ఆటో ఇమ్యూన్ డిసీజెస్ తో
- ★హెచ్ఐవీ, పర్వోవైరస్, డెంగీ, హైపటైటీస్–సీ, సైటోమోగాలో వైరస్ సంక్రమించినప్పుడు..
- ★ కాన్సర్ చికిత్స కీమో థెరఫీ..మద్యం దూరలవాట్లతో..

**ప్లేట్లెట్స్ పెరగాలంటే..**

- ★ బొప్పాయి ఆకు, గోదుమనారు, బీట్రూట్, కలబంద రసం తాగాలి.
- ★ విటమిన్–సీ, కే లభించే పండ్లు, ఆహార పదార్థాలు, గుమ్మడి కాయలు తీసుకోవాలి.
- ★ ముఖ్యంగా అడవి ఉసిరి మేలు చేస్తుంది.
- ★ ఎర్ర జామకాయలు తినాలి.
- ★ సరైన నిద్ర, వ్యాయామం అవసరం.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

- ★ రక్తపోటు, చక్కెర వ్యాధులకు, గుడె జబ్బులకు మందులు వాడుతున్న వారు వెంటనే డాక్టర్లను సంప్రదించాలి.
- ★ పళ్లు శుభ్రం చేసే సమయంలో చిగుళ్ల నుంచి రక్తం కారకుండా చూసుకోవాలి.
- ★ మహిళలు నెలసరి సమయంలో జాగ్రత్తగా ఉండాలి. కామెర్లు, మూత్రపిండ వ్యాధితో బాధపడేవారు, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఉన్న వారికి ప్రమాదం.
- ★ మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.
- ★ ప్రతి రోజు ఇంటిలోని చెత్తను డిస్పోజ్ చేయాలి.
- ★ ఎక్కడా చెత్త చేరకుండా చూసుకోవాలి.
- ★ చిన్న చిన్న తొట్లలో లేదా పాత్రలలో నీరు చేరకుండా చూసుకోవాలి.

## ధనియా పంజిరి



**కావాల్సిన పదార్థాలు...** ధనియాల పొడి: 1/3 కప్పు , తామర గింజలు: 1/2 కప్పు , సార పలుకులు: 1 టేబుల్ స్పూను , యాలకులు: 1 టేబుల్ స్పూను , చక్కెర పొడి: రెండున్నర టేబుల్ స్పూన్లు , జీడిపప్పు: రెండున్నర టేబుల్ స్పూన్లు, కొబ్బరిపొడి: అరకప్పు, నెయ్యి: 3/4 కప్పు

**తయారు చేసే విధానం...**

ఒక గిన్నెలో నెయ్యి వేసి తామరగింజలు గోధుమ రంగులోకి మారేదాకా వేయించి పక్కనుంచాలి. తర్వాత మరో గిన్నెలో కాస్త నెయ్యి తీసుకొని, కొబ్బరిపొడి వేసి దోరగా వేయించుకోవాలి. తర్వాత జీడిపప్పులు, బాదం పప్పులు, సార పలుకులు వేసి బాగా వేయించాలి. పైనుంచి కొద్దిగా నెయ్యి వేయాలి. ధనియాల పొడి కూడా వేసి బాగా కలిపి మరో గిన్నెలోకి మార్చుకోవాలి. ఇందులో తామర గింజలు వేసి బాగా కలపాలి. పైనుంచి యాలకుల పొడి వేస్తే ధనియా పంజిరి సిద్ధమవుతుంది.


## ద్రాక్ష కారం



కావలసిన పదార్థాలు: ఎండుద్రాక్ష: ఒక కప్పు, నిమ్మకాయలు: రెండు, బెల్లం: చిన్న ముక్క (ఇష్టముంటే), ఎండు మిరపకాయలు: నాలుగైదు (పండు మిరపకాయలైనా సరే), ఉప్పు: తగినంత

**తయారీ విధానం:** ఎండుద్రాక్షలు, ఎండు మిరపకాయలను ఒక గిన్నెలో వేసి, వేడి నీళ్లు పోసి ఒక పావు గంట నానబెట్టుకోవాలి. వీలైతే ఇక్కడ ఎండు మిరప స్థానంలో, పండు మిరపకాయలు కూడా వాడవచ్చు. అవి అయితే నానబెట్టనక్కర్లేదు. ద్రాక్ష మెత్తబడ్డాక... నీళ్లలోంచి తీసి, మిరపకాయలతో కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో కొద్దిగా ఉప్పు, రెండు నిమ్మకాయల రసం పిండి కలపి మరోసారి తిప్పాలి. ఇష్టమున్న వాళ్లు వీటితో పాటుగానే చిన్న బెల్లం ముక్కను కూడా వేసి మిక్సీ పట్టుకోవచ్చు. తియ్య తియ్యగా, పుల్ల పుల్లగా, కారం కారంగా ఉండే ఈ చట్నీ చపాతీలు, పరాఠాలు, దోశల్లాంటి వాటికి సూపర్ కాంబినేషన్‌లా ఉంటుంది. బ్రెడ్ మీద రాసుకుని తిన్నా బాగుంటుంది.




## మార్కెట్‌లో ఎక్కడ బెస్ట్ డీల్‌కు దొరికితే అక్కడే చమురు కొంటాం

### యూఎస్ టారిఫ్‌లపై భారత్

రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్‌లువిధించిన విషయం తెలిసిందే. అమెరికా తీరుపై రష్యాలోని భారత రాయబారి తాజాగా ఘాటుగా స్పందించారు. ఈ మేరకు అమెరికా నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. యూఎస్ టారిఫ్ ఆంక్షలపై మాస్కోలోని భారత రాయబారి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎక్కడ బెస్ట్ డీల్ ఉంటే అక్కడి నుంచే భారత్ చమురు కొనుగోలు చేస్తుందని కుండబద్దలు కొట్టారు. 'టారిఫ్‌ల విషయంలో అమెరికా నిర్ణయం అన్యాయమైనది, అసమంజసం. ఇది ఫెయిర్ ట్రేడ్ రూల్స్‌ను అణచివేయడమే. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు ఇంధన భద్రత కల్పించడమే మా మొదటి ప్రాధాన్యం. దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా మార్కెట్‌లో బెస్ట్ డీల్‌తో ఎక్కడ చవకగా దొరికితే అక్కడ నుంచే భారత్ చమురు కొనుగోలు చేస్తుంది. ప్రస్తుతం అదే జరుగుతోంది. రష్యాతో భారత సహకారం కారణంగానే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు స్థిరంగా ఉన్నాయి' అని భారత రాయబారి స్పష్టం చేశారు.

## ట్రోల్‌తో ఇంధన సామర్థ్యం తగ్గొచ్చు

పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపి (బ్లెండెడ్ పెట్రోల్) వాహనాల్లో వినియోగించడంతో ఇంధన సామర్థ్యం 2–5 శాతం మేర తగ్గిపోవచ్చని వాహన పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. కార్ల వేరియంట్ల ఆధారంగా ఇందులో కొద్దిగా తేడాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ఇ20 ఇంధనం వాడకంతో వాహనాలపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తుండగా, వాహన రంగంలోని ప్రధాన కంపెనీల్లో పని చేస్తున్న ఇంజినీరు కొంత మంది స్పందించారు. ఇ20 రకానికి చెందిన పాత వాహనాల్లో ఈ పెట్రోల్ వాడకంతో దీర్ఘకాలంలో గ్యాస్కెట్లు, ఇంధన రబ్బరు గొట్టాలు, పైపులు కొంతకు గురవుతాయని వారు చెప్పారు. తక్షణం ఎలాంటి ప్రభావం ఉండదని తెలిపారు.




# గుడ్‌న్యూస్ చెప్పిన ఫ్లిప్‌కార్ట్

## పండుగ సీజన్‌లో కొత్తగా 2 లక్షలకుపైగా తాత్కాలిక ఉద్యోగాలు

ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ శుభవార్త చెప్పింది. రానున్న పండుగ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు ప్రకటించింది. తన వార్షిక మెగా సేల్ 'ది బిగ్ బిలియన్ డేస్' కోసం దేశవ్యాప్తంగా కొత్తగా 2 లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించింది. పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 27న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత దసరా, దీపావళి ఇలా వరుస పండుగలు ఉన్నాయి. ఏటా పండుగల సీజన్‌లో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను ప్రకటిస్తుందన్న విషయం తెలిసిందే. పండుగ సీజన్‌లో తక్కువ ధరకే పలు వస్తువులను సేల్‌కు పెడుతుంది. దీంతో ఆ సమయంలో పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేసేందుకు మానవ వనరులు అవసరం ఏర్పడుతుంది. అందుకోసం ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా దేశవ్యాప్తంగా దాదాపు 28 రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సోమవారం ప్రకటించింది. 2.2 లక్షల సీజనల్ ఉద్యోగఅవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా టైర్–2, టైర్–3 నగరాల్లోని యువతకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పేర్కొంది. కంపెనీ ప్రకారం.. ఈ నియామకాలు ప్రధానంగా సప్లైచైన్, లాజిస్టిక్స్, లాస్ట్–మైల్ డెలివరీ వంటి విభాగాల్లో ఉండనున్నాయి. మొత్తం నియామకాల్లో 15 శాతం మంది మొదటి సారి ఉద్యోగంలో చేరుతున్న వారే. ప్యాకర్స్, పికర్స్, సార్టర్స్, డెలివరీ ఎగ్జిక్యూటివ్‌ల కోసం నియామకాలు జరగనున్నాయి. గతేడాదితో పోలిస్తే మహిళలు, వికలాంగులు (పీడబ్ల్యూడీ), ఎల్జీబీటీక్యూఐఏ వర్గాల వారికి అధికంగా అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ తన ప్రకటనలో వివరించింది.గుడ్‌న్యూస్ చెప్పిన ఫ్లిప్‌కార్ట్..

**పండుగ సీజన్‌లో కొత్తగా 2 లక్షలకుపైగా తాత్కాలిక ఉద్యోగాలు**

ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ శుభవార్త చెప్పింది. రానున్న పండుగ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు ప్రకటించింది. తన వార్షిక మెగా సేల్ 'ది బిగ్ బిలియన్ డేస్' కోసం దేశవ్యాప్తంగా కొత్తగా 2




లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించింది. పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 27న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత దసరా, దీపావళి ఇలా వరుస పండుగలు ఉన్నాయి. ఏటా పండుగల సీజన్‌లో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను ప్రకటిస్తుందన్న విషయం తెలిసిందే. పండుగ సీజన్‌లో తక్కువ ధరకే పలు వస్తువులను సేల్‌కు పెడుతుంది. దీంతో ఆ సమయంలో పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేసేందుకు మానవ వనరులు అవసరం ఏర్పడుతుంది. అందుకోసం ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా దేశవ్యాప్తంగా దాదాపు 28 రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సోమవారం ప్రకటించింది. 2.2 లక్షల సీజనల్ ఉద్యోగఅవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా టైర్–2, టైర్–3 నగరాల్లోని యువతకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పేర్కొంది. కంపెనీ ప్రకారం.. ఈ నియామకాలు ప్రధానంగా సప్లైచైన్, లాజిస్టిక్స్, లాస్ట్–మైల్ డెలివరీ వంటి విభాగాల్లో ఉండనున్నాయి. మొత్తం నియామకాల్లో 15 శాతం మంది మొదటి సారి ఉద్యోగంలో చేరుతున్న వారే. ప్యాకర్స్, పికర్స్, సార్టర్స్, డెలివరీ ఎగ్జిక్యూటివ్‌ల కోసం నియామకాలు జరగనున్నాయి. గతేడాదితో పోలిస్తే మహిళలు, వికలాంగులు (పీడబ్ల్యూడీ), ఎల్జీబీటీక్యూఐఏ వర్గాల వారికి అధికంగా అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ తన ప్రకటనలో వివరించింది.

# సోషల్ మీడియా వ్యసనపరులు కావలెను

## ముంబయి సీఈవో షాకింగ్ ప్రకటన

ఒక కంపెనీ సీఈఓ ఇచ్చిన జాబ్ ఆఫర్ చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపేవారికి ఉద్యోగం ఇస్తామని తన ప్రకటనలో పేర్కొన్నారు. ముంబయిలోని మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు విరాజ్ సేథ్ ఈ జాబ్ ఆఫర్ చేశారు. "మాంక్–ఇలో పనిచేసేందుకు డూమ్ స్క్రోలర్స్ కావాలి. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ తాజా విషయాలపై అవగాహన కలిగిఉండాలి. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేవారు కనీసం ఆరు గంటలు ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్‌ను స్క్రోల్ చేయాలి. కంటెంట్ క్రియేటర్ కల్చర్‌లో నిమగ్నమై ఉండాలి. కంటెంట్ క్రియేటర్ల గురించి తెలిసిఉండాలి'' అని చేయాల్సిన పని గురించి విరాజ్ లింక్డిన్, ఇన్‌స్టాగ్రాం స్టోరీస్‌లో పోస్టు పెట్టారు. అలాగే హిందీ, ఇంగ్లిష్‌లో నైపుణ్యం ఉండాలని, ఎక్సెల్ వాడకం తెలిసి ఉండాలని రాసుకొచ్చారు. ఇది ఫుల్‌టైం ఉద్యోగమని చెప్పారు. జీతం వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ ఉద్యోగ ప్రకటనపై నెట్టింట్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. "నేను 19 గంటలు ఆన్‌లైన్‌లో ఉంటాను. అయితే నేను ఓవర్ క్వాలిఫైడా..?'' అని ఫన్నీగా కామెంట్ పెట్టారు. "కాలం మారింది. సోషల్ మీడియా అధికంగా వాడటం గతంలో ప్రమాదకరం అనేవారు. ఇప్పుడు ఫుల్ టైమ్ జాబ్ లభిస్తోంది'' అని ఇంకొకరు పోస్ట్ చేశారు. "ఎక్కువ టైం స్క్రీన్ చూస్తే ఇప్పుడు జీతం లభించనుంది'' అంటూ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కువ సమయంలో ఫోన్ స్క్రీన్ స్క్రోల్ చేస్తూ గడిపేవారిని డూమ్ స్క్రోలర్ అని అంటారు. ముఖ్యంగా వారు స్క్రోల్ చేసే వాటిలో ప్రతికూల, ఆందోళన కలిగించే స్టోరీస్ ఉంటాయి. తర్వాత కాలంలో ఆ పదానికి అర్థం మారింది. ఎక్కువ సమయం స్క్రీన్ చూసేవారిని ఎవరినైనా డూమ్ స్క్రోలర్‌గా పిలుస్తున్నారు. (

# అమల్లోకి కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులు..!




జీఎస్టీ సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జీఎస్టీలోని అత్యధిక పన్ను శ్లాబుల తొలగింపునకు ప్రతిపాదించింది. వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం ఇటీవలే అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ కొత్త పన్ను రేట్లు నవరాత్రికి ముందే అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తాజా సమాచారం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబర్ 22 నాటికి కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులను అమలు చేస్తుందని ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను రెండింటి తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఏర్పాటైన మంత్రుల బృందం అనుమతినిచ్చింది. దీంతో 12, 28 శాతం స్లాబులను ఎత్తివేసి కేవలం 5, 18 శాతం స్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఈ స్లాబుల కుదింపుపై వచ్చే నెల అంటే సెప్టెంబర్ 3 నుంచి 4 వరకు రెండు రోజులపాటు జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కాబోతున్నది. ఈ సమావేశం తర్వాత కొత్త రేట్ల అమలుపై నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు..

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



భారత స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలున్నాయి. ఐటీ స్టాక్స్‌లో భారీ కొనుగోళ్లు జరిగాయి. దాంతో మార్కెట్లు వారంలో తొలిరోజు లాభపడ్డాయి. క్రితం సెషన్ తో పోలిస్తే సెన్సెక్స్ 81,501.06 వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,364.86 పాయింట్ల కనిష్టాన్ని చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,799. 06 పాయింట్ల గరిష్టానికి పెరిగింది. చివరకు 329.05 పాయింట్లు పెరిగి.. 81,635.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 97.65 పాయింట్లు పెరిగి 24,967.75 వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, మారుతి, టైటాన్ లాభపడ్డాయి.భారత్ ఎలక్ట్రానిక్స్, ఆసియన్ పెయింట్స్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రంగాల వారీగా చూస్తే.. ఐటీ ఇండెక్స్ 2.3శాతం పెరిగింది. రియాలిటీ ఇండెక్స్ 0.7శాతం వృద్ధిని నమోదు చేసింది. మెటల్ ఇండెక్స్ 0.6శాతం పెరిగాయి. ఆసియా మార్కెట్లలో, దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ సానుకూల లాభాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ట్రేడవుతున్నాయి. శుక్రవారం యూఎస్ మార్కెట్లు బాగా పెరిగాయి. సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు, యూఎస్‌లో వడ్డీ రేటు తగ్గుతుందనే అంచనాలు దేశీయ మార్కెట్లో ఆశావాదం నెలకొందని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ పరిశోధనా అధిపతి వినోద్ నాయర్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ ఎల్ పి విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంక్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, వారి కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ సంక్షేమ సంఘం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పనిచేసినప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మౌలిక వసతులను కల్పనలో బ్యాంక్ కాలనీతో పాటు జీడిమెట్ల డివిజన్లోని ఇతర కాలనీలలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉంటే పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బి.సర్వేశ్వర్ రావు, జి.జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు జీ.మల్లేష్, పిఎస్ .రమేష్, జనరల్ సెక్రటరీ ఆర్. క్రిష్ణ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రటరీ వై.శ్రీనివాస్ రావు, పి.వెంకట్ రెడ్డి, కోశాధికారి పి.శ్రీనివాస్, నిర్వాహకులు పి.బసంత్, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ జి.శ్రీధర్, ఏ.పెంటయ్య, ఆర్.బాలయ్య, సి.సురేష్, ఆర్ఎస్ .రాజేశ్వర్ రెడ్డి, కె.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌డీలర్లకు రావాల్సిన కమిషన్‌ను విడుదల చేయాలి

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన రేషన్‌డీలర్లు



**జిన్నారం/ పటాన్‌చెరు, ఆగస్టు 25 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీలర్లు కమిషన్ త్వరగా విడుదల చేయాలని తెలంగాణ డీలర్లు పటాన్ చెరు నియోజక వర్గంలో జిన్నారం మండలం రేషన్‌డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మండల డీలర్లు అందరూ కలిసి మండల రెవెన్యూ అధికారికి విన్నవించారు తెలంగాణ రాష్ట్రంలో 17200 మంది రేషన్ డీలర్లు ఉన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఆ తర్వాత 2025 జూన్ జూలై ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు కమిషన్ ఏ నెలలో డీలర్ ఖాతాలో ఆనెల జమ చేయాలని రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దయచేసి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్ను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి విడుదల చేయాలని డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని జిన్నారం మండల డీలర్లు కోరారు.

## నాగారం మున్సిపాలిటీ పరిధిలో బీరప్ప గుడి స్థలం కబ్జా

### మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా



**కీసర, ఆగస్టు 25, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ 14వ వార్డు రామకృష్ణ నగర్ కాలనీలోని బీరప్ప గుడి స్థలం కబ్జా వ్యవహారం ఉద్రిక్తతకు దారి తీసింది. మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మున్సిపాలిటీ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ...సర్వే నంబర్లు 64, 66, 74, 75, 76, 77లోని 529 గజాల గుడి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించారని ఆందోళనకారులు ఆరోపించారు. గతంలో పంచాయతీ, మున్సిపాలిటీ హద్దుల్లో అనేకసార్లు జరిగిన ఆక్రమణలను అధికారులు కూల్చివేశారని, కానీ ఇప్పుడు కబ్జాదారులకు మద్దతుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గుడి స్థలంతో పాటు రోడ్లు, పార్కు స్థలాలు కూడా ఆక్రమణకు గురవుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం చేసిన ఫిర్యాదుపై స్పందించకపోవడమే కాకుండా, పార్కు కబ్జాలపై 'మేము ఏమీ చేయలేం' అని మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని ఆరోపించారు. దీంతో ఆందోళనకారులు 'కమిషనర్ డౌన్ డౌన్' నినాదాలు చేస్తూ, వెంటనే గుడి స్థలంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ యువజన నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్, యాదగిరి, సంతోష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ

### డబుల్ బెడ్ రూమ్ గదుల ఆకస్మిక తనిఖీచేసిన మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి ప్రతినిధి, ఆగస్టు25(నినాదం):** రెండు పడక గదుల నివాస ప్రాంతంలో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి ఆదేశించారు. శామీర్‌పేట మండలంలోని మురహరపల్లి గ్రామంలోని రెండు పడకల గదుల అపార్ట్మెంట్ సముదాయాలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. బస్తీలో సరిపడ నీటి వసతి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫారెస్టు అనుమతులలో కొంత జాప్యం జరుగుతున్నందున, పరిపాలన అనుమతులకై ఉన్నత అధికారులతో సంప్రదించి , సత్వరమే పరిష్కరించాలని అటవీ, మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముచ్చటిస్తూ వారి యొక్క సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడుగా, ప్రహారిగోడ నిర్మించాలని కలెక్టర్కు విన్నవించగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ప్రహరి గోడ నిర్మాణాకి అయ్యే కావల్సిన నివేదికలు వెంటనే సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరెంట్ తో పాటు ఇంకా ఏమైనా మిగిలిఉంటే అట్టి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అలాగే అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం రాంపల్లి సమీపంలో నిర్మించిన రెండు పడక గదులను సందర్శించి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రమణమూర్తి, శామీర్‌పేట తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, అటవీ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు సత్వర పరిష్కార చర్యలు

### మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో 95 ధరఖాస్తులు

### సంబంధిత శాఖలకు ఆదేశాలు చేసిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు25(నినాదం):** గ్రీవెన్స్‌లో ప్రజల నుండి స్వీకరించి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ తో కలిసి ఆమె స్వీకరించారు. ప్రజలు నుంచి వివిధ సమస్యల తో కూడిన దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రజావాణిలో ఇందిర్మ ఇందు (హౌసింగ్), మున్సిపాలిటీ, పెన్షన్లు, రెవెన్యూ , మెడికల్, వ్యవసాయ శాఖ, వివిధ శాఖలకు సంబందించిన మొత్తం 95 దరఖాస్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి దరఖాస్తుపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి జాప్యం లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ప్రజాభవన్ లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించారు, పెండింగ్లో ఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, వేగంగా పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు జిల్లా నలుమూల నుండి వచ్చి సమస్యలతో కూడిన ఫిర్యాదులు సమర్పిస్తున్నందున, ప్రజావాణిపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారుల పై ఉందని ఆమె తెలిపారు. అలాగే తిరస్కరణకు గురైన దరఖాస్తులపై తప్పక రిమార్కులు వ్రాయాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు భూగర్భ పంపును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు నీటి ఇబ్బందు లేకుండా భూగర్భ పంపును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉన్నదని పేర్కొన్నారు. అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ముఖద్వారమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బాబు గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ కుమార్, సభ్యులు రవీంద్ర చారి, జయశ్రీ, వెంకటేష్ గౌడ్, కిరణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరాగౌడ్, పాపిరెడ్డి, అజమ్, మద్ది శీను, త్రివేణి, నాగరాజు, ప్రభాకర్, హనుమంత్, నేతి శంకర్ గుప్తా, పార్ని ప్రకాష్ గుప్తా, తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగురి ప్రవీణ్ గుప్తా, రమేష్ గుప్తా, సతీష్ బాబు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో మెగా రక్తదాన శిబిరం

### బ్రహ్మకుమారీస్, భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ

### 160 మంది రక్తదానం





**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 25 (నినాదం) :** బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణిజీ 18వ పుణ్యతిథిని సార్వత్రిక సోదర దినోత్సవం (యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే)గా జరుపుకుంటారు. భారతదేశం, నేపాల్ లలో లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి, గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాలని బ్రహ్మకుమారీస్ సంకల్పించారు. ఇందులో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం (25-8-2025న) మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బ్రహ్మకుమారీలు (చందానగర్ శాఖ), సోషల్ సర్వీస్ వింగ్ (ఆర్ఈఆర్ఎఫ్), భారతీయ రెడ్ క్రాస్ సొసైటీల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, సమాజ హితం కోరుతూ చేసే నిస్వార్థ చర్యగా వారు అభివర్ణించారు. ప్రాణాలను కాపాడడంలో, సమాజంలో కరుణ, బాధ్యతాయుత స్ఫూర్తిని పెంపొందించడంలో స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ఈ కార్యక్రమంలో దాదాపు 160 మంది స్వచ్ఛంద సేవకులు (గీతం విద్యార్థులు) రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. రక్తదాతలకు బ్రహ్మకుమారీలు ప్రశంసా పత్రాలను, రిఫ్రెష్ మెంట్లను అందజేశారు. ఈ శిబిరంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్స్, రెడ్ క్రాస్ వైద్యులు చురుకుగా పాల్గొని, రక్తదానం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు. వైద్య నిపుణుల ప్రకారం, ఒక యూనిట్ రక్తం ముగ్గురి నుంచి నలుగురి ప్రాణాలను కాపాడుతుందని, ఒకటి రెండు రోజులలో శరీరం కొత్త రక్తాన్ని నింపుకుని దాతలను తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. రక్తదానం ఇనుము స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుందని, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. రక్తదానానికి ముందు ఉచిత ఆరోగ్య పరీక్షలు (రక్తపోటు, హిమోగ్లోబిన్ వంటివి) ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో సాయపడతాయన్నారు. అంతేగాక, దాతలు అంతర్గత శాంతి, సంతృప్తి, ఆనందాన్ని అనుభవిస్తారని నిపుణులు పేర్కొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, ఆగస్టు 25 (నినాదం):** అల్వాల్ సర్కిల్లోని అల్వాల్ మండల రెవిన్యూ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ స్థానిక కార్పొరేటర్లు ఎమ్మార్వో గారితో కలిసి పంపిణీ చేసిన లిమల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. అల్వాల్ మండల పరిధిలోని 48 కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్ కిషోర్, ఎమ్మార్వో రాములుతో కలిసి ఎమ్మెల్యే మర్రి పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మురుగేష్, బి ఆర్ ఎస్ నాయకులు డోలి రమేష్, కార్యకర్తలు మహిళలు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం టీయూడబ్ల్యూజే(ఐజెయు)తోనే సాధ్యం

### సెప్టెంబర్ 5 వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

### జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25 (నినాదం):** జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టి యు డబ్ల్యూ జె ) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి గడ్డమీది బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి హితమే పండగల పరమార్థం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 25 (నినాదం):** హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### వెలిమల తండాలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్, భవానీ మాత దేవాలయం వార్షికోత్సవం



**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 25 (నినాదం):** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని.. ప్రతి ఒకరు దైవ చింతన పెంపొందించుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండాలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం, భవానీ మాత దేవాలయం వార్షికోత్సవం, బోనాల పండుగల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. దేవాలయము అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు లచ్చి రామ్, రవీందర్ రెడ్డి, బాబ్జి, కొమరయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధికారులు లేని ప్రజావాణి ఎందుకు.?

### • మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 25 (నినాదం):** ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు లేకపోవడం వల్ల ప్రజలకు ఏమి ఉపయోగం ఉండాలని సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి అధికారుల తీరుపై అగ్రహించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం అంటే ప్రజల సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ఒక వేదిక, కానీ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేయజేసినా సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు ఎందుకు తీసుకోకవడం లేదని అధికారులను నిలదీశారు. అధికారుల అలసత్వం వల్ల ప్రజావాణి కి విలువ లేకుండా పోతుందని ఈ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కక్షసాధింపు చర్యలకు దిగుతుందని దుయ్యాభట్టారు. ఒక ప్రజాప్రతినిది గా సూరారం కాలనీలో రాం లీలా మైదానం వద్ద గల చాచా నెహ్రు పార్కుకబ్జా కాకుండా చూడాలని ఇచ్చిన వినతిపత్రం పై ఇప్పటి వరకు స్పందన లేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కు కబ్జా కాకుండా చూడాలని సూచించారు. పార్కు స్థలాన్ని కాపాడని పక్షంలో స్థానిక ప్రజల ద్వారా తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, ఆర్ జి కె అధ్యక్షులు శివాగౌడ్, విజయ్, నరేందర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, వివిధ కాలనీల నాయకులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 25 (నినాదం):** మల్కాజ్గిరి అభివృద్ధి మౌలిక వసతుల కల్పన ధ్యేయం అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్లో శ్రీ బాలాజీ ఎన్క్లేవ్ రూ. 7.5 లక్షల వ్యయంతో త్రాగు నీరు పైపు లైన్ అభివృద్ధి పనులు. తిరుమల ఎన్క్లేవ్, భాగ్యనగర్ కాలనీ , భూగర్భ డ్రైనేజీ పనులు రూ .8 లక్షల వ్యయంతో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ సాంబయ్యా, స్థానిక కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, అమీనుద్దీన్, యాదగిరి గౌడ్, సురేష్ భాగ్యానంద్ , ఉస్మాన్ వంశీ ముదిరాజ్ రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, శ్రీనివాస్, సూర్య ప్రకాష్ రెడ్డి, మహేష్ ,జావేద్, స్థానిక కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, సాయి రెడ్డి, మల్లా రెడ్డి, కవిత, పుష్ప, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు.. శంకుస్థాపన

### ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 25 (నినాదం):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో, కొల్లూరులో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యు జి డి, సీసీ రోడ్లు, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీశైలం, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, కొల్లూరు మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ నరసింహ, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి పాల్గొన్నారు.

## చీకటి పడ్డాక జనహిత పాదయాత్ర చేయడం సిగ్గు చేటు

**రెండు లక్షల పైగా మెజారిటీతో గెలిచిన ప్రజా నాయకుడు బండి సంజయ్**

**మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 25(నినాదం):** టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజా స్పందన లేని జనహిత పాదయాత్ర చేయడం హాస్యస్పదం అని బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజా సమస్యలు తెలుసు కునేందుకు ఏ నాయకులైనా దే సమయంలో ఎండలో యాత్రలు చేసి ప్రజలవద్దకు పోయి ప్రజా సమస్యలు తెలుసుకుంటరని.మహేష్ కుమార్ గౌడ్ మాత్రం చీకటి పడ్డాక యాత్ర చేయడం అనేది చాలా విడ్డూరంగా ఉందని అసలు ఇదేం యాత్రో అర్థం కావడం లేదని ఎద్దేవ చేశారు. ప్రజలు ఎవరిని కలవకుండా వాకింగ్ లా యాత్ర చేస్తూ,మా నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అణుచిత వాఖ్యలు చేయడం దుర్మార్గం అని మండి పడ్డారు. వారు చేసిన పిచ్చి కూతలను జిల్లాలోని బీజేపీ నాయకత్వం ప్రతి హిందు సోదరులు మొత్తం తీవ్రంగా ఖండించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని దుస్థిలో కాంగ్రెస్ పార్టీ ఉంటూ, ప్రజలు ఎక్కడ నిలదీస్తారనే భయంతో పోలీసులను మొహరించడం విడ్డూరం అన్నారు. ప్రజలకంటే అధికంగా పోలీసు బందోబస్తు పెట్టి చీకటి పడ్డాక జనహిత పాదయాత్ర చేయడం సిగ్గు చేటన్నారు. మా ప్రజా నాయకుడైన బండి సంజయ్ కుమార్ పై అనుచిత వాఖ్యలు చేయడం విడ్డూరం అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ కు రెండు తలలు, రెండు నాలుకలు ఉన్నాయెూ అర్థంకాని పరిస్థితి అన్నారు. గతంలో బీసి నాయకుడైన బండి సంజయ్ కుమార్ ను భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ వాఖ్యలు చేశారని అన్నారు. ఆరోజు వారు అధికారంలో లేరని రాజకీయ పబ్బం గడపడానికి ఆ వాఖ్యలు చేశారు అని ప్రశ్నించారు. మహేష్ కుమార్ గౌడ్ కు మతిభ్రమించి ఇలాంటి వాఖ్యలు చేస్తున్నారా అని అన్నారు. బీసి నాయకుడి పై మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి వాఖ్యలు చేయడం శోచనీయం అన్నారు. కరీంనగర్ కు బండి సంజయ్ కుమార్ దొంగ ఓటుతో గెలిచారని మతిలేని మాటలు మాట్లాడారు.జిల్లా ప్రజలను అవమానిస్తు, వాఖ్యలు చేశారు. ముందుగా కరీంనగర్ ప్రజలకు మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల పైగా మెజారిటీతో గెలిచిన ప్రజా నాయకుడిని ఒక హిందు సంరక్షకుడి పై వాఖ్యలు చేయడం చాలా దుర్మార్గం అన్నారు. ఎంఐఎం పార్టీ ఓట్ల కోసం మీలాగా ద్వంద నీతి ప్రదర్శించే నాయకులు కాదు మా బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికలు వస్తే మసీదుల వద్ద బిక్షగాడిలా ఓట్లను అడుక్కునేది మీరని ధ్వజమెత్తారు. సమయం సందర్బం వచ్చినప్పుడు హిందువులను కించపరుస్తూ, మైనారిటీ ఓట్లను అడుక్కునే నీతి మీది. దేవాలయాలు కట్టడం. దేవున్ని ఆరాదించడం.ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించడం మా నాయకుడి నైజాం. మీలాగా బిక్షగాడిలా ద్వంద వైకరితో టోపీలు పెట్టుకొని ఓట్లు అడ్డుకోవడం గద్దెనెక్కింది మీ కాంగ్రెస్ పార్టీ తీరు అని నిప్పులు చెరిగారు. హిందువులు అందరు ఓట్లను అడుకున్నేవారిలా కనిపిస్తున్నారా మీకు ఓట్లను అడుకున్నేది మీరు అన్నారు. ఏరోజైనా మీరు ప్రజాక్షేత్రంలో గెలిచారా మహేష్ కుమార్ గౌడ్ ఆలోచిం చుకోవాలి. ప్రజల చేత తిరస్కరించబడ్డ నామయకులు మీరని ధ్వజమెత్తారు. ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ మాజీ కార్పొరేటర్లు,కొలగాని శ్రీనివాస్, లెక్కల వేణు గోపాల్,కన్నం శ్రీనివాస్, జంగాలపల్లి కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ అధ్యక్షతన సోమవారం ముందస్తు వినాయక చవితి పండుగ సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు పర్యావరణ హితమైన మట్టి వినాయకులను తయారు చేసి పువ్వులు పత్రాలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకొనే ఆహారం తో మనిషిలోకి విష రసాయానాలు చేరుతున్నాయన్నారు.



## కాంగ్రెస్ జనహిత యాత్ర ప్రజలపై ఎలాంటి ప్రభావం లేదు

**కాంగ్రెస్ యాత్రలో రైతుల యూరియా అవసరాన్ని గుర్తించలేదు**

**రైతులకు సకాలంలో యూరియా ఏర్పాటు చేయనందుకు క్షమాపణ చెప్పాలి**

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు**



**కరీంనగర్, ఆగస్టు 25(నినాదం)** జనహిత యాత్ర కాదు ప్రజా గోష యాత్ర కాంగ్రెస్ ముఖాన్ని కాపాడు కోవడానికి కాంగ్రెస్ చేసే రాజకీయ యాత్రఅని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షు లు జీవీ రామకృష్ణ రావు అన్నారు. సోమవారం రోజున మానకొండూర్ క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశంలో జీవీ మాట్లాడుతూ, ఒక గ్రామం నుండి చివరి వరకు పాదయాత్ర చేయడం ద్వారా అది యాత్ర ఎలా అవుతుంది అన్నారు.తెలంగాణ కాంగ్రెస్‌లో ఐక్యత లేదు కాబట్టి రాహుల్ గాంధీ నటరాజన్‌ను పంపారు. లేకపోతే స్థానిక కాంగ్రెస్ నాయకులు వీధి కుక్కల్లా పోరాడేవారు,కదా అన్నారు. కొంతమంది మంత్రులు రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుండి తొలగించడాన్ని గుంత నక్కలా ఎదురుచూస్తున్నారు.నటరాజన్ 6 నిమిషాలు ప్రసంగించారు. ఆమె 4 నిముషాలు గాంధీ కుటుంబం పై ప్రశంశలు కురిపించారు.అభివృద్ధి కార్యకలాపాల గురించి ఏమీ మాట్లాడలేదు, కాంగ్రెస్ యాత్రలో రైతుల యూరియా అవసరాన్ని గుర్తించలేదు, రైతులు యూరియా విషయంలో చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. రైతులు చెప్పులు వరుసలో ఉంచారు. బిజెపి, కాంగ్రెస్ మధ్య రాజకీయ క్రీడలు రైతులను నలిగి పోతున్నారు. అన్నారు. బండి సంజయ్ అది తన విషయం కాదని రఘునందన్ రావు పాకిస్తాన్‌పై ఫ్లాగ్ దాడి కారణం అని తపించుకున్నాడు, నటరాజన్ తన యాత్రలో లక్ష్మీ పంప్ హౌస్‌ను సందర్శించి ఉంటే అక్కడ కాళేశ్వరం నీరు ని ఎత్తివేసి నీటిని వరద కల్వా నుండి మిడ్ మనైర్ నుండి ఎల్ఎమ్‌డికి ప్రవహించే నీరు ని చూసేదనీ,కాంగ్రెస్ గులాబీ జెండాలు టిఆర్ఎస్ నాయకులను చూడటానికి భయపడుతోంది, అందుకే ర్యాలీకి ముందు చాలా మంది బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు, అన్నారు. తెలంగాణ రైతులకు యూరియా డిమాండ్ చేస్తూ, ప్రధానమంత్రి కార్యాలయం ముందు కాంగ్రెస్ ఇక్కడ యాత్ర చేయడానికి బదులుగా ఢిల్లీలో చేయాలి. మీ యాత్ర యూరియా సమస్యను పాటించుకోలే రైతులకు సకాలంలో యూరియా ఏర్పాటు చేయనందుకు, కాంగ్రెస్ నాయకులు ముక్కు భూమి కి రుద్ది రైతులకు క్షమాపణ చెప్పాలి. చొప్పదండి ఏమ్మెల్యే కేటీఆర్ పై వాడిన పదాలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి లేని యెడల తీవ్ర పరిణామాలు ఎదురు కుంటారన్నారు. ఈ విలేకరుల సమావేశం లో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



**హుస్నాబాద్ ఆగస్టు 25, నినాదం:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి భీమగోని చరణ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్‌మెంట్, స్కాలర్‌షిప్ లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో రాష్ట్రంలో ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురుచేస్తున్నాయని ఆరోపించారు. అప్పులు తెచ్చి మేము విద్యా సంస్థలను నడపలేమని పరీక్షలు బాయ్‌కాట్ చేస్తున్నాయని, మరో పక్క విద్యార్థుల నుంచి పెండింగ్ ఫీజులను బలవంతగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి స్పందన లేకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా వ్యవహరించిన కారణంగానే విద్యార్థుల ఆగ్రహానికి గురై గద్దదిగాల్సిన పరిస్థితి వచ్చింది ప్రజలు కూడా విద్యా వ్యతిరేక ప్రభుత్వాన్ని అరికట్టి మీకు పగ్గాలు అప్పగించారనే విషయాన్ని గుర్తుంచుకొని విద్యార్థుల పట్ల వారి యొక్క భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యం వీడి ప్రస్తుతం రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పైచదువులకు పోవాలంటే సర్టిఫికెట్ల కోసం కళాశాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. కొన్ని కళాశాలలు కూడా విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులను వసూళ్లు చేయడం జరుగుతుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యా ర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బకాయిలు విడుదల చేయాలని లేకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగరు ఉపాధ్యక్షులు రాహుల్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, రాజేష్ , రామ్ చరణ్ పాల్గొన్నారు.

## కవ్వంపల్లి రాజేశం మృతి బాధాకరం

**ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి**




**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం) :** మానకొండూరు శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి. సోమవారం కరీంనగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో రాజేశం చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ ను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ దొంత రమేష్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి పరశురామారావు కల్లెం సత్యనారాయణ రెడ్డి మధుసూదన్ రెడ్డి బంజారా అజయ్ వెలిశాల నారాయణ బుచ్చన్న వెంకన్న జాన్ కిషన్ రావు సదానందం మిడిదొడ్డి రాజు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ నిరహారదీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపిన ప్రణవ్




**కరీంనగర్, ఆగస్టు 25(నినాదం):** కరీంనగర్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓట్ చోరీ నిరహారదీక్షలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ ఓట్ చోరీ పై ఆధారాలతో నిరూపించారని,దీనిపట్ల ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాన చౌరస్తాలో ఇలాంటి దీక్షల వల్ల ప్రజలకు ఓట్ చోరీ పై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్, ఆగస్టు 25(నినాదం):** ఈ నెల 28 నుండి ఈ నెల 31 వరకు తమిళనాడు రాష్ట్రం లోని నెహ్రూ స్టేడియం లో కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో జరగనున్న 5వ జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 6 వ తరగతి విద్యార్థి గోపు దీపాన్ష్ అండర్-12 విభాగంలో 42 కిలోల కేటగిరీ, కెడేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటిలలో దీపాన్ష్ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి కటా విభాగంలో బంగారు పథకం, ఫైట్ విభాగంలో రజత పథకం సాదించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల చైర్మన్ డాఇ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, వినోద్ రావు, అనూకర్ రావు, రశ్మిత ,వియుయం.ప్రసాద్, టియస్.వి. రమణ,హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు భవానీ, పిఇటీ లు రాజు, రఘుపతి, గోలి. సుధాకర్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇల్లందకుంట అభివృద్ధిపై దృష్టి సారించండి

**తహసీల్దార్ కు మెమోరాండం ఇచ్చిన బిజెపి శ్రేణులు**



**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం):** ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పై నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహా రాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందకుంట బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ఇల్లందకుంట మండలం ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు అయినా ప్రభుత్వం ఇప్పటి వరకు ఇంటర్,డిగ్రీ కళాశాలలు ఏర్పాటు కాలేదని , ఎంపీడీవో, తహసీల్దార్, పోలీస్ స్టేషన్స్ కు పక్క భవనాలు ఏర్పాటు చెయ్యాలని, బస్టాండ్, మార్కెట్ యార్డ్ నిర్మించాలని, వివిధ గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఇల్లందకుంట మండల బీజేపీ పక్షాన డిమాండ్ చెయ్యడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలనీ, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 21 నెలలు అవుతున్న, ఆసరా పెంచన్లు 4000, వికలాంగులకు 6000, రైతులకు రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,రైతు భరోసా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గుత్తికొండ రాంబాబు, ఆరెల్లి శ్రీనివాస్,కొత్త శ్రీనివాస్, కంకణాల రవీందర్ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఎండీ షఫీ, నల్ల లింగారెడ్డి, మట్ట పవన్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, ఇంగ్లె రమేష్, చదువు సాయిరెడ్డి, ఉప్పు దుర్గయ్య, కొక్కుల దేవేందర్, పలకల కిషన్ రెడ్డి, వలసాని సునీల్, కూకట్ల రాజిరెడ్డి, గురుకుంట్ల సంజీవ్, తిప్పరబోయిన సమ్మయ్య, జంగం సమ్మయ్య, చిట్ల శ్రీనివాస్, విజయగిరి శ్రీనివాస్,గుడికందుల రమేష్, కోడం భరత్, మేకల మురళి, శానబోయిన శ్రీనివాస్, మాదాసు మొగిలి,రాధారపు ఐలయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రలో పొనగంటి మల్లయ్య



**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన జనహిత రెండవ విడత పాదయాత్రలో ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు సోమవారం గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన జనహిత కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. మీనాక్షి నటరాజన్ రాకతో కాంగ్రెస్ సైన్యంలో నూతన ఉత్సాహం నెలకొందని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ముఖ్యంగా హుజరాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేస్తామని వారికి విన్నవించినట్లు మల్లయ్య పేర్కొన్నారు. అనంతరం పరిశుభ్రత పనుల్లో భాగంగా వాల్ రైటింగ్ మొక్కలు నాటడం శ్రమదానం చేయడం జరిగిందని ఈ కార్యక్రమం చేయడం వల్ల ప్రజల్లో సేవా భావం పెరుగుతుందని ఆ ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

## విద్యార్థులు 100 శాతం హాజరు ఉండాలి



**మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శన**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఆగస్టు 25(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం మంది విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మానకొండూర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల బాలికలు తయారు చేసిన మట్టి గణపతులను పరిశీలించి అభినందించారు. అనంతరం 8వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అప్పటికే తరగతిలో ఉపాధ్యాయుడు ఫిజికల్ సైన్స్ బోధిస్తుండడంతో ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి హాజరు పెంచాలన్నారు. మానకొండూర్ లోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పలువురు విద్యార్థులతో మాట్లాడారు. ఈ నెలలో బోధిస్తున్న అంశాలు, సిలబస్ గురించి ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఫిజియోథెరపిస్టు, స్పీచ్ థెరపీ సేవలను క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు. తహసిల్దార్ విజయ్, ఎం ఈ ఓ మధుసూదనాచారి, ఎంపీడీవో వరలక్ష్మి, భవిత సెంటర్ ఇంచార్జి జ్యోతి, కార్యదర్శి రేవంత్ ఉన్నారు.

## బేతిగల్‌లో ఆయుష్ వైద్య శిబిరాలు

**-పచ్చకామెర్ల రోగులకు ప్రత్యేక పరీక్షలు**




**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం):** వీణవంక మండలలోని బేతిగల్ గ్రామంలో ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పచ్చకామెర్లు వైరల్ జ్వరాలు బారినపడిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వారు (ఆయుర్వేద, హోమియోపతి , యునాని) మందులు రోగులకు పంపిణీ చేశారు. గత కొద్దిరోజులుగా బేతిగల్ గ్రామంలో చాలామంది పచ్చకామెర్ల బారినపడి ఇబ్బందులు పడడంతో ఆ గ్రామం వార్తల్లోకి ఎక్కింది. ఇప్పటికే జిల్లా వైద్యాధికారుల బృందం ఆ గ్రామాన్ని సందర్శించి పచ్చకామెర్ల బారిన పడ్డ వారిని పరీక్షించి వారికి మందులు సరఫరా చేశారు. ఇందులో భాగంగానే ఆయుర్వేద హోమియోపతి ఆయుష్ ఆధ్వర్యంలో సోమవారం బేతిగల్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి హోమియోపతి ఆయుర్వేద మందులను గ్రామస్తులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ సంధ్య రాణి, యునాని వైద్యాధికారి డాక్టర్ మౌనిక, హోమియో వైద్య అధికారి డాక్టర్ రాధకృష్ణ మోహన్, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ కరీంనగర్ ఆయుష్ డిపిఎం ప్రవీణ్ కుమార్, ఫార్మసిస్టులు నాగరాణి,పావని ,సిబ్బంది రమేష్,రాజేష్, ఆయుష్ యోగ శిక్షకులు దేవునూరి శ్రీనివాసు పాల్గొన్నారు.

## నడి రోడ్డుపై మొరాయించిన ఆర్టీసీ బస్సు



**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం):** ఆర్టీసీ బస్సు మొరాయించడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కరీంనగర్ నుండి జమ్మికుంటకు వచ్చే ఆర్టీసీ బస్సు సెల్ఫ్ స్టార్ట్ కాకపోవడంతో జమ్మికుంట బస్టాండ్ నుండి వెనుకకు తోసుకుంటూ ఫ్లైఓవర్ వద్దకు తీసుకొని వెళ్లారు. అక్కడి నుండి దిగువకు వచ్చినప్పటికీ సెల్ఫ్ స్టార్ట్ కాకపోవడంతో మార్గమధ్యంలోనే నిలిచిపోవడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కండిషన్ లో లేని బస్సులను నడపడం వల్ల ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యమైన బస్సులను నడపాలని ప్రయాణికులు కోరారు.

## విద్యార్థులకు మట్టి వినాయకుల పంపిణీ




**హుస్నాబాద్ ఆగస్టు 25 నినాదం:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్ మెంబర్స్, స్టాఫ్ మెంబర్స్ కలసి వినాయక చవితి పురస్కరించుకుని విద్యార్థులలో పర్యావరణహిత మట్టి వినాయకుల తయారీ పై అవగాహన కల్పించారు. రసాయనాలతో కూడిన వినాయకులను వాడ వద్దని సందేశాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లడానికి మట్టితో వినాయకులను చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చేసిన మట్టి వినాయకులను కళాశాలలో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనను సందర్శించిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి విద్యార్థులను అభినందించారు, విద్యార్థులంతా తమ ఇళ్లలో మట్టితో చేసిన వినాయకులనే వాడాలని రసాయనాలను వాడి తయారు చేసిన వినాయకుల వల్ల నీటి కాలుష్యము పెరుగుతుందని, ఖర్చు కూడా చాలా ఎక్కువ అవుతుందని చిన్న చిన్న ప్రతిమలనే వినాయక చవితికి ప్రతిష్ఠించుకోవాలన్నారు.

## పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కొత్తపల్లి బిజెపి శ్రేణులు

**పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం**



**కరీంనగర్, ఆగస్టు 25(నినాదం):** బిజెపి పార్టీపై , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై కొత్తపల్లి బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భగ్గుమన్నారు. మహేష్ గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ, ఖండిస్తూ సోమవారం రోజున ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు మతిభ్రమించినట్లు ఉందన్నారు. బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను మండల శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఓట్ చోరీతో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో గెలిచిందా అనే విషయంపై మహేష్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహేష్ గౌడ్ వి దిమాక్ లేని మాటలని , ఓట్ చోరీ జరిగితే తెలంగాణలోబీజేపీ 8 పార్లమెంట్ సీట్లు ఎందుకు వస్తాయి అని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రజల కోసం, హిందుత్వం కోసం , దేశం కోసం , దేవుళ్ళ కోసం బిజెపి ఆలోచన చేస్తుంది , కొట్లాడుతుంది. వీటి కోసం బీజేపీ పని చేయడం తప్ప బిజెపి గురించి దేశ ప్రజలకు అర్థమైంది కాబట్టి వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గురించి ప్రజలకు అర్థమైంది కాబట్టి కాంగ్రెస్ అడ్రస్సును ప్రజలు దేశవ్యాప్తంగా గల్లంతు చేశారన్నారు. ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ మోసం ప్రజలకు అర్థమైందని, ప్రజలు కాంగ్రెస్ పై తిరగబడే స్థితులు నేడు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలకు చేసిన మేలు ఏదీ లేక , బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు. కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులుబండి సంజయ్ కుమార్కు ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీతో గెలుపొందారని తెలిపారు. అలాంటి గెలుపును , కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహాస్యం చేసే విధంగా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# పేదవారికి అత్యాధునిక వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 25 (నినాదం):** ధనవంతుల మాదిరిగానే పేదవారికి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారంప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ యూనిట్‌ను పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించగా, రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో మెడికల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గర్వించదగ్గ పద్మ విభూషణ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అదనాతన వైద్య సదుపాయాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభించడం సంతోషమని అన్నారు. నల్గొండ జిల్లాలో పేద ప్రజలకు మంచి వైద్యం




అందించేందుకుగాను గతం నుండి తాను కృషి చేస్తున్నానని, సంవత్సరంలోపే ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, 40 కోట్లతో నర్సింగ్ కళాశాలను సైతం కట్టిస్తున్నామని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల చిన్న చిన్న ఆపరేషన్లను ఇక్కడే నిర్వహించే విధంగా, పేదవారికి మేలు చేసేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని, పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఏఐజి ఆసుపత్రిలో ఇంటర్న్షిప్ శిక్షణ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిజిహెచ్ కు వెళ్లేందుకు గాను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. మరో గ్యాస్ ఎంట్రాలజిస్టు డాక్టర్ జి వి రావు మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల చాలా బాగుందని అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు.దీనివల్ల ఎన్నో సర్జరీలు పెరిగే అవకాశం ఉందని ,అంతేకాక నల్గొండ చుట్టుపక్కల ప్రాంతాల పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వోలు, డాక్టర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా యూరియా ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఆగష్టు 25(నినాదం):** నెక్కొండ మండల కేంద్రంలో రైతులకు మద్దతుగా యూరియా కొరత పై సోమవారం నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలు యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేస్తున్నాయన్నారు.రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారు. నానో యూరియా పైన రైతులకు సరైన అవగాహన కల్పించకుండానే షరతులు పెట్టి నానో ఏరియా కొనాలని రైతులను వేధిస్తున్నారన్నారు.బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతున్నార న్నారు.నర్సంపేట నియోజకవర్గం లో ప్రతిచోట వేలమంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రానికి రావాల్సినటువంటి యూరియా కెసిఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాల ప్రభుత్వంలో మే 30 వరకు వానకాలం సీజన్ కు 40 శాతం మించి పిఏసిఎస్ గోదాం లలో నిల్వలు ఉంచడం జరిగిందన్నారు.రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ,సీనియర్ నాయకులు, పిఏసిఎస్ ఛైర్మెన్,డైరెక్టర్, క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపుతో ఆర్థికంగా ఎదగాలి



**నర్సంపేట, ఆగష్టు 25(నినాదం):** పరపతి సంఘ సభ్యులు పొదుపులు సక్రమంగా చెల్లిస్తూ ఆర్థిక స్వాలంబన సాధించాలని ప్రొపెసర్ కట్టగాని రవీందర్ గౌడ్ అన్నారు. గౌడ పరపతి సంఘం హన్మకొండ లోని ఎర్రగట్టు గుట్ట ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పరపతి సంఘ సభ్యులు పొదుపులు సక్రమంగా చెల్లించడం వల్ల అవసరం ఉన్న సభ్యులకు సహాయం చేసిన వారమౌతామన్నారు. అనంతరం 13 వ వసంతంలో అడుగు పెడుతున్న తరుణంలో నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా కొయ్యేడి గుంశావలి, ప్రధాన కార్యదర్శి గడీల వెంకన్న గౌడ్, కోశాధికారిగా చామకూరి రాములు గౌడ్, ఉప కోశాధికారిగా తాళ్లపెల్లి రాకేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం బలోపేతం కోసం పని చేస్తామని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అతిధి తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, మార్క రవి గౌడ్ పాల్గొన్నారు.

## వరి నాటు కూలీలతో ముచ్చటించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ,ఆగష్టు 25(నినాదం):** వరి నాటు వేస్తున్న కూలీలను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి. సోమవారం అనంతగిరి మండలం లోని పలు గ్రామాల్లో పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే రత్నవరం నుండి వాయిల సింగారం వస్తుండగా పంట పొలాల్లో కూలీలు వరినాట్లు వేస్తున్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వాహనాలను గమనించిన కూలీలు చేతులు ఊపి అభివాదం తెలి పారు. గమనించిన ఎమ్మెల్యే వాహనాలను ఆపారు. వాహనాలను ఆపడం గమనించిన కూలీలు పరిగెత్తుకుంటూ ఎమ్మెల్యే వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాటు వేస్తున్న కూలీలను పేరుపేరునా పలకరించారు. ఎమ్మెల్యే పలకరింపుతో కూలీలు ఖుషి అయ్యారు.

# డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలి






### జిల్లాలోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, ఆగస్ట్ 25(నినాదం):** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు), మండల ప్రజా పరిషత్ పాఠశాల గుమ్ముదూరు లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహం పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి,విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు.వసతి గృహంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు డైట్ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని, వారికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మానసిక, ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న పిల్లలకు ప్రతీ సబ్జెక్టు వారీగా అభ్యసన సామర్థ్యాలను గుర్తించాలన్నారు. డిజిటల్ క్లాసులు ఏఐ ద్వారా విద్యా బోధనలను అందించాలని సూచించారు. టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు. డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పక్కాగా సమయపాలన పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించాలని, తద్వారా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.

విద్యతోపాటు క్రీడా అంశాలలో మెలుకువలు నేర్పించాల న్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, అకాడమిక్ ప్రకారము స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు. ప్రభుత్వం హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో వారి రోజువారి కార్యక్రమంలో భాగంగా వసతి గృహాలను విద్యాసంస్థలను సందర్శించాలన్నారు. కలెక్టర్ వెంట (ఇన్చార్జి) డిసిఓ జాక్లీన్, సంబంధిత ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

**మిర్యాలగూడ ఆగస్టు 25( నినాదం):** మిర్యాలగూడ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇండ్ల గణేష్ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మా అభిమాన హీరో జూనియర్ ఎన్టీఆర్ తల్లి శాలిని మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఇటీవల వార్2 చిత్రం విడుదలైన ఇష్టం వచ్చిన భాష మాట్లాడుతూ తీవ్ర పదజాలంతో తిట్టడంపై అతనిపై వెంటనే కేసు పెట్టాలని మిర్యాలగూడ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక డిఎస్పి వినతి పత్రం ఇచ్చి అతనిపై కేసు చేసి చట్టపర్యమైన చర్యలు తీసుకోగలరు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంటు రాజు, శివ శంకర్, సాయి, ధర్మతేజ,శివ, రామారావు, సైదులు, సోమయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం, గంజాయి మత్తులో యువకులు

### కాలనీ జనాభా 2500, బెల్టు షాపులు 23 ఉంటాయా..

### సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు



**మిర్యాలగూడ ఆగస్టు 25 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలో పూత వేటు దూరంలో సబ్ కలెక్టర్ కార్యాలయం, పట్టణ ఒకటవ పోలీస్ స్టేషన్ కలిగిన సుందర్ నగర్ కాలనీఅని, వార్డు జనాభా సుమారు 2500 ఉంటే అక్రమంగా బెల్టు షాపులు 23 జోరుగా నిర్వహిస్తున్నారని మిర్యాలగూడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఆకారపు సైదులుఆరోపించారు. సోమవారంమిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ లో తన నివాసంలో కాలనీవాసులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం, గంజాయి మత్తులో యువకులు రాత్రివేళ కాలనీకి వచ్చే, పోయే వారి దగ్గర దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తూ హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. అసాంఘిక కార్యక్రమాలకు కాలనీ నిలయంగా మారిందని, కొందరు పోకిరీలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రత్యేక దృష్టి పెట్టి బెల్టు షాపులు, గంజాయి మత్తు పదార్థాలు అరికట్టాలని, సుందనగర్ కాలనీ యువకుల జీవితాలు నాశనం కాకుండా కాలనీయువత మంచి మార్గంలో నడిపించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు సుందర్ నగర్ కాలనీలో ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ సమావేశంలో పెరుమాండ్ల కుమారి, లక్ష్మమ్మ, బొంగరాల వెంకటయ్య ,మల్లయ్య, కొండల్, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# సదుపాయాలు సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు పొందాలి

### కిట్స్ ఛైర్మన్ నీలా

**కోదాడ,ఆగష్టు 25(నినాదం):** కళాశాలలోని సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోదాడలోని కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ నీలా సత్యనారాయణ విద్యార్థినులకు సూచించారు. సోమవారం కళాశాల ఆవరణలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కోదాడ, పరిసర ప్రాంత విద్యార్థినులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే కిట్స్ కళాశాల లక్ష్యమని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ఈ కళాశాలలో చదువుకుని వందలాది మంది విద్యార్థినులు బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగాలు పొందారన్నారు.వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ.. చదువుతో పాటు సాంకేతికతపై దృష్టి సారించాలని




సూచించారు. కళాశాలలో అర్హత, అనుభవం ఉన్న అధ్యాపకులచే బోధన చేయిస్తున్నట్లు తెలిపారు. వసతులతో కూడిన ల్యాబ్ ను, డిజిటల్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు రమేశ్ రెడ్డి, స్రవంతి, జనార్దన్, ఎజాజ్ పాల్గొన్నారు.

# రేషన్‌డీలర్ల కమీషన్ వెంటనే విడుదల చేయాలి

### ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేసిన డీలర్లు

**కోదాడ,ఆగస్టు 25(నినాదం):** డీలర్ల కమీషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు ఆర్డీవో సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. మూడు నెలల బియ్యం ఒకేసారి ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు కమీషన్ రాలేదని తెలిపారు. రేషన్‌డీలర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో డీలర్లు... తీగల అశోక్ కుమార్, గొల్లపూడి శ్రీనివాస్ ,కనమర్లపూడి శ్రీనివాసరావు, సాగర్ల శివరావు, ఏడుకొండలు, పూర్ణచంద్రరావు, రమణ, సరస్వతి ప్రసాద్ ,రాజేందర్, ఆంజనేయులు, సైదులు ,అనంతయ్య, కోటయ్య తదితరులు ఉన్నారు.



## పట్టా పేరుతో.. భూములు లాక్కుంటే ఊరుకోం

### ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పట్టా పేరుతో ఆదివాసీల భూములు లాక్కోవాలని చూస్తే సహించేది లేదని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్‌సింగ్ నాయక్ స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండలం నిమ్మగూడెం గిరిజన బలహీన వర్గాలకు చెందిన 900 వందల ఎకరాల భూములను బ్రాహ్మణ, వెలుమ దొరలు మైదాన ప్రాంత గిరిజనుల భూములను పట్టాల పేరుతో స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆ భూములను గిరిజనేతరులు స్వాధీనం చేసుకుంటే ఊరుకునేది లేదన్నారు. 1953-56 సంవత్సరాలలో రెవెన్యూ శాఖ, అటవీ శాఖ అధికారులు గ్రామ రెవెన్యూ సరిహద్దుల క్రింద 900 ఎకరాలు కేటాయించారని తెలిపారు. ఆ భూములను అమాయక గిరిజనులకు తెలియకుండా స్థానికేతులైన నాటి సర్వేయర్ జగన్నాథ రావు ముక్తేదారు, నిజామాబాద్ కు చెందిన ఫారెస్ట్ అధికారి పట్టాలు చేయించుకున్నారని కానీ ఆ భూమి నిమ్మగూడెం ప్రజల చేతిలో సాగులో ఉందన్నారు. ఆ భూమిని వదులుకునేది లేదని ప్రజల పక్షాన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. నాడు 18 మంది గిరిజన రైతులపై ఫారెస్ట్ అధికారులు కేసులు నమోదు చేశారని ఆ కేసులకు ప్రజలకు అనుకూలంగా తీర్పు వచ్చిందని వివరించారు. 1965 ప్రాంతంలో పొగాకు సాగు కోసం ఆంధ్ర నుండి వలస రైతులు వచ్చారని గిరిజన ఆధీనంలో ఉన్న భూములను కౌలుకు తీసుకున్నారని ఆ భూమిలో కొన్ని సంవత్సరాలు పొగాకు పండించారని అన్నారు. సదరు భూమిని రైతులకు తెలియకుండా అక్రమంగా పట్టాలు చేసుకున్న జగన్నాథరావు, ఫారెస్ట్ అధికారి 1980 ప్రాంతంలో ఆంధ్ర వాళ్లకు అమ్ముకున్నారని ప్రజలు వివరించారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పాసు బుక్కులు పొందిన గిరిజనేతరులు కొంతమంది మధ్యవర్తుల ద్వారా రైతులకు డబ్బులు ఇప్పించి తెల్ల కాగితాలపై సంతకాలు చేయిస్తూ నయా నైజాం పరిపాలనను అమలు చేస్తున్నారని,ఈ వ్యవహారాన్ని ప్రజల ముందు ఎండగడతామని హెచ్చరించారు. నిమ్మగూడెం గ్రామంలో అమాయక గిరిజనులను ఆర్థిక స్తోమతను బట్టి డబ్బులు తీసుకున్న రైతులు తిరిగి ఇవ్వరాదని భూమి వదలరాదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఆలయ అభివృద్ధికి.. సమష్టిగా కృషి చేయాలి

### పురోహితులు కొంపల్లి కృష్ణ శాస్త్రి



**హుజూర్‌నగర్, ఆగష్టు 25(నినాదం):** ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పురోహితులు కొంపల్లి కృష్ణ శాస్త్రి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన తాటి వీణ మాధురి,విక్రాంత్ రెడ్డి,ఇంజం సుమలత,రాకేష్ రెడ్డి దంపతులు 50 వేల రూపాయలు విలువగల మూల విరాట్లకు కిరీటాలు గర్భగుడికి స్టీల్ గేట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల దేవాలయానికి సహకరిస్తేనే దేవాలయాల అభివృద్ధి చెందుతాయని అవసరమైనటు వంటి వస్తువులను అందజేయాలని కోరారు. దాతలను అభినందించారు. స్వామివారికి కిరీటాలను ధరింపజేశారు.ఈ కార్యక్రమంలో ఎడవల్లి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పద్మ,పుష్పలత రిత్విక్ రెడ్డి,ఐరా రెడ్డి,గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### రైతులకు యూరియా అందేలా చూడాలి

### రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు గుగులోత్ దేవిక

**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 25(నినాదం):** మరిపెడ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి మరిపెడ పట్టణ అధ్యక్షురాలు భూక్యా మంగమ్మ,మండల అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు గుగులోత్ దేవిక శంకర్ నాయక్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు..అనంతరం రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు మాట్లాడుతూ మరిపెడ మండలంలో అనేక గ్రామాలలో చెరువులు అన్యక్రాంతకు గురవుతున్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిరక్షించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలపై ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యా,వైద్యం అందరికీ అందేలా చూడాలని కోరారు..జిల్లా ఉపాధ్యక్షురాలు గుగులోత్ దేవిక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి రైతులకు



లేని యూరియా ఇబ్బంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.? కేంద్ర ప్రభుత్వమైన బిజెపిని బదనాము చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.. యూరియాను కొరతగా సృష్టించి ఒకవైపు రైతులను ఇబ్బంది పెడుతూ,మరోవైపు రాజకీయంగా లబ్ధి పొందడం కోసమేనని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లడం ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గుగులోత్ శంకర్ నాయక్,జిల్లా కార్యదర్శి మమత,జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ భూక్యా సుధాకర్ నాయక్,మరిపెడ బిజెపి నాయకులు హుస్సేన్ నాయక్, బిజెపి జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్,మండల నాయకులు తప్పెట్ల రామన్న,జరుపుల సురేష్,గంధసిరి వెంకన్న,ఆంబోతు రమేష్,బానోత్ సాయికుమార్,రాజేష్,రమేష్, శ్రీనివాస్,నాగరాజు,భూక్యా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల శుభ్రతకి శాశ్వత పరిష్కారం చూపాలి

**మహాముత్తారం, ఆగస్టు 25(నినాదం):** పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రతకు శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లిపూర్ణచందర్ అన్నారు. సోమవారం మహాముత్తారం మండలం కొర్లకుంట శ్రీపాద కాలనీలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పాఠశాల నలుమూలల నీరు వర్షపు నిల్వ ఉందని, ఒకేగదిలో అంగన్వాడీ పిల్లలు, ప్రాథమిక పాఠశాల పిల్లల వంటలు, అంగన్వాడీ పిల్లల వంటలు వండుతున్న పరిస్థితి నెలకొందన్నారు. నీటి సదుపాయం లేక పక్కనే ఉన్న ఇండ్ల నుంచి తీసుకురావాల్సిన పరిస్థితి ఉందన్నారు. సరైన వసతులు లేకపోవడం తో పాటు వర్షపు



నీరు నిల్వ ఉండటం మూలంగా విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో సదుపాయాలతో పాటు శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పూర్తి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు25(నినాదం):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## అట్టహాసంగా మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం



**సుల్తానాబాద్, ఆగస్ట్ 25 (నినాదం):** మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు అట్టహా సంగా ప్రారంభమయ్యాయి.సుల్తానాబాద్ మండ ల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, డివైస్ ఓ సు రేష్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ తో కలిసి ప్రా రంభిం చారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో 69వ సుల్తానా బాద్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ఐపీఎస్ పాఠశాల లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భం గా హాజరైన అతిధులు మాట్లాడుతూ, క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమై ఉల్లాసంగా ఉండడ మే గాక ఆరోగ్యం గా ఉంటారనిపేర్కొన్నారు. క్రీడలతో నే విద్యార్థిని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ల భిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డివైస్ ఓ అక్కపాక సురేష్, ఎస్ జి ఎఫ్ కా ర్యదర్శి కే లక్ష్మణ్, సుల్తానాబాద్ ఎంఈఓ రాజ య్య, పెద్దపల్లి జిల్లా ట్రస్మా ప్రధాన కార్యదర్శి బు చ్చిరెడ్డి, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మా టేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ, స్పో ర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ప్రణయ్, పి ఈ టి లు, పీడీలు పాల్గొన్నారు.

## హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 25(నినాదం):** బీసి హాస్టల్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునీత కుంచాల అన్నారు. శని వారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పెద్దపల్లి మండలం పెద్దకల్వ లోని ప్రభుత్వ బీసి బాలికల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతీ గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరా లను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లోని అన్ని వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలని అన్నారు.అలాగే హాస్టల్ విద్యార్థులకు ఎమన్నా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కే స్వప్న రాణి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికే పార్టీలో చేరికలు

**కలిసికట్టుగా ఉంటేనే కాంగ్రెస్ గెలుపు**

**స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 25(నినాదం):** కలిసికట్టుగా ఉంటేనే కాంగ్రెస్ పార్టీ జెండా రేపరె పలాడు తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు అన్నారు. సోమవారం మండల కేం ద్రం లోని ఎస్ వి ఆర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండలం లోని గర్రెపల్లి మాజీ సర్పంచ్ ,సర్పంచు ల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌ డ్, మాజీ సర్పంచ్ వొద్ది ప్రసాద్ రావు లోకాపేట మాజీ సర్పంచు. కొక్కిరాల మహేశ్వర్ రావు ఆధ్వ ర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాధార ణంగా ఆహ్వానించారు. అనం తరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడు తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వ పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభు త్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చే యకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభి వృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.
అధికారం చేపట్టిన సంవత్స రన్నకాలం లోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీ ని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గత పాలకులు చేసిన అ ప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రా న్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని బి.ఆర్. ఎస్ బిజెపి పార్టీలు పొంతన లేని మాటలతో ప్ర జలను మభ్యపెడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పా ర్టీలో గ్రూపు రాజకీయాలు లేవని గెలుపు గుర్రా లకు టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత ఎమ్మె ల్సీ ఎమ్మెల్యేగా తమపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ.. తాను పెద్దపల్లి నియోజక వర్గానికి చెందిన వ్యక్తి అని రానున్న రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయర మణ రావు తో కలిసి అభి వృద్ధిలో భాగస్వామ్య తానని నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికలలో ఎలాంటి గ్రూప్ రాజకీ యాలు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ స్థా నిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే లక్ష్యం గా ప్రజాప్రతినిధులుగా గెలిపించే విధంగా తో దృడుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు. అ నంతరం పార్టీలో కలిసిన నేతలకు కండువాలు కప్పి ఆహ్వానించారు.గర్రెపల్లి పలు కుల సంఘాల నాయకులు, మాజీ వార్డు సభ్యులు వీరితో పాటు పలువురు బీజేపీ యువకులు పెద్ద ఎత్తున్న కాంగ్రె స్ పార్టీలో చేరడం జరిగింది.వీళ్ళతో పాటు 300 మంది నాయకులు వివిధ కుల సంఘాల నాయ కులు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్మం డల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, సామ రాజేశ్వర్ రెడ్డి, గజవెన సదయ్య, , సురేష్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, డి దామోదర్ రావు, పన్నాల రాములు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 25(నినాదం):** అభి వృద్ధి విషయంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయ కులతో బహిరంగ చర్చకు సిద్ధమని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు సవాల్ విసిరారు.మంచిర్యాల పట్టణంలోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచిర్యాల నియో జక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి హైదరా బాద్‌కు దీటుగా నిలబెడతానని అన్నారు. అభివృ ద్ధికి అడ్డుపడితే సహించేది లేదన్నారు. బతుకమ్మ కానుకగా మహిళలకు శ్రీ శక్తి భవనం నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. మంచిర్యాల పట్టణంలో శిధిలావస్థలో ఉన్న బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మిస్తామని అన్నారు.మంచిర్యాల జిల్లాకు త్వరలోనే నవోదయ హై స్కూల్ మంజూరు అవుతుందని తెలి పారు. సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.. హాజీపూర్ మండలంలోని ముల్కల వద్ద నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ హబ్ ద్వారా రెండు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు..వచ్చే వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించి మున్సిపాలిటీ ద్వారా త్రాగునీరు, సానిటేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రజలను కోరారు.. నాకు గత 20 రోజు అనారోగ్యానికి గురి కావడం జరిగింది.. నేను ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకురాలకు, కార్యకర్తలకు , అభిమానులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ గారు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## తులం బంగారం ఏమైంది



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 25(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయం లో ప్రకటిం చిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తులం బంగారం ఏమైం దని బిజెపి సీని యర్ నాయకుడు రఘు నాథ్ వెరబెల్లి ప్రశ్నించాడు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం దండేపల్లి మండలం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి కేవలం కొందరికి మాత్రమే చేసి రైతులను మోసం చేసిందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రూ.2 లక్షల రూపాయల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదే మహిళలకు నెలకు రూ.2500, కౌలు రైతులకు ఏడాదికి రూ.12,500, వంటి అనేక హామీలు ఇచ్చి పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్థానికంగా సాగు నీరు సమస్య తీవ్రంగా ఉందని సాగు నీరు సమస్యను పరిష్కరించాలని మరియు ఉన్నత విద్యకు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బిజెపి పోరాటం చేస్తుందని అన్నారు.

## అల్లుడు.. నీవు ఎందుకు బతుకుతున్నావ్

### -మామ వేధింపులు.. అల్లుడు ఆత్మహత్య



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 25(నినాదం):** కట్టుకున్న భార్య, మామ వేధింపులతో ఓ వ్యక్తి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీరాంపూర్ కు చెందిన శ్రీనివాస్ (40) 2014లో స్థానిక కొండపాక ఎల్లయ్య కుమార్తె స్వరూపతో వివాహం జరిగింది. సింగరేణి ఉద్యోగం రావడంతో రామకృష్ణాపూర్ లో సింగరేణి క్వార్టర్ లో భార్య , కుమార్తెతో నివాసం ఉంటున్నాడు. గత కొంతకాలంగా ఆర్థికపరమైన విషయాలపై భార్యతో తరచు గొడవలు జరుగుతున్నాయి. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగాయి. మృతుడి మామ ఎల్లయ్య నువ్వు ఎందుకు బతుకుతున్నావ్, నీవు బ్రతికి ఉండడంవల్ల ఎవరికి ప్రయోజనం అని బూతులు అల్లుడిని తిట్టేవాడు. దీంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఆదివారం సాయంత్రం సీతారాంపల్లి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి అమ్మ రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సులభ పద్ధతిలో పింఛన్ల పంపిణీకి చర్యలు

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 25(నినాదం):** చేయూత ఫించన్లను సులభ పద్ధతిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ గ్రామీణ ప్రాంతాల్లో చేయూత పెన్షన్లు పంపిణీ చేసే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆరోగ్యం క్షీణించి మంచాన పడ్డ చేయూత పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్.ఆర్.ఎస్) పోస్టల్ పెన్షన్లు సులభముగా పంపిణీ చేయుటకు 22 మంది పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను (మంత్ర డివైజ్) అందిస్తున్నామని అన్నారు.జిల్లాలోని నాలుగు మండలాలలో మంథని, జూలపల్లి, రామగిరి మరియు సుల్తానాబాద్ 44 గ్రామాలలో గల 6921 మంది పింఛను దారులకు సులభముగా పింఛన్లు పంపిణి చేయుటకు ఈ యంత్రాలను ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు25(నినాదం):** పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా మట్టి గణపతులను పూజించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలను కోరారు. సోమవారం సమీ కృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మట్టి వినాయక విగ్రహా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావర ణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉందని అన్నారు.మట్టి వినాయకులను పూజిం చేల అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాప్, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని అన్నారు. నీటిలో జీవించే ప్రాణులకు హాని కలుగుతుందని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మట్టి గణపతిని పూజించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగా రెడ్డి, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బిక్షపతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలి





**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 25(నినాదం):** క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యం కోసం పాటుపడుతున్న ఆశా వర్కర్స్ కి కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ డిమాండ్ చేశారు.సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించాలని సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారుతున్న ఆశా వర్కర్ల సమస్యలు మాత్రం పరిష్కరం చేయట్లేద న్నారు. కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఆశాలకు నేడు గుర్తింపు, గౌరవం కూడా లేదన్నారు. ధరలు పెరుగుతున్న వాటికీ అనుగుణంగా వేతనాలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదు. వేతనాలు పెంచుతమని ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో ఆశాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాలు వర్తింపచేయాలి. ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జిల్లా కార్యదర్శి శోభ మాట్లాడుతూ... 20 ఏళ్ళుగా పని చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషకం పేరుతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందని పేర్కొన్నారు. పారితోషకాలు తగ్గిస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా కనీస వేతనాలు చెల్లించకుండా ఆశ వర్కర్లను శ్రమ దోపిడీకి గురిచేస్తుందని పేర్కొన్నారు. ఏ.ఎన్సి.సి టార్గెట్స్ తో ఏ.ఎన్.ఎం లు.. మెడికల్ ఆఫీసర్ లు ఇబ్బందులు గురి చేస్తున్నారని సబ్ సెంటర్ డ్యూటీలను తీసివేయాలని పేర్కొన్నారు. జిల్లా మాత శిశు ఆసుపత్రిలో ఆశ వర్కర్లకు కేటాయించిన ప్రత్యేక గదిని ఆశాలకు ఇవ్వాలన్నారు. పీహెచ్సీలలో ఆశాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

## రేషన్ డీలర్ల కమిషన్లు వెంటనే విడుదల చేయాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 25 (నినాదం న్యూస్)** రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగష్టు వరకు ఐదు (5) నెలల కమీషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్న డీలర్ల కమీషన్ త్వరగా విడుదల చేయాలని చింతలమానేపల్లి రెవిన్యూ అధికారి జాఫర్ కు రేషన్ డీలర్ మండల అధ్యక్షులు అడవుల పెంటయ్య ఆధ్వర్యం లో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని, ప్రభుత్వ ఉత్తర్వులకనుగునంగా డీలర్లు 2025 ఏప్రిల్, మే నెలలవారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందానారు. ఆ తర్వాత 2025 జూన్, జూలై మరియు ఆగష్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి రాత్రి 10 గం. వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందాని,ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు ఏ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమచేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ న వేరు వేరుగాకాకుండా, పాత పద్దతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని కొరకు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు తదితరులు ఉన్నారు.

## 'తలపుల పుటలు' పుస్తకం మిట్టపల్లికి అంకితం



**సుల్తానాబాద్, ఆగస్ట్ 25(నినాదం):** తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో జరిగిన బూర్ల వెంకటేశ్వర్లు రచించిన తలపుల పు టలు పుస్తకం సామజిక వేత్త బీజేపీ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ వారి సతీమణి స్వాతి కి అంకితం చేసారు.ఈ కారుక్రమంలో బూర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మిట్టపల్లి ప్రవీణ్ మంచి త నానికి, సేవతాత్పరతకు ఈ తలపుల పుటలు పు స్తకం అంకితం ఇస్తున్న అన్నారు.ఈ కార్యక్రమం లో తే ర వే అధ్య క్షులు సి వి కుమార్,నలిమేలా భాస్కర్, అన్నవరం దేవేందర్, నగునూరి శేఖర్, కలవకుంట రామకృష్ణ, కొండి మల్లారెడ్డి, ఇతర కవులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**కాగజ్ నగర్ (నినాదం):** కాగజ్ నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్ పైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కొమరం భీం జిల్లా నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ హాజరై జిల్లా నూతన అధ్యక్షునిగా వడ్నాల వెంకన్న ప్రధాన కార్యదర్శిగా వంగరి ప్రవీణ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మేరాజ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఈర్ల సునీల్ ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంస్థ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని అన్నారు మీడియా మిత్రుల హక్కులకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి హక్కులను సాధించే వరకు పోరాడుతామని 33 జిల్లాల్లో కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని త్వరలోనే రాష్ట్ర రాజధానిలో పెద్ద ఎత్తున మహాసభలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం జిల్లా వివిధ మండలాల పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు

# కష్టాలతో కలెక్టరేట్.. ఆదుకోవాలంటూ అర్జీలు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం):** ప్రజావాణి కార్యక్ర మంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించే విధంగా సం బంధిత అధికారులు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా లోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమా వేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంద మర్రి మండలం శేషుపల్లి గ్రామా నికి చెందిన నక్క పవన్ కుమార్ తమ కుటుంబం గత సంవత్సరాలుగా సాగు చేసుకుం టున్న భూమిని కొంతమంది అక్ర మంగా ఆక్ర మించుకొని తమను బెదిరిస్తున్నా రని, ఈ విషయమై తమకు న్యా యం చేయాలని కోరు తూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన పుప్పా ల మహే ష్ తనకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడె న్షియల్ స్కూల్/ జూనియర్ కళా శాలలో బి. సి. క్యాటగిరి క్రింద ఎం.పి.సి. మొదటి సంవత్సరంలో సీట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామానికి చెందిన అర్కాం గంగారాం, అర్కాం పోశ య్య తాము గత 20 సంవత్స రాలుగా సాగు చేసుకుంటున్న భూమిని తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజే శారు. మంచి ర్యాల పట్టణానికి చెందిన కొప్పుల సత్యనారాయణ తమ తాతల నుం డి తమకు రావలసిన వాటా భూమి ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తీకి చెందిన ఎన గందుల మౌనిక ఇందిరమ్మ ఇండ్ల అర్హుల సర్వేలో తనను అర్హులుగా ఎంపిక చేశారని, కానీ అర్హుల జాబితాలో తన పేరు లేదని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణా నికి చెందిన దొంగారి సాంబక్క తన భర్త చనిపోయినందున తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట పట్టణం గోదావరి రోడ్ కు చెందిన మామిడి రాజశేఖర్ తాను ఇంటర్ ఒకేషనల్, ఎం. ఎల్. టి. ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేశానని, తనకు ఉపా ధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్ట ణం రామ్ నగర్ ప్రాంతానికి చెం దిన చిట్యాల లింగయ్య, భీమయ్య, కంది సమ్మిరెడ్డి లు తమ దరఖా స్తులో వారి నివాసాలకు వెళ్లే దారి లో పారిశుధ్య పనులు చేపట్టాలని, రోడ్డుపై చెత్త వేసే వారికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లా చౌక ధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో గత 5 నెలలుగా రేషన్ డీలర్లకు రావ లసిన కమిషన్ విడుదల చేయాలని కోరారు.

**ఆర్థిక సాయం అందించగలరు**
**-కళ్యాణ్, బీమారం మంచిర్యాల**



భీమారం మండలం ఆరేపల్లి గ్రా మానికి చెందిన కళ్యాణ్ అ మెరికా లో జరగను న్న సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్ 2025 పోటీలకు ఎంఎ కయ్యాను. అక్టోబర్ 12 నుండి 18 వరకు జరిగే ఈ పోటీలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నా ను. రాష్ట్ర ఛాంపియన్ లో అతని ప్రతిభ ఆధారంగా పార ఒలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఎంపిక చేసింది. అమెరికాకు వెళ్లడానికి రూ. 3 నుంచి 4 లక్షలు ఖర్చవు తుంది. తండ్రి ప్రైవేట్ ఉద్యోగి కావడంతో అమెరికా వెళ్ళలేకపోతు న్నాను. కలెక్టర్ స్పందించి ప్రభు త్వం నుండి ఆర్థిక సాయం అందించగలరు.

# బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు దక్కాలి





**బీజేపీని అడ్డుకునేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటయ్యాయి**

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జండా ఎగురవేయడం ఖాయం**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం) :** బీజేపీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, కాక పోతే అది మొత్తం బీసీలకే దక్కాలని కాంగ్రెస్ పార్టీ పది శాతం ముస్లింలకు30 శాతం బీసీలకు ఇచ్చేందుకు నాటకాలుఆడుతుందని బీజేపీరాష్ట్ర అధ్యక్షులు రామచం ద్రరావు అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచని హామీలను ఇచ్చిందని బీజేపీపై అవి చేస్తున్న ఆరోపణలు అబద్దాలకు పరాకాష్ట అని, అబద్దాలకు కాంగ్రెస్ తల్లిలాంటిదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన బీజేపీ జిల్లా బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర బీజేపీ చీఫ్ రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను మోసం చేసి అభివృద్ధి పనులను నిలిపివేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తున్నారని, ఇప్పటి వరకు రాష్ట్రంలో 73 ఇండ్లు మాత్రమే పూర్తి కావచ్చయన్నారు. ఓట్ చోరీ అంటున్న కాంగ్రెస్ నేతలు 8 ఎంపీ సీట్లు ఎలా గెలిచిందో చెప్పాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ చోరీ అంటున్నారని కాదు అది రాహుల్ బ్రెయిన్ చోరీ అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటేనని అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసును ఓటుకు నోటు కేసును పరస్పరం సహకరించుకుంటున్నాయని వాటికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, 2028లో రాష్ట్రంలో బీజేపీ జండా ఎగురడం ఖాయమన్నారు. సోమవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పుట్టిన రోజు పురస్కరించుకుని బీజేపీ బూత్ కార్యకర్తల సమావేశంలో బీజేపీ రాష్ట్ర చీఫ్ చేతుల మీదుగా ఏడి పౌండేషన్ ద్వారా ఎంపీ అరవింద్ బీజేపీ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ బహుశ రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ ఏ ఎంపీ కూడా బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమం కోసం బీమా చేయించినట్లు తాను గుర్తించలేదన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలకు బీమా కార్యక్రమాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించడం అందుకు నిదర్శనమన్నారు. బీజేపీలోని బూత్ స్థాయి కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా కన్నీరు వచ్చినా తాను ఉన్నానని అరవింద్ తన సేవా కార్యక్రమాల ద్వారా నిరూపించారన్నారు. అనంతరం ఎంపీ అరవింద్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం ఓటింగ్ దాటించాలని లక్ష్యంగా పని చేస్తే 48 శాతం ఓట్లు వచ్చాయని జగిత్యాల్లో కూడా రాబోయే రోజుల్లో 50 శాతం ఓట్లను సాధిస్తామని గుర్తు చేశారు. కార్యకర్తల వల్లనే పార్టీకి బలమని, ఎవరి గెలుపైనా వారే నిర్ణాయత్మాక శక్తి అన్నారు. బీజేపీని అధికారంలోకి తీసుకు వచ్చే బాధ్యతను తీసుకున్న రామచంద్రరావు కొత్త రక్తంను ప్రోత్సహించాలని సూచించారు. పార్టీ అధికారంలోకి రావాలంటే ఇతర పార్టీల నుంచి యువ రక్తాన్ని పార్టీలో చేర్చుకోవాలని, మమ్మల్ని ఉపయోగించుకోవాలని, పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అరవింద్ కోరారు.

## యూరియా కొరతతో
# రైతులకు ఇబ్బందులు

**తెల్లవారుజామున 5 గంటలకే క్యూలైన్లో చెప్పులు పెట్టిన రైతులు**

**యూరియా కొరతతో చిన్నా సన్న కారు రైతులు ఆందోళన**





**కోదాడ,ఆగస్టు 25(నినాదం):** రైతులకు యురియా కష్టాలు తప్పడం లేదు. తెల్లారింది మొదలు యూరియా కోసం పరుగులు పెడుతున్నారు. పనులన్నీ వదులుకొని కుటుంబ సమేతంగా వచ్చి గంటల తరబడి క్యూలైన్‌లలో నిలుచున్న యూరియా దొరకకపోవడం కష్టంగా మారింది. ప్రస్తుతం వరి నాట్లు పూర్తయ్యాయి. మొక్కజొన్నకురెండో దప యూరియా వేసే సమయం వచ్చింది. దీంతో యూరియా అత్యవసరమైంది. అనంతగిరి మండల కేంద్రంలోని సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం పొద్దున్నే లేచి కడుపు మాడ్చుకొని వచ్చి పరుగులు పెడుతూ బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. ఇలా వారం నుంచి కొంతమంది రైతులు తిరుగుతున్న యూరియా దొరకడం గగనంగా మారిందని పంటలకు యూరియా వేసే తరుణంలో ప్రభుత్వం నిబంధనలు విధించి ఒక రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడం ఏంటని రైతులు మండిపడుతున్నారు. మండలానికి సరిపడా యూరియా అందించి రైతులు సాగు చేసిన పంటలను కాపాడుకునేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల భరోసా మేరకు ఆందోళన విరమణ.....**

యూరియా కోసం రైతులు అనంతగిరి పిఎసిఎస్ ఎదుట ఆందోళనకు దిగటంతో వ్యవసాయ అధికారులు స్పందించారు.. అవసరమైన యూరియా అందిస్తామని ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సర్ది చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

## ఐదుగురు మెడికో విద్యార్థుల సస్పెన్షన్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం) :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన ఎంబీబీఎస్ నాల్గవ సంవత్సరం విద్యార్థిపై ర్యాగింగ్ చేసి దాడులకు పాల్పడ్డ ఐదుగురు సీనియర్ ఎంబీబీఎస్ విద్యార్థులను సస్పెన్షన్ చేసినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.కృష్ణమోహన్ తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ చాంబర్‌లో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఇరువర్గాల వాదనలు విని జూడా మెంబర్స్‌తో మాట్లాడిన అనంతరం ఐదుగురు వైద్య విద్యార్థులపై ఆరునెలలపాటు సస్పెన్షన్ వేటు వేశారు. ఇమిడియెట్ మెజర్స్ కింద సస్పెన్షన్ చేయడంతో పాటు హాస్టల్ నుంచి శాశ్వతంగా తొలగించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, డీసీపీ బస్వారెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడిషనల్ సూపరింటెండెంట్ రాములు, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతిరావు, ప్రొ.నాగమోహన్ తదితరులున్నారు.

## ఆలయాల అభివృద్ధితోనే
# సనాతన ధర్మరక్షణ

**ఈటల రాజేందర్**



**నాచారం, ఆగస్టు 25 (నినాదం):** మన సంస్కృతిని, సనాతన భారతీయ ధర్మాన్ని పరిరక్షించుకోవడానికి ఆలయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ తెలిపారు. మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కేబుల్ చౌరస్తాలో శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 అడుగుల శ్రీవిశ్వరూప అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణ సుందరీకరణ పనులకు ఈటల రాజేందర్ శంఖు స్థాపన చేశారు. ఆలయాలతో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని యువత ప్రశాంత జీవనం గడపడానికి ఇదిఎంతైనా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వివి ఎస్ ప్రభాకర్, శ్రీ రామానుజ సేవాట్రస్టు చైర్మన్ డా. ధనుంజయ, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయిజెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, విహెచ్ పి అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, ఎమ్మార్పిఎస్ నాయకులు బాబు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణరక్షణకు రెస్క్యూ బోట్లు కీలకం





**గల్లంతైన వారిని వెతికే పనిలో రెస్క్యూ బోట్ల ప్రాధాన్యం**


**వరదలు, విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్లు సహాయహస్తం**

**ఆధునిక సాంకేతికతతో రెస్క్యూ బోట్ల రూపకల్పన**

**కలెక్టర్ బాదావత్ సంతోష్**


**నాగర్‌కర్నూల్ ప్రతినిది, ఆగస్టు 25 (నినాదం):** సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలోని కేసరిసముద్రం చెరువులో ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిస్క్యూబోటును జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. రెస్క్యూబోట్లుకేవలం ప్రాణాలను కాపాడటమే కాకుండా, విపత్తు సమయంలో ప్రజలకుభరోసాను కూడా కల్పిస్తాయని, రెస్క్యూ బోట్ అనేది నీటిలో ప్రమాదాలు జరిగినప్పుడు సహాయం చేయడానికి ఉపయోగపడుతుందని, ఒక ముఖ్యమైన సాధనమని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. భారీవర్షాల సమయంలో గల్లంతైన వారిని వెతకడం నదులు, చెరువులు,భారీవర్షాల సమయంలో ఎవరైనా గల్లంతైనప్పుడు, రెస్క్యూ బోట్లు వారిని త్వరగా కనుగొనడానికి సహాయపడతాయని, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించడం వరదలు, పడవ ప్రమాదాలు లేదా ఇతర విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్లు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ఉపయోగపడతాయిని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రెస్క్యూ బోట్లలో ప్రథమ చికిత్సకొరకు వైద్యపరికరాలు, అందుబాటులో ఉంటా యని తెలిపారు. రెస్క్యూబోట్లులో సామాగ్రిని తరలించడంతోపాటు ఆహారం మందులు, ఇతర అత్యవసర సామాగ్రిని వరద ప్రభావిత ప్రాంతాలకు లేదా చేరుకోలేని ప్రదేశాలకు తరలించడానికి ఉపయోగపడతాయి. వేగవంతమైన సహాయం అందించడంలో, నీటిలో ప్రమాదాలు జరిగినప్పుడు రెస్క్యూబోట్లు వేగంగా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రాణాలను కాపాడటానికి సహాయపడతాయి. రెస్క్యూ బోట్లు కష్టమైన పరిస్థితులలో పని చేయడం, వరదలు, అలలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలువంటి క్లిష్టపరిస్థితులలో కూడా సమర్థవంతంగా పనిచేస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపినారు. రెస్క్యూ బోట్లు ఆధునిక సాంకేతికతతో, భద్రతతో రూపొందించబడయి, ఇది రెస్క్యూ ఆపరేషన్లను సురక్షితంగా నిర్వహించడానికి తోడ్పడుతుందని, ఇటీవల జిల్లాలోభారీ వర్షాల సమయంలో పోలీస్ రెవెన్యూ శాఖల తీరును కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజలకు ఆపద సమయంలో మెరుగైన సేవలు వినియోగించుకునేందుకు నేడు కేసరి సముద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బోటును ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా వివరించారు.

# మరోసారి ట్రెండింగ్‌లో ఎస్ఎస్ఎంబీ 29..
## జక్కన్న అప్‌డేట్ అదిరిందిగా



అఫీషియల్ అప్‌డేట్స్ లేకపోయినా... ఎస్ఎస్ఎంబీ 29ను న్యూస్‌లో ఉంచటంలో సూపర్ ఫామ్ చూపిస్తున్నారు దర్శక ధీరుడు రాజమౌళి. రీసెంట్‌గా నవంబర్‌లో బిగ్ రివీల్ అంటూ క్లారిటీ ఇచ్చారు జక్కన్న. ఇప్పుడు ఈ న్యూస్‌కు కొనసాగింపుగా మరో క్రేజీ అప్‌డేట్ ఫిలిం సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శక ధీరుడు రాజమౌళి రూపొందిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29. అఫీషియల్ అప్‌డేట్స్ లేకపోయినా... ఎస్-ఎస్ఎంబీ 29ను న్యూస్‌లో ఉంచటంలో సూపర్ ఫామ్ చూపిస్తున్నారు దర్శక ధీరుడు రాజమౌళి. రీసెంట్‌గా నవంబర్‌లో బిగ్ రివీల్ అంటూ క్లారిటీ ఇచ్చారు జక్కన్న. ఇప్పుడు ఈ న్యూస్‌కు కొనసాగింపుగా మరో క్రేజీ అప్‌డేట్ ఫిలిం సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది.

## కళాదర్శకుడు, నటుడు దినేశ్ మంగళూరు మరణం



పాన్ ఇండియా మూవీ 'కేజీఎఫ్'లో ముంబై డాన్ శెట్టి పాత్రను పోషించిన దినేశ్ మంగళూరు అనారోగ్యంతో ఉడిపిలో కన్నుమూశారు. గత యేడాది కాలంగా ఆయన ఆరోగ్యపర మైన సమస్యలతో బాధపడుతున్నారు. ఓటీటీ సినిమాలుప్రముఖ నటుడు, ఆర్ట్ డైరెక్టర్ దినేశ్ మంగళూరు(55) సోమవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఉడిపి జిల్లా కుందపురాలోని ఆయన గృహంలో తెల్లవారు ఝామున 3.30 గంటలకు తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దినేశ్ కు 'కేజీఎఫ్' సినిమాలో పోషించిన ముంబై శెట్టి పాత్ర బాగా గుర్తింపు తెచ్చిపెట్టింది. దీనికి ముందు కూడా ఆయన పలు చిత్రాలో నటించారు. 'రాణా విక్రమ, అంబరీ, సవారీ, ఆ దినగళ్, స్లమ్ బాలా, ప్రేమ, నాగమం డలా, అతిథి, శుభం' వంటి సినిమాలలోని పాత్రలతోనూ దినేశ్ మంచి పేరు సంపాదించుకున్నారు.ఆ మధ్య 'కాంతర' షూటింగ్ సమయంలో దినేశ్ అస్వస్థతకు లోనయ్యారు. ఆ సమయంలో ఆయనకు గుండె పోటు రావడంతో బెంగళూరులో చికిత్స చేయించుకున్నారు. యేడాది కాలంగా ఆయన ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే వారం క్రితంబ్రెయిన్ హేమరేజ్ తో ఆయన హాస్పిటల్‌లో చేరారు.అక్కడ నుండి ఇక కోలు కోలేదని తెలుస్తోంది. రంగస్థలంలో అనుభవం ఉన్న దినేశ్ స్వస్థలం మంగళూరు. దాంతో అదే ఆయన ఇంటి పేరుగా మారిపోయింది. చిత్రసీమలోకి ఆర్ట్ డైరెక్టర్‌గా అడుగుపెట్టారు. 'నంబర్ 73, శాంతి నివాస్' వంటి సినిమాలకు ఆయన ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేశారు. దినేశ్ మంగళూరు మృతిపట్ల కన్నడ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

NINADAM CINEMA

## నేనేమీ మాట్లాడలేను..
# ఏదైనా వాళ్లే చెప్పాలి..



**పుష్ప చిత్రాల సక్సెస్ తర్వాత అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ చేస్తున్న సినిమా అప్‌డేట్ గురించి ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. భారీ బడ్జెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. బన్నీకి అత్యంత సన్నిహితుడు అయిన బన్ని వాస్‌కు ఈ సినిమా గురించి ప్రశ్నలు ఎదురయ్యాయి. దానికి ఆయన తెలివిగా సమాధానమిచ్చారు.**

'ఆ ఒక్కటీ అడక్కు' అంటూ సింపుల్‌గా చెప్పేశారు. శ్రీచరణ్ రాచకొండ, గీత్ షైని జంటగా నటించిన చిత్రం 'కన్యాకుమారి' ఆగస్టు 27 విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బన్నీ వాస్ మాట్లాడారు. 'అల్లు అర్జున్, అట్లీ సినిమా గురించి ఏమైనా చెబుతారా' అని అడగ్గా 'సన్ పిక్చర్స్ వాళ్లతో నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్ ఉంది. ప్రస్తుతం ఏమీ మాట్లాడలేను. ఏదైనా చెబితే వాళ్లే చెప్పాలి' అని అన్నారు.

సినీ కార్మికుల సమ్మె షూటింగ్‌లపై ఏమైనా ప్రభావం చూపిందా అన్న ప్రశ్నకు.. 'తెలుగు సినిమా ఇండియాలో ఎక్కడ జరుగుతున్నా ఆపాల్సిందే. అందరి మధ్య సమన్వయం ఉంటుంది. సమ్మె కారణంగా కొన్ని సందర్భాల్లో ఇబ్బంది పడ్డాం. ఇంకొన్నిసార్లు అభ్యర్థన మేరకు షూట్ చేశాం. ఎందుకంటే కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్నది. పైగా విదేశీ నిపుణులు మన దేశానికి వచ్చి వర్క్ చేస్తున్నారు. సమ్మె జరిగితే వాళ్లందరినీ ఖాళీగా కూర్చోబెట్టాలి. అగ్రిమెంట్ ప్రకారం వాళ్లకు పనిలేకపోయినా, డబ్బులు చెల్లించాలి' అని బన్నీ వాస్ అన్నారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ క్యారెక్టర్ మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీలోపాటు విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు నటించే ఆస్కారం ఉంది.



# రజనీతో.. నాగ్ అశ్విన్ సినిమా!



టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన కాంబినేషన్‌కు తెర లేచింది. ఇప్పుడీ వార్త సోషల్ మీడియాలో దుమ్ము రేపుతుండగా సినీ లవర్స్‌లో అంతకు మించి క్యూరియాసిటీని నింపుతోంది. వావరాల్లోకి వెళితే.. గత సంవత్సరం కల్కి సినిమాతో వరల్డ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన మహానటి ఫేం నాగ్ అశ్విన్ ఇప్పుడు సూపర్ స్టార్ రజనీకాంత్ కాంబోలో త్వరలో ఓ సినిమా పట్టాలెక్కబోతున్నట్లుతమిళ, తెలుగు మీడియాల్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే సరిపోదా శనివారం ఫేం దర్శకుడు వివేక్ ఆత్రేయ సైతం రజనీకాంత్‌తో ఓసినిమా చర్చ జరుగుతుందని చాలారోజులుగా చర్చ నడుస్తున్న సమయంలో సడన్‌గా ఇప్పుడు ఈవార్త మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. భారీబడ్జెట్‌తో, అద్భుతమైన టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందనున్న ఈ సినిమాను తన హోం బ్యానర్, తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక బ్యానర్ అశ్వినీదత్ ఆధ్వర్యంలోని వైజయంతి మూవీస్ నిర్మించనున్నట్లు సమాచారం. ఇప్పటికే నాగ్ అశ్విన్ రజనీ కాంత్‌ను కలిసి స్టోరీ డిస్కస్ చేసినట్లు రజనీ సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, డెవలప్ చేయమని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే.. ప్రస్తుతం నాగ్‌అశ్విన్ కల్కిపార్ట్ 2 తీసేందుకు ఉపక్రమిస్తున్న సమయంలో ఇప్పుడీ వార్త సౌత్ ఇండియాను ఊపేస్తుంది. ఒకవేళ ఈ కాంబో పట్టాలెక్కితే కల్కి 2వాయిదా పడుతుంది అనే ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలాఉంటే.. వైజయంతి మూవీస్ అశ్వినీదత్‌కు రజనీకాంత్‌తో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి. రజనీకాంత్ చివరిగా తెలుగులో నటించిన సినిమా కథానాయకుడు ఈ బ్యానర్ నుంచే రావడం గమనార్హం. అంతే గాక చాలాకాలం తర్వాత కమల్ హాసన్ఈ బ్యానర్ తోనే తెలుగులో కల్కి సినిమాలో నటించగా ఇప్పుడు రజనీ కాంత్ సైతం ఈబ్యానర్ ద్వారానే తెలుగులో సినిమా చేయనుండడం విశేషం. అనుకున్న ప్రకారం ఈసినిమా ఓకే అయితే.. ఈ ప్రాజెక్ట్ ఇండియన్ సిని మా హిస్టరీలో మరో ఎపిక్‌గా మారే అవకాశం ఉంది.

# చేసింది 8 సినిమాలు.. రెండే బ్లాక్ బస్టర్స్..
## అయినా పెద్ద హీరోలతోనే ఛాన్సులు..



సినీరంగంలో ఎన్నో సంవత్సరాలుగా రాణిస్తున్న చాలా మంది హీరోయిన్లు ఇప్పటికీ సరైన సక్సెస్ అందుకోలేకపోయారు. వరుసగా స్టార్ హీరోలతో లు చేసినప్పటికీ బ్రేక్ రాని ముద్దుగుమ్మలు ఉన్నారు.కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం ప్రత్యేకం. వరుసగా స్టార్ హీరోల ల్లో అవకాశాలు వస్తున్నాయి. కానీ ఒక్క హిట్టు మాత్రమే అందుకుంది. చాలా కాలంగా సినీరంగంలో వరుసలతో దూసుకుపోతుంది. ఇప్పటివరకు 8 ల్లో నటించింది. కానీ అందులో ఒక్కటి మాత్రమే హిట్టయ్యింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. ప్రస్తుతం చేతినిండా లతో బిజీగా ఉన్న ఈ బ్యూటీ ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ నిధి అగర్వాల్. 2017లో మున్నా మైఖేల్ తో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2018లో సవ్యసాచి తో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీ అంతగా ఆకట్టుకోలేకపోయింది. అయినప్పటికీ ఈ బ్యూటీకి వరుస అవకాశాలు వచ్చాయి. తెలుగులో మిస్టర్ మజ్ను, హీరో వంటి చిత్రాల్లో నటించింది. తెలుగుతోపాటు తమిళంలోనూ పలు అవకాశాలు అందుకుంది. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ మాత్రమే బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్టు అయ్యింది. ఈ మూవీతో ఏకైక విజయాన్ని అందుకుంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ సరసన హరి హర వీరమల్లు తో అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ కు పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు ప్రభాస్ సరసన రాజా సాబ్ చిత్రంలో నటిస్తుంది. ఈ తో సరైన బ్రేక్ కోసం చూస్తుంది. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా మూవీ రాజా సాబ్ ఈ ఏడాదిలో విడుదల కానుంది. ఈ తోపాటు నిధికి తెలుగు, తమిళం భాషలలో ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787